



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 198 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు మంగళవారం 25 మార్చి 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 198 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE TUE 25 MARCH 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada,Visakhapatnam, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

## రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి కనిపించకూడదు

- రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు
- వేసవి ప్రణాళికపై సీఎం చంద్రబాబు సమీక్ష
- అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ



**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనూ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులకు సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య కనిపించకుండా చూడాలని....అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వేసవి ప్రణాళికపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో నేడు సమీక్ష నిర్వహించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై డిజాస్టర్ మేనేజ్మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆరోగ్య శాఖల అధికారులతో సమీక్ష చేశారు.

వివరాలు 2లో..



# రైతులపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ

- అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పట్ల ప్రభుత్వం మానవత్వంతో వ్యవహరించాలి
- వైయస్ఆర్‌సీపీ హయాంలో ఉచిత పంటల బీమా రైతులకు హక్కుగా ఉండేది
- కూటమి ప్రభుత్వంలో ఉచిత పంటల బీమాను ఎత్తేశారు
- రైతులకు సున్నా వడ్డీ రుణాలు కూడా అందడం లేదు
- అకాల వర్షం కారణంగా పడిపోయిన అరటి పంటలను పరిశీలించిన వైయస్ జగన్





**పెన్ పవర్ డెస్క్:** రైతులపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ చూపుతోందని వైయస్ఆర్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రంలో అకాల వర్షాల కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం రైతులకు ఇన్సూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. వైయస్ జగన్ ఇవాళ వైయస్ఆర్ జిల్లాలో పర్యటించారు. తాతిరెడ్డిపల్లిలో అకాల వర్షం కారణంగా పడిపోయిన అరటి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా పంట నష్టపోయిన రైతులతో ఆయన మాట్లాడారు. పంట నష్టం కారణంగా వారి ఆవేదనను అర్థం చేసుకున్నారు. రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఆదుకోకపోతే రైతుల కోసం పోరాటం చేస్తామని వైయస్ జగన్ భరోసా కల్పించారు. అనంతరం వైయస్ జగన్ మీడియాతో మాట్లాడారు.

వివరాలు 2లో..

## తెలంగాణ నుంచి అప్పటి వరకు రిలీవ్ చేయవద్దు

### ఐపీఎస్ అధికారి మహంతికి హైకోర్టులో ఊరట

- ఏపీలో రిపోర్టు చేయాలంటూ కేంద్ర హెూంశాఖ ఉత్తర్వులు
- క్యాట్‌లో విచారణ తేలేవరకు రిలీవ్ చేయవద్దన్న హైకోర్టు
- మహంతి పిటిషన్‌ను త్వరగా విచారించాలని క్యాట్‌కు ఆదేశాలు

వివరాలు 2లో..



## బోరుగడ్డ అనిల్ కు హైకోర్టు కీలక ఆదేశాలు




- గడువులోగా జైలు అధికారుల ముందు హాజరు కాలేదంటూ కోర్టు ధిక్కరణ పిటిషన్
- వివరణ ఇవ్వాలంటూ బోరుగడ్డకు హైకోర్టు ఆదేశం
- తదుపరి విచారణ వారం రోజులకు వాయిదా

**పెన్ పవర్ డెస్క్:**టీడీపీ నేతలను దూషించిన కేసులో నిందితుడిగా ఉన్న రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్ కు ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలను జారీ చేసింది. కోర్టు నిర్దేశించిన గడువులోగా జైలు అధికారుల

వివరాలు 2లో..

## తమిళనాడులోకి జనసేన ఎంట్రీ.. పవన్ సంచలనం!

- తమిళనాడులోకి జనసేన ఎంట్రీపై... పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు
- ప్రజలు కోరుకుంటే తమిళనాడులోకి జనసేన అడుగుపెడుతుందన్న పవన్
- సినీ నటులు రాజకీయాల్లో గెలవడం అంత ఈజీ కాదని వ్యాఖ్య
- విజయ్, పళనిస్వామి కెమిస్ట్రీ వర్కౌట్ అవుతుందో? లేదో? చెప్పలేనన్న పవన్

వివరాలు 2లో..



## తప్పు చేయకుంటే ఉలికిపాటు ఎందుకు?

### విడదల రజనిపై ప్రత్తిపాటి పరోక్ష వ్యాఖ్యలు

- గతంలో అవినీతికి పాల్పడ్డారంటూ మాజీ మంత్రి విడదల రజనిపై కేసు
- దీని వెనుక ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు కుట్ర ఉందన్న రజని
- నిజాయతీపరుడైన ఎంపీపై అవాకులు చెవాకులు పేలితే సరిపోతుందా? అంటూ ప్రత్తిపాటి ధ్వజం



వివరాలు 2లో..

## ఎస్ఎల్బీసీ సహాయక చర్యలు... రేవంత్ కీలక ఆదేశాలు

- సహాయక చర్యల పర్యవేక్షణకు సీనియర్ ఐఏఎస్ ను నియమించాలన్న రేవంత్
- సహాయక చర్యలు త్వరగా జరిగేలా చూడాలని ఆదేశం
- నిపుణుల సలహాలతో ముందుకు వెళ్లాలని సూచన



వివరాలు 2లో..

## మన దేశంలో ఎంపీల జీతాలు పెరిగినయ్..

### ఇకపై నెలకు లక్ష కాదు.. అంతకు మించి..

- ఎంపీల జీతం రూ.1 లక్ష నుంచి రూ.1.24 లక్షలకు పెంపు
- రోజువారీ భత్యం రూ.2,000 నుంచి రూ.2,500కు పెంపు
- మాజీ ఎంపీల పింఛన్ రూ.25,000 నుంచి రూ.31,000కు పెంపు
- అదనపు పింఛన్ రూ.2,000 నుంచి రూ.2,500కు పెంపు
- 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తింపు
- ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల

వివరాలు 2లో..



**పెన్ పవర్ డెస్క్:** కేంద్ర ప్రభుత్వం పార్లమెంటు సభ్యుల వేతనాలను పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. తాజాగా ఎంపీల జీతాలు, అలవెన్సులు, పింఛన్లను సవరించింది. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సోమవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. పెంచిన వేతనాలు, అలవెన్సులు 2023 ఏప్రిల్ 1 నుంచి వర్తిస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది.గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం... లోక్‌సభ, రాజ్యసభ సభ్యుల జీతం నెలకు రూ.1 లక్ష నుంచి రూ.1.24 లక్షలకు పెరిగింది. అలాగే, రోజువారీ భత్యం రూ.2,000 నుంచి రూ.2,500కు పెంచారు. అంతేకాకుండా, మాజీ ఎంపీల పింఛన్‌ను నెలకు రూ.25,000 నుండి రూ.31,000కు పెంచారు. ఐదేళ్ల సర్వీసు తర్వాత ప్రతి సంవత్సరం అదనపు పింఛన్‌ను రూ.2,000 నుండి రూ.2,500కు పెంచినట్లు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు

## విశాఖ శారదాపీఠానికి జీవీఎంసీ నోటీసులు

- ప్రభుత్వ భూమిలో శాశ్వత కట్టడాలు నిర్మించారన్న జీవీఎంసీ
- వారం రోజుల్లో తొలగించకపోతే తామే తొలగిస్తామంటూ నోటీసులు
- తొలగింపునకు అయ్యే ఖర్చును పీఠం నుంచి వసూలు చేస్తామన్న జోనల్ కమిషనర్





**పెన్ పవర్ డెస్క్:**విశాఖలోని చినముషిడివాడలో ఉన్న శారదా పీఠానికి గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) నోటీసులు జారీ చేసింది. ప్రభుత్వ భూమిలో నిర్మించిన శాశ్వత

వివరాలు 2లో..

## బాధ్యత గల పౌరురాలిగా ఇక అలాంటి పనులు చేయను

- బెట్టింగ్ యాప్ లు ప్రమోట్ చేసిన కేసులో విచారణకు హాజరైన శ్యామల
- ఇకపై బెట్టింగ్ లు ప్రమోట్ చేయనని వ్యాఖ్య
- విచారణకు పూర్తిగా సహకరిస్తానన్న శ్యామల



**పెన్ పవర్ డెస్క్:**ఆన్ లైన్ బెట్టింగ్ ను ప్రమోట్ చేశారనే కేసులో వైసీపీ నాయకురాలు, యాంకర్ శ్యామల పోలీసు విచారణకు హాజరయ్యారు. హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో శ్యామలను పోలీసులు దాదాపు రెండున్నర గంటలకు పైగా విచారించారు. విచారణ ముగిసిన అనంతరం మీడియాతో శ్యామల మాట్లాడుతూ... బెట్టింగ్ ను ఇకపై ప్రమోట్ చేయనని చెప్పారు. బాధ్యతగల పౌరురాలిగా ఇలాంటి వాటికి దూరంగా ఉంటానని చెప్పారు. బెట్టింగ్ యాప్స ద్వారా ప్రాణాలు కోల్పోయిన వారి లోటును ఎవరూ భర్తీ చేయలేరని అన్నారు.

వివరాలు 2లో..

## ఉత్తరాంధ్రకు ఇంటర్నేషనల్ యూనివర్సిటీ... మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఒప్పందం




- ఏపీకి వస్తున్న ప్రముఖ విద్యా సంస్థ
- ఏపీలో ఇంటర్నేషనల్ వర్సిటీ ఏర్పాటుకు ముందుకొచ్చిన జీఎన్ యూ
- రూ.1300 కోట్ల పెట్టుబడి పెట్టనున్న అంతర్జాతీయ విద్యా సంస్థ

**పెన్ పవర్ డెస్క్:**రాష్ట్రంలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో ఉత్తరాంధ్రలో ప్రతిష్ఠాత్మక ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఏర్పాటుకు జార్జియా నేషనల్ యూనివర్సిటీ (GNU) ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ SEU (GNU)తో అవగాహన ఒప్పందం కుదిరింది. ఉండవల్లి నివాసంలో జరిగిన కార్యక్రమంలో జీఎన్ యూ, ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు ఎంఓయూపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం ఉత్తరాంధ్రలో ఇంటర్నేషనల్

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# రాజకీయ పార్టీల పేరుతో బోగస్ ఐటీ క్లెయిమ్స్....

దేశంలో రిజిస్టర్ అయి గుర్తింపులేని రాజకీయ పార్టీలు ఫుల్ జోరుమీదున్నాయి. ఓట్ల రూపంలో కాదు.. ఫండింగ్ లో. అవును మీరు వింటున్నది నిజమే.. జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్ కూడా వీటి ముందు దిగదుడుపే మరి. నిజానికి రాజకీయ పార్టీ పెట్టిన వారు ఏం చేయాలి.. ఎన్నికలు వస్తే అభ్యర్థులను పోటీకి పెట్టాలి. జనంలోకి వెళ్లి ప్రచారం చేయాలి. మరి వీటికి జనం ఇచ్చే విరాళాలే కీలకం. అందుకే ఫండింగ్ తీసుకుంటాయి. పార్టీని రన్ చేసుకుంటాయి. కానీ ఈసీ గుర్తింపులేని, అడ్రస్ లేని కొన్ని రాజకీయ పార్టీలు.. విచిత్రంగా.. ఎన్నికల్లో ప్రచారం చేయడం కంటే.. పార్టీకి విరాళం ఇవ్వడం వల్ల కలిగే ఐటీ మినహాయింపు బెనిఫిట్స్ గురించి ఫుల్ జోష్ తో ప్రచారం చేస్తుంటాయి. ఎందుకంటే వారి లెక్కలు వారికి ఉన్నాయి మరి. జస్ట్ పొలిటికల్ ఫండింగ్ కోసమే నడిచేవి పెరుగుతున్నాయనడానికి తాజాగా బయటికొస్తున్న బోగస్ క్లెయిమ్ లెక్కలే నిదర్శనం.. కానీ చాలా మంది ఇదే లూప్ హోల్ ను అడ్డం పెట్టుకుని బోగస్ క్లెయిమ్ గేమ్ నడిపిస్తున్నారు. ఇందుకోసం పొలిటికల్ పార్టీలను వాడుకుంటున్నట్లుగా తేలింది. 2022 నుంచి 2024 మధ్య ఏకంగా పది వేల కోట్ల రూపాయల స్కాం నడిచిందన్న మ్యాటర్ తెరపైకి వచ్చింది.మనది ప్రజాస్వామ్య దేశం. రాజకీయ పార్టీ పెడితే కామన్ మ్యాన్ కు లేని బెనిఫిట్స్ ఎన్నో వచ్చి పడుతాయి. మొన్నటిదాకా పార్టీలకు విరాళం ఎవరు ఇస్తున్నారో కూడా తెలియకపోయేది. సుప్రీం తీర్పుతో ఇది మారింది. సో సరిగ్గా ఇలాంటి బెనిఫిట్స్ ను క్యాష్ చేసుకునేందుకే రాజకీయ పార్టీ అవతారం ఎత్తుతారు కొందరు. జస్ట్ పాన్ డబ్బా మాదిరిగా పార్టీ ఆఫీస్ ఉంటుంది. ఒక కుర్చీ, ఒక టేబుల్ అంతే. అది కూడా సొరకనీడా ఏరియాల్లోనే. చుట్టు పక్కల వారికి కూడా ఏం డౌట్ రాదు. కానీ ఆ పార్టీ అకౌంట్లలో మాత్రం లక్షలు, కోట్ల ట్రాన్సాక్షన్స్ ఆ డబ్బా ఆఫీస్ నుంచే నడిపిస్తుంటారు. అక్కడే గేమ్ ఉంది మరి. ఇక్కడ మనం అన్ని గుర్తింపు లేని పార్టీలను పాయింట్ అవుట్ చేయడం లేదు. ఐటీ నిఘాలో తేలిన విషయాలనే ప్రస్తావిస్తున్నాం.మూడేళ్లలో ఏకంగా 10 వేల కోట్ల రూపాయల మేర స్కాం నడిచినట్లు ప్రాథమికంగా ఐడెంటిఫై చేసింది.2022 నుంచి 2024 వరకు రెండేళ్లలో 3,260కి పైగా ఇలాంటి పార్టీలకు ఇంత మొత్తం ఫండింగ్ గా వచ్చిందని తేలింది. రాజకీయ పార్టీలు విరాళాలు సేకరించడం తప్పు కాదు. కానీ పోటీ పెట్టకుండా, ఖాతాల నుంచి డబ్బును ఎక్కడికి తీసుకెళ్తున్నారు.. ఎటు మళ్లిస్తున్నారో చూస్తే అసలు డొల్లతనం బయటికొస్తున్నాయి. షెల్ కంపెనీలకు వెళ్తున్నట్లు, థర్డ్ పార్టీలకు చేరుతున్నట్లుగా ఐటీ శాఖ గుర్తించింది. నిజానికి గుర్తింపు లేని పార్టీల్లో 75 శాతం అసలు పోటీనే పెట్టడం లేదని సాక్షాత్తూ ఎన్నికల సంఘమే గుర్తించింది. ఇందులోనూ 90 శాతం పార్టీలు ట్యాక్స్ బెనిఫిట్స్ కోసం కచ్చితంగా ఇవ్వాల్సిన రిపోర్ట్స్ ను రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఇవ్వట్లేదని ఐడెంటిఫై చేశారు. ఈసీ గుర్తింపు పొంది, దేశ రాజకీయాలను శాసిస్తున్న జాతీయ, ప్రాంతీయ పార్టీల కంటే గుర్తింపు లేని పొలిటికల్ పార్టీల ఖజానా గలగలలాడుతోంది. ఒక్కసారి ఆ లెక్కలు చూద్దాం. 2025 జనవరిలో ఎన్నికల సంఘం తన తాజా ఆడిట్ రిపోర్ట్ లో ఇచ్చిన లెక్కల ప్రకారం బీజేపీ వద్ద 7,113 కోట్ల క్యాష్, అలాగే బ్యాంకు బ్యాలెన్స్ ఉంది. అదే కాంగ్రెస్ వద్ద 857.15 కోట్ల రూపాయలున్నట్లు తేలింది. సో ఈ లెక్కలతో పోల్చితే గుర్తింపులేని పార్టీల మ్యాటర్ జోరుగా ఉంది. మరో విషయం.. సీబీడీటీ కూడా ఈ లెక్కల్ని కాలిక్యులేట్ చేయగా.. ట్యాక్స్ పేయర్స్ ఇస్తున్న విరాళాలకు.. ఫండింగ్ తీసుకుంటున్న గుర్తింపులేని రాజకీయ పార్టీలు చూపిస్తున్న లెక్కలకు అస్సలు మ్యాచింగ్ కుదరట్లేదు. సో ఎలక్టోరల్ ఫండింగ్ ను దుర్వినియోగం చేస్తున్నారని అఃఈ హైలెట్ చేసింది.గుర్తింపు లేని రాజకీయ పార్టీలకు 5 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ విరాళాలు ఇచ్చిన వారిని ఐటీ శాఖ లిస్టవుట్ చేసింది. 2022–23లో దాతలు ఐటీ చట్టంలోని 80ఉఉః అలాగే 80ఉఉఅ కింద కలిపి 10,975 కోట్ల రూపాయలకు పైగా పన్ను మినహాయింపును క్లెయిమ్ చేసినట్లు ఐటీ డేటా చెబుతోంది. రాజకీయ పార్టీలు ప్రకటించిన విరాళాల లెక్కలు చూస్తే కేవలం 4,858 కోట్ల రూపాయలు మాత్రమే ఉంది. అదే సమయంలో 6,116 కోట్ల విరాళాలు అందుకున్నట్లు గుర్తింపు లేని రాజకీయ పార్టీలు ఎందుకు బయటపెట్టలేకపోయాయన్న ప్రశ్నలు అలాగే ఉన్నాయి. వీటిని ఎన్నికలు ప్రచారం వంటి వాటికి ఖర్చు చేయకుండా వేరే అవసరాలకు మళ్లించినట్లు స్పష్టంగా అర్థమవుతున్న విషయం. ఐటీ శాఖ డౌట్లు పెరగడం, స్క్రూటినీ పెంచడంతో 2023–24లో అదనపు విరాళాల సంఖ్య సగానికి తగ్గి 3,053 కోట్లుగా లెక్క తేలింది. సో పన్ను మినహాయింపు కోరుకునే నెంబర్ ఒకలా ఉంటే.. పార్టీలు చూపిస్తున్న స్లిప్స్ మాత్రం ఇంకోలా ఉంటున్నాయి. లెక్క కుదరడం లేదు. గుర్తింపులేని రాజకీయ పార్టీలకు హైదరాబాద్ కు చెందిన పలువురు సాఫ్ట్ వేర్ నిపుణులు పెద్ద మొత్తంలో ఫండింగ్ చేస్తున్నట్లు లేటెస్ట్ గా ఇన్ కమ్ ట్యాక్స్ డిపార్ట్ మెంట్ దృష్టికి వచ్చింది. ఇలాంటి పార్టీలపై ఐటీ నిపుణులకు ప్రేమ ఎందుకు పెరిగిందో చూస్తే అసలు లెక్కలన్నీ బయటపడ్డాయి. విరాళాలు ఇచ్చినట్లు నటిస్తూ ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80ఉఅని వాడుకుని క్లెయిమ్ చేసుకున్నట్లు గుర్తించారు. ఇలా హైదరాబాద్ సిటీలోని 36 కంపెనీలకు చెందిన వారిలో ఎక్కువ వేతనాలు ఉండే ఐటీ నిపుణులు ఇలా విరాళం ఇచ్చి ట్యాక్స్ మినహాయింపు కోసం 110 కోట్ల రూపాయల రీఫండ్ కు అప్లై చేసినట్లు ఐటీ శాఖ దర్యాప్తులో తేలింది.ఏడాది 46 లక్షల రూపాయల వేతనం ఉన్న సాఫ్ట్ వేర్ ఎంప్లాయీ.. ఒక గుర్తింపు లేని రాజకీయ పార్టీకి 45 లక్షల విరాళం ఇచ్చినట్లు క్లెయిమ్ చేయడంతో ఐటీ శాఖ లోతుగా దర్యాప్తు చేసి ఈ మ్యాటర్ ను బయటపెట్టింది. ఇలాంటి మోసపూరిత రిఫండ్ క్లెయిమ్స్ పై ఐటీ శాఖ నజర్ పెట్టడంతో చాలా వరకు తగ్గాయి. అయినా సరే కొందరు ఎవరికీ దొరుకుతాం అన్న ఉద్దేశంతో రెచ్చిపోతూనే ఉన్నారు. కమీషన్లు తీసుకుని విరాళాలు స్వీకరిస్తున్న గుర్తింపులేని రాజకీయ పార్టీలు ఎక్కువగా గుజరాత్, తెలంగాణ సహా మరికొన్ని రాష్ట్రాల్లో ఉన్నట్లు ఐడెంటిఫై చేశారు. ఇలా తప్పుడు క్లెయిమ్ లు చేసిన వారు ఎవరైనా ఉంటే.. 200 శాతం ఫైన్ నుంచి తప్పించుకునేందుకు మార్చి 31, 2025 లోపు అప్డేట్ చేసిన ఐటీ రిటర్న్ దాఖలు చేయాల్సి ఉంటుంది. లేకపోతే ఐటీ శాఖ ఫైన్ సహా శిక్షను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఐటీ సెక్షన్ 80 జీజీసీని దుర్వినియోగం చేయొద్దని ఐటీ శాఖ అలర్ట్ చేస్తోంది. ఇలా నకిలీ విరాళాలు ఇస్తూ పన్ను రిటర్న్ లలో మోసపూరిత క్లెయిమ్స్ చేయొద్దని సూచిస్తున్నారు. ఈ చర్యలు ఫలించి డిసెంబర్ 2024 వరకు, దాదాపు 90 వేల మంది పన్ను చెల్లింపుదారులు తప్పుడు తగ్గింపు క్లెయిమ్‌లను ఉపసంహరించుకున్నారు.చట్టం ప్రకారం, పన్ను నుంచి తప్పించుకోవడానికి రాజకీయ పార్టీకి విరాళం ఇవ్వగల మొత్తానికి ఎలాంటి పరిమితి లేదు. ఇది కూడా చాలా మందికి కలిసి వస్తోంది. అయితే మీ నియోజకవర్గాల్లో పోటీ పెట్టని గుర్తింపు లేని రాజకీయ పార్టీకి 5 లక్షలు ఆపై విరాళం ఇచ్చి.. సెక్షన్ 80ఉఉఅ కింద ట్యాక్స్ బెనిఫిట్ క్లెయిమ్ చేసుకుంటే? ఈజీగా ఐటీ శాఖకు దొరికిపోవడం ఖాయమే. సో బీ అలర్ట్. కొన్ని గుర్తింపు లేని రాజకీయ పార్టీల వల్ల మిగితా వాటికి కూడా చెడ్డపేరు వచ్చే పరిస్థితి కనిపిస్తోంది.

## మన దేశంలో ఎంపీల జీతాలు పెరిగినయ్..

- మొదటి పేజి తరువాయి

జరుగుతున్న సమయంలోనే ఎంపీల జీతాలు, అలవెన్సులు, పింఛన్ల పెంపు ప్రకటన వెలువడటం గమనార్హం. ఇంతకు ముందు 2018 ఏప్రిల్‌లో సిట్టింగ్, మాజీ ఎంపీలకు చెల్లించే జీతం మరియు అలవెన్సులను సవరించారు. ఆ సమయంలో ద్రవ్యోల్బణం, జీవన వ్యయం పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని ఎంపీల మూల వేతనాన్ని నెలకు రూ. 1,00,000గా నిర్ణయించారు. 2018 సవరణ ప్రకారం, వేతనాలకు అదనంగా.... ఎంపీలు తమ కార్యాలయ నిర్వహణ, ఓటర్లతో సంబంధాలు కొనసాగించడానికి నియోజకవర్గ భత్యంగా రూ. 70,000 పొందుతున్నారు. దీనితోపాటు, నెలకు కార్యాలయ భత్యంగా రూ. 60,000, పార్లమెంటరీ సమావేశాల సమయంలో రోజువారీ భత్యంగా రూ. 2,000 అందుకుంటున్నారు. ఈ అలవెన్సులు కూడా ఇప్పుడు పెరగనున్నాయి.

వీటితో పాటు, ఎంపీలకు ఫోన్ మరియు ఇంటర్నెట్ వినియోగం కోసం వార్షిక భత్యం కూడా లభిస్తుంది. వారు తమ కుటుంబ సభ్యులతో కలిసి సంవత్సరానికి 34 ఉచిత దేశీయ విమాన ప్రయాణాలు, వృత్తిపరమైన మరియు వ్యక్తిగత ఉపయోగం కోసం ఎప్పుడైనా ఫస్ట్ క్లాస్ రైలు ప్రయాణం చేయవచ్చు. రోడ్డు మార్గం గుండా వెళితే మైలేజ్ అలవెన్స్ కూడా క్లెయిమ్ చేసుకోవచ్చు. ఎంపీలు సంవత్సరానికి 50,000 యూనిట్ల ఉచిత విద్యుత్ మరియు 4,000 కిలో లీటర్ల నీటిని కూడా పొందుతారు.ప్రభుత్వం వారి గృహ వసతిని కూడా భరిస్తుంది. వారి ఐదేళ్ల పదవీకాలంలో, ఎంపీలకు ఢిల్లీలో అద్దె లేని వసతి కల్పిస్తారు. వారి సీనియారిటీ ఆధారంగా హాస్టల్ గదులు, అపార్ట్‌మెంట్లు లేదా బంగ్లాలు పొందవచ్చు. అధికారిక వసతిని ఉపయోగించకూడదనుకునే వ్యక్తులు నెలవారీ గృహ అద్దె భత్యం పొందడానికి అర్హులు.

# రైతులపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ

**మానవతా దృక్పథంతో వ్యవహరించండి:**

చంద్రబాబునాయుడుగారు అధికారంలోకి రాగానే, పంటలకు సంబంధించి 2023%–%24 ప్రీమియమ్ కట్టకపోవడంతో ఖరీఫ్ రైతులు నష్టపోయారు. ఆ తర్వాత 2024%–%25కు సంబంధించిన ప్రీమియమ్ కూడా ఆయన కట్టలేదు. దీన్నే మేము గట్టిగా ప్రశ్నిస్తున్నాం. అసలు ఉచిత పంటల బీమా ఉందా? లేదా? దశల వారీగా ఎత్తేస్తామన్నారు. ఈ ప్రభుత్వం అదే పని చేస్తోందా? చంద్రబాబుగారి పుణ్యాన ఇప్పటికే అనేక పంటలకు తీవ్ర నష్టం జరిగింది. ధాన్యం రంగు మారింది. అన్ని రకాల పంటలు నష్టపోయాయి. మొక్కజొన్న, జొన్న పంటలకు కూడా భారీగా నష్టం వాటిల్లింది వరసరగా రెండేళ్ల ఖరీఫ్ సీజన్‌లో అదే జరిగింది. ప్రభుత్వం వెంటనే మానవతా దృక్పథంతో వ్యవహరించాలి. పంటలకు ఇన్సూరెన్స్ కట్టాలి. ఈ%–%క్రాప్ పక్కాగా నమోదు చేయాలి. ప్రతి రైతు పంటల వివరాలు ఈ%–%క్రాప్ కింద నమోదు చేసి, నష్టం జరిగితే వారికి ఇన్సూరెన్స్ వచ్చేలా చూడాలి. ఎవరూ ఇన్సూరెన్స్ కట్టలేదన్న పరిస్థితి ఉత్పన్నం కాకూడదు.

**పెట్టుబడి సాయం లేదు:**

రైతులకు పెట్టుబడి సాయం కూడా ఇవ్వడం లేదు. గతంలో మా ప్రభుత్వ హయాంలో రూ.13,500 ఇచ్చాం. చంద్రబాబుగారు తాము అధికారంలోకి వస్తే రూ.26,000 ఇస్తానన్నాడు. కానీ, ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఇంకా సున్నా వడ్డీ పంట రుణాలకు మంగళం పాడారు. రైతులకు సున్నా వడ్డీ మొత్తం చెల్లించలేదు.

**నిరుపయోగంగా కోల్డ్ స్టోరేజీ:**

పులివెందులలో అరటి సాగు ఎక్కువ. రాష్ట్రంలో నెంబర్ వన్. ఆ రైతులకు మేలు చేయడం కోసం ఇక్కడ రూ.25 కోట్లతో ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజీ ఏర్పాటు చేశాం. ఎన్నికలకు ముందే దాన్ని ప్రారంభించాం. కానీ, ఈ ప్రభుత్వం దారుణంగా వ్యవహరించి, టెండర్ పిల్చి యూజర్ ఏజెన్సీకి అప్పగించడం లేదు. అంత కపటప్రేమ రైతులపై ఉంది. ఈ కోల్డ్ స్టోరేజీ సామర్థ్యం 500 మెట్రిక్ టన్నులు. దాన్ని టెండర్ ద్వారా యూజర్ ఏజెన్సీకి అప్పగిస్తే రైతులకు మేలు జరిగేది. కానీ, ఆ పని చేయకుండా ఈ కోల్డ్ స్టోరేజీని వాడుకోకుండా వదిలేశారు. ఇప్పుడు యూజర్ ఏజెన్సీ ఉండి ఉంటే, వారు పంట కొనుగోలు చేసేవారు. మరోవైపు రైతులు తమ పంటను ఇక్కడ దాచుకునే వీలుండేది.

**దారుణంగా పతనమైన పంటల ధర:**

రాష్ట్రంలో వర్షాలు, ఈదురుగాలులలో ఇప్పటికే పంటలకు తీవ్ర నష్టం జరగ్గా, మరోవైపు ధరలు కూడా దారుణంగా పడిపోయాయి. నెల క్రితం రూ.26వేల ధర ఉంటే, ఇప్పుడు రూ.9 వేలకు పడిపోయింది. అయినా కొనుగోళ్లు లేవు. ఇంకా కొన్ని చోట్ల రూ.6 వేలకు పడిపోయింది.ప్రభుత్వం ఎక్కడా రైతును పట్టించుకోవడం లేదు. మిర్చిది అదే పరిస్థితి. ధాన్యం కొనుగోలుదీ అదే పరిస్థితి. టన్ను ధాన్యంలో రైతులు టన్నుకు రూ.300 నుంచి రూ.400 వరకు నష్టపోతున్నారు. మిర్చి రూ.11,800 కు కొంటామన్నారు. ఒక్క కేజీ కూడా కొనలేదు. పెసరు, శనగలు, మినుములు, కందులు.. ఏ పంటకు గిట్టుబాటు ధర లేదు. గతంలో చీనీ పంటకు వైయస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో టన్నుకు లక్ష వరకు వచ్చింది. స్యూట్ (కమిషన్) లేకుండా రైతులకు మేలు చేయగా, ఈరోజు అదే ధర కేవలం రూ.23 వేలు, రూ.18 వేలు, రూ.15 వేలు మాత్రమే.

**ప్రతి రైతుకు ఇదే నా భరోసా:**

4 వేల ఎకరాల రైతులకు ఒకటే భరోసా ఇస్తున్నాను. ప్రభుత్వంపై ఒత్తిడి కోసమే నా ఈ పర్యటన. చంద్రబాబునాయుడుగారు కచ్చితంగా ఇక్కడి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలి. ఇన్సూరెన్స్ సొమ్ము కూడా రావాలి. అది రాకపోతే, వచ్చేది మన ప్రభుత్వమే.

చూస్తుండగానే ఏడాది గడిచిపోయింది. మూడేళ్లు ఓపిక పట్టండి. వచ్చేది మన ప్రభుత్వమే. మన ప్రభుత్వం ఏర్పడగానే నెల రోజుల్లోనే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తాం. అలాగే రైతులకు రాని ఇన్సూరెన్స్ కూడా కల్పిస్తాం. ప్రతి రైతు ముఖంలో సంతోషం కనిపించేలా చేస్తాం. అవే కాకుండా, ప్రతి రైతుకు 2023లో ఇచ్చినట్లుగా రూ.50వేలు ఇస్తాం. ఇది ప్రతి రైతుకు భరోసా ఇస్తూ చెబుతున్నానంటూ, పార్టీ తరపున కూడా రైతులకు సాయం చేసేందుకు ప్రయత్నిస్తామని శ్రీ వైయస్ జగన్ వివరించారు.

వైయస్‌ఆర్‌సీపీ హయాంలో ఉచిత పంటల బీమా రైతులకు హక్కుగా ఉండేది. మన వైయస్‌ఆర్‌సీపీ పాలనలో ప్రతీ రైతుకు న్యాయం చేశాం. అరటి సాగులో రాష్ట్రంలోనే పులివెందుల నంబర్ వన్ స్థానంలో ఉంది. మా ప్రభుత్వంలో రూ.25కోట్లతో ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్‌లు ఏర్పాటు చేశాం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇంటిగ్రేటెడ్ కోల్డ్ స్టోరేజ్‌లు కూడా వాడుకోలేకపోతున్నారు. యూజర్ ఏజెన్సీకి అప్పగించి ఉంటే నష్టం జరిగేది కాదు. మళ్లీ అధికారంలోకి వచ్చేది మేమే. మళ్లీ ప్రతీ రైతు కళ్లలో ఆనందం కనిపించేలా చేస్తాం. అధికారంలోకి వచ్చాక ఇన్యూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇస్తాం' అని రైతులకు హామీ ఇచ్చారు.

# తమిళనాడులోకి జనసేన ఎంట్రీ..

జనసేన పార్టీ విస్తరణపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రజల కోరిక మేరకు జరగాలని ఉంటే... తమిళనాడులో జనసేన కచ్చితంగా అడుగు పెడుతుందని ఆయన అన్నారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ మంచి వ్యక్తి అని... ప్రత్యర్థులపై పగ తీర్చుకోవాలనే ఉద్దేశం లేని ఆయన ఉదార వైఖరిని అభినందించాల్సిందేనని చెప్పారు. పార్టీ పెట్టడం ముఖ్యం కాదని... దాన్ని నిలబెట్టుకోవడమే ప్రధానమని అన్నారు. రాజకీయాల్లో ఎంతో ఓపిక అవసరమని చెప్పారు.

సినీ నటులు రాజకీయాల్లో గెలవడం అంత ఈజీ కాదని అన్నారు. ఆ ఘనత కేవలం ఎన్టీఆర్ కు మాత్రమే సాధ్యమయిందని చెప్పారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం అద్భుతమని కితాబునిచ్చారు. తమిళనాడులో అన్నాదురై, ఎంజీఆర్ ను తాను ఆదర్శంగా తీసుకుంటానని తెలిపారు. ఎన్టీఆర్, ఎంజీఆర్ లకు వచ్చిన అవకాశం మరెవరికీ రాలేదని చెప్పారు. మనం ఎంత పాప్యులర్, మన వద్ద ఎంత డబ్బు ఉందనేది ముఖ్యం కాదని... మన ఐడియాలజీ ప్రజల్లోకి ఎంతవరకు వెళ్లిందనేదే ముఖ్యమని అన్నారు.రాజకీయరంగం అత్యంత కఠినమైనదని... ఇక్కడ అందరూ శత్రువులేనని పవన్ చెప్పారు. రాజకీయాల వల్ల వ్యక్తిగత జీవితం ప్రభావితమవుతుందని తెలిపారు. తమిళనాడులో విజయ్, పళనిస్వామి కెమిస్ట్రీ వర్కౌట్ అవుతుందో? లేదో? తాను చెప్పలేనని అన్నారు. ఇరువైపులా ఓట్ల షేరింగ్ జరుగుతుందా? అనేది కూడా అనుమానమేనని చెప్పారు. ఏపీలో టీడీపీ, జనసేన మధ్య కెమిస్ట్రీ వర్కౌట్ అయిందని అన్నారు. తమిళనాడులో టీవీకే, ఏఐఏడీఎంకే పార్టీ కార్యకర్తల మధ్య సమన్వయం కుదురుతుందో? లేదో? చెప్పలేమని అన్నారు.

# రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి కనిపించకూడదు

- మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా సీఎం నిర్దిష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

**ప్రభుత్వం తరపున మజ్జిగ**

ఎండల తీవ్రతపై ముందుగా వివిధ విభాగాల నుంచి సమాచారం తెప్పించి ప్రజలను అప్రమత్తం చేయాలని డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారులకు సీఎం సూచించారు. ఎండ వేడిమి సమాచారాన్ని మొబైల్ అలర్ట్స్ ద్వారా ఆయా ప్రాంతాల ప్రజలకు తెలియజేసి... వారు ఎండలబారిన పడకుండా జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ముందస్తు జాగ్రత్తల ద్వారా వడదెబ్బ మరణాలు నివారించవచ్చని అన్నారు. మార్కెట్లు, బస్టాండ్లు, కూలీ అడ్డాలు, ఇతర జన సమూహం ఉండే ప్రాంతాల్లో ప్రభుత్వ పరంగా చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. స్వచ్ఛందంగా చలివేంద్రాలు ఏర్పాటు చేసే వారికి ప్రభుత్వ శాఖల పరంగా సహకారం అందించాలని సూచించారు. 2014–19 మధ్య కూడా ప్రజలకు ఉచితంగా ప్రభుత్వం తరపున మజ్జిగ అందించామని... ఈసారి కూడా ఎండలు తీవ్రంగా ఉండే ప్రాంతాల్లో మజ్జిగ పంపిణీ కేంద్రాలు ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాయలసీమతో పాటు ప్రకాశం జిల్లాలో పశుగ్రాసం కొరతతో పాటు పశువులకు తాగునీరూ లభించని పరిస్థితి ఉంటుందని, ఇలాంటి ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. పశువులకు నీరు అందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటి తొట్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. కూటమి ప్రభుత్వం మనసున్న ప్రభుత్వం అనేది అధికారులు గ్రహించి, ఆ మేరకు ప్రభుత్వ ఆలోచనలను అమలు చేయాలని సీఎం అన్నారు. వేసవిలో పశువులు, పక్షుల దాహాన్ని తీర్చుకోడానికి ఇబ్బందులు పడకుండా సాధ్యమైనంత వరకు నీటి సదుపాయం కల్పించాలని అన్నారు.

**పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు**

పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలని, తప్పనిసరిగా తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అడవుల్లో అగ్నిప్రమాదాలు, కార్చిచ్చులపై అప్రమత్తంగా ఉండాలని, డ్రోన్లతో పర్యవేక్షించాలని సూచించారు. ఎవరైనా బాధ్యతా రాహిత్యంగా కార్చిచ్చుకు కారణం అయినట్లు తెలిస్తే కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. అగ్నిప్రమాదాలు జరిగే అస్కారం ఉండేపరిశ్రమల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు.

మున్సిపాలిటీల్లో నీటి సమస్య పరిష్కారానికి అవసరమైన రూ.39 కోట్లు విడుదలకు కూడా సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నీటి లభ్యత పెంచేందుకు గ్రామాల్లో నరేగా ద్వారా ఫాం పాండ్స్ నిర్మాణం, చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టాలని సూచించారు.

అదే విధంగా వేసవిలో నరేగా కూలీలకు అదనపు పనిదినాలు మంజూరు చేయడంతో పాటు... వారికి పని ప్రాంతంలో నీళ్లు, ఇతర సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉదయం 6 గంటల నుంచి 11 గంటల లోపు ఉపాధి హామీ కూలీలు పనులు ముగించుకుని ఇంటికి చేరుకునేలా చూడాలన్నారు. ప్రజలు, ఉపాధి కూలీలు, ప్రయాణికులు వడదెబ్బ బారిన పడకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు.

అటు, మున్సిపల్ కార్మికులకు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటలలోపు బయట ప్రాంతాల్లో పని అప్పగించకుండా చూడాలని సూచించారు. అన్ని ఆసుపత్రుల్లో బెడ్లు, వైద్యులు, వడదెబ్బకు ట్రీట్మెంట్ అందించే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటి నుంచే దోమల నివారణ చర్యలు చేపట్టాలని... తద్వారా మారుమూల ప్రాంతాల ప్రజలు వ్యాధుల బారినపడకుండా చూడాలన్నారు.

# ఉత్తరాంధ్రకు ఇంటర్నేషనల్ యూనివర్సిటీ... మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఒప్పందం

- మొదటి పేజి తరువాయి

యూనివర్సిటీ స్థాపించడానికి GNU సుమారు రూ.1,300 కోట్లు పెట్టుబ డి పెడుతుంది. ఈ ఒప్పందంతో గ్లోబల్ ఎడ్యుకేషన్ ఎకో సిస్టమ్ అభివృద్ధి చెందడంతోపాటు 500 మందికి ఉపాధి లభిస్తుంది. అంతర్జాతీయ విశ్వవిద్యాలయ స్థాపనకు మద్దతుగా పెట్టుబడి, సాంకేతికత, ప్రణాళిక రూపకల్పన, ఎక్విప్ మెంట్ లలో GNU బలాలను ఉపయోగించుకోవడం ఈ సహకారం లక్ష్యం. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... జార్జియన్ నేషనల్ యూనివర్సిటీతో ఈ ఒప్పందం మన విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్యను అందించడంతోపాటు ఏపీ విద్యారంగాన్ని ప్రపంచపటంలో నిలిపేందుకు దోహదపడుతుందని అన్నారు. ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో విద్యా ప్రమాణాలను పెంచడమే కాకుండా ప్రపంచ ఉద్యోగ మార్కెట్‌లో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలు అందుతాయని తెలిపారు. ఏపీ విద్యార్థులను గ్లోబల్ లీడర్లుగా తీర్చిదిద్దాలన్న మా ప్రభుత్వ చిత్తశుద్ధి, నిబద్ధతకు ఈ ఒప్పందం నిదర్శనమని అన్నారు. 2002లో స్థాపించబడిన జార్జియన్ నేషనల్ యూనివర్సిటీ %బాజుఖ% జార్జియాలో అతిపెద్ద యూనివర్సిటీగా అవతరించడమేగాక, అంతర్జాతీయంగా పేరెన్నికగన్న డైనమిక్ ప్రైవేట్ విశ్వవిద్యాలయాల్లో ఒకటిగా ఉంది. 1,100 మందికి పైగా నైపుణ్యం కలిగిన అధ్యాపక సిబ్బందిని కలిగి ఉన్న ఈ యూనివర్సిటీలో విద్యనభ్యసించిన సుమారు 52,500 మంది పూర్వవిద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా వివిధరంగాల్లో స్థిరపడ్డారు. జీఎన్ యూ ప్రపంచవ్యాప్తంగా పేరొందిన 4 ఇంటర్నేషనల్ అక్రిడిటేడెట్ ఫ్యాకల్టీ ప్రోగ్రామ్స్ తోపాటు పలు అగ్రశ్రేణి గ్లోబల్ కంపెనీల కొలాబరేషన్ కలిగి ఉంది. ఫండింగ్ తో కూడిన ఇంటర్నేషనల్ ఎక్స్చేంజి ప్రోగ్రామ్ లను కూడా నిర్వహిస్తుంది.

ఈ కార్యక్రమంలో జీఎన్ యూ వ్యవస్థాపకుడు, రెక్టార్ డాక్టర్ గియా కావ్టెలిష్విలి, విద్యావ్యవహారాల వైస్ రెక్టార్ ప్రొఫెసర్ జార్జ్ గవ్రాడ్జే, అడ్మినిస్ట్రేటివ్ ఎఫైర్స్ వైస్ రెక్టార్ డాక్టర్ గొడెర్జి బుచాష్విలి, ఫైనాన్స్ అండ్ రిసోర్సెస్ వైస్ రెక్టార్ లెవాన్ కలందరిష్విలి, ఇండియా ఆపరేషన్స్ అండ్ అడ్మిషన్స్ డైరక్టర్ జొన్నలగడ్డ వివేకానంద మూర్తి, ఆత్మీయ ఎడ్యుకేషన్ ఫౌండర్, చైర్మన్ హష్మిక్ వాఘేలా, సిఇఓ చిరాగ్ వాఘేలా, ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డు సీఈవో సాయికాంత్ వర్మ, ఏపీ కాలేజ్ ఎడ్యుకేషన్ కమిషనర్ భరత్ గుప్తా, విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పు చేయకుంటే ఉలికిపాటు ఎందుకు?

**పెన్ పవర్ డెస్క్:**పల్నాడు జిల్లాలో ఓ స్టోన్ క్రషర్స్ సంస్థ మేనేజ్ మెంట్ ను బెదిరించి రూ.2.20 కోట్లు వసూలు చేశారన్న ఆరోపణలపై మాజీ మంత్రి విడదల రజనిపై కేసు నమోదు కావడం తెలిసిందే. అయితే తనపై పెట్టింది అక్రమ కేసు అని, దీని వెనుక టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు కుట్ర ఉందని విడదల రజని ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై చిలకలూరిపేట టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు స్పందించారు. తప్పు చేయనప్పుడు ఉలికిపాటు ఎందుకని విడదల రజనిని పరోక్షంగా ప్రశ్నించారు. అవినీతికి పాల్పడలేదనప్పుడు రాయబారాలు ఎందుకు చేస్తున్నారంటూ నిలదీశారు. తప్పు చేసిన వాళ్లు ఎవరైనా సరే చట్ట ప్రకారం శిక్షార్హులు అవుతారు అని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. నిజాయతీపరుడైన ఎంపీ మీద అవాకులు చెవాకులు పేలితే సరిపోతుందా? గతంలో అవినీతి మంత్రిగా ముద్ర వేయించుకున్న వ్యక్తి నేడు నీతులు చెబుతుండడం ఆశ్చర్యంగా ఉంది అని వ్యాఖ్యానించారు. నాడు అధికార గర్వంతో అరాచకాలు చేసి, ఇప్పుడు సానుభూతి పొందేందుకు ప్రయత్నిస్తోంది అంటూ విమర్శించారు.

## బాధ్యత గల పౌరురాలిగా ఇక అలాంటి పనులు చేయను

- మొదటి పేజి తరువాయి

బెట్టింగ్ లకు పాల్పడటం, బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేయడం తప్పేనని శ్యామల చెప్పారు. తాను చట్టాన్ని గౌరవిస్తానని... విచారణకు పూర్తిగా సహకరిస్తానని తెలిపారు. కేసు కోర్టు పరిధిలో ఉన్నందున... మాట్లాడటం సరికాదని చెప్పారు.

## విశాఖ శారదాపీఠానికి జీవీఎంసీ నోటీసులు

- మొదటి పేజి తరువాయి

కట్టడాలను తొలగించాలని జీవీఎంసీ స్పష్టం చేసింది. వారం రోజుల్లోపు తొలగించకపోతే, తామే తొలగిస్తామని జీవీఎంసీ జోనల్ కమిషనర్ పేర్కొన్నారు. అంతేగాకుండా, తొలగింపునకు అయ్యే ఖర్చును శారదాపీఠం నుంచే వసూలు చేస్తామని అన్నారు. శారదా పీఠంలో మొత్తం 9 శాశ్వత కట్టడాలు ఉన్నాయని, కొంత స్థలం కూడా ప్రభుత్వ భూమిలో ఉందని వివరించారు. కాగా, శారదా పీఠంలో 22 సెంట్ల ప్రభుత్వ భూమి ఉందని పెందుర్తి తహసీల్దార్ గుర్తించారు.

# ఎస్ఎల్బీసీ సహాయక చర్యలు... రేవంత్ కీలక ఆదేశాలు

**పెన్ పవర్ డెస్క్:**ఎస్ఎల్బీసీ టన్నెల్ లో సహాయక చర్యలు చేపట్టి నెల రోజులు దాటినప్పటికీ ఆశించిన ఫలితం రాలేదు. ఇప్పటి వరకు ఒక మృతదేహాన్ని మాత్రమే వెలికి తీశారు. ఈ క్రమంలో ఎస్ఎల్బీసీ సహాయక చర్యలపై అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. సహాయక చర్యల నిరంతర పర్యవేక్షణ కోసం సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని చీఫ్ సెక్రటరీని ఆదేశించారు. సహాయక చర్యలు నిరంతరం కొనసాగేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. సహాయక చర్యలు త్వరగా జరిగేలా చూడాలని చెప్పారు. సహాయక చర్యలకు కేంద్రం నుంచి అవసరమైన అనుమతులను త్వరగా తీసుకోవాలని ఆదేశించారు. ప్రణాళికాబద్ధంగా సహాయక చర్యలను నిపుణుల సలహాలతో ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు.

## బోరుగడ్డ అనిల్ కు హైకోర్టు కీలక ఆదేశాలు

- మొదటి పేజి తరువాయి

ముందు బోరుగడ్డ హాజరు కాలేదంటూ... హైకోర్టులో పోలీసులు కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు... గడువులోగా జైలు అధికారుల ముందు ఎందుకు హాజరుకాలేదో వివరణ ఇవ్వాలని బోరుగడ్డను ఆదేశించింది. తన తల్లికి అనారోగ్యం పేరుతో కోర్టులో తప్పుడు పత్రాలు సమర్పించిన వ్యవహారంపై కోర్టులో విచారణ జరిగింది. ఈ వ్యవహారంపై నివేదికను సీల్డ్ కవర్ లో కోర్టు ముందు ఉంచాలని పోలీసులను ఆదేశించింది. తదుపరి విచారణను హైకోర్టు వారం రోజులకు వాయిదా వేసింది.

## తెలంగాణ నుంచి అప్పటి వరకు రిలీవ్ చేయవద్దు

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్‌లో రిపోర్టు చేయాలంటూ కేంద్ర హోంశాఖ జారీ చేసిన ఉత్తర్వులపై ఐపీఎస్ అధికారి అభిషేక్ మహంతికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. క్యాట్‌లో విచారణ తేలే వరకు తెలంగాణ నుంచి ఆయనను రిలీవ్ చేయవద్దని కోర్టు ఆదేశించింది. తెలంగాణలో ఐపీఎస్‌గా విధులు నిర్వహిస్తోన్న అభిషేక్ మహంతిని ఏపీలో రిపోర్టు చేయాలని గత నెలలో డీవోపీటీ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ అభిషేక్ మహంతి కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్ (క్యాట్)ని ఆశ్రయించారు. డీవోపీటీ, తెలంగాణ, ఏపీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేస్తూ క్యాట్ విచారణను వాయిదా వేసింది.డీవోపీటీ ఉత్తర్వుల మేరకు మహంతి మార్చి 20వ తేదీలోపు ఏపీలో రిపోర్టు చేయాల్సి ఉంది. ఈ క్రమంలో ఆయన హైకోర్టును ఆశ్రయించారు. విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం పైవిధంగా ఆదేశాలు జారీ చేసింది. మహంతి పిటిషన్‌ను త్వరగా విచారించాలని క్యాట్‌ను హైకోర్టు ఆదేశించింది.

# బైక్ పై వెళ్ళి పనులను పర్యవేక్షించిన ఎమ్మెల్యే ఉగ్ర

**పీసీపల్లి పెన్ పవర్ మార్చి 24**

స్థానిక మండల పరిధిలోని దివాకరపల్లి లో ఏప్రిల్ 2న రిలయన్స్ బయోగ్యాస్ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ జరగనుంది. ఇందుకు సంబంధించి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహా రెడ్డి ద్విచక్ర వాహనంపై తిరిగి సంబంధించిన పనులను పరిశీలించారు. భూమి పూజకు మంత్రి నారా లోకేష్, అంబానీ వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లు పక్కగా చేయాలని అధికారులను ఆదేశించారు.



పెన్ పవర్
ప్రకాశం




# గిద్దలూరులో నకిలీ పెద్దగోల్డ్ సిగరెట్లు

## నకిలీ సిగరేట్ల తో జేబులు నింపుకుంటున్న వ్యాపారులు
## ఇబ్బందులు పడుతున్న ధూమపానం ప్రియులు
## ధూమపణప్రియుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వ్యాపారులు
## ఎవరి ప్రాణాలు పోతేనేమి మాజోబులు నిడుతున్నాయి కదా!!
## పట్టించుకోని ఐ టి సి కంపెనీ




**గిద్దలూరు**
**పెన్ పవర్ మార్చి 24**

గిద్దలూరు, పరిసర ప్రాంతాలలో ఇటీవల నకిలీ పెద్దగోల్డ్ సిగరేట్స్ విచ్చల విడిగా మార్కెట్లోకి వచ్చాయి. దీంతో పెద్దగోల్డ్ సగరేట్లను వినియోగించే ధూమపణప్రియుల అనారోగ్యం పాలౌతున్నారు. నకిలీ సిగరేట్లను నిరోధించే అధికారులు దీన్ని ఏమాత్రం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉన్నారు. ఇటీవల గిద్దలూరులో ఉన్న ఐ టి సి కంపెనీ ఏజెన్సీ ని తీసి వేయడంతో నకిలీ వ్యాపారస్తులు హైదరాబాద్ వెళ్లి నకిలీ సిగరేట్లను తెచ్చి గిద్దలూరు లో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. నకిలీ సరుకు విచ్చలవిడిగా బహిరంగానే విక్రయిస్తూ ఆ సిగరేట్ల వినోగదారుల జోబులు చిల్లులు చేయటంతో పాటు వారి ఆరోగ్యం తో చెలగాటం ఆడుతున్నారు. నకిలీ పెద్దగోల్డ్ సిగరేట్లలో పురుగులు వస్తున్నాయి. కాకుండా సిగరెట్ మధ్యలో పొగాకు మొద్దులు వాస్తున్నాయని, సిగరెట్ పీలిస్తే దుర్వాసన్లు వస్తూ , దగ్గు వస్తుందని ఆ సిగరేట్ల ధూమ పానప్రియులు వాపోతున్నారు. ఇంత పెద్ద ఎత్తున నకిలీ సిగరేట్ల వ్యాపారం జరుగుతున్న పట్టించుకునే నాధుడు కరువయ్యారని ధూమ పానప్రియులు వాపోతున్నారు. పెద్ద గోల్డ్ సిగరేట్ల ఇమేజ్ కాపాడుకునేందుకు ఆకంపెనీ కానీ సంబంధించిన అదికారులు గాని పత్తా లేకపోవటం విచారకరమని అంటున్నారు. ఏ అధికారి అజ మాయిషీ లేకపోవటం తో నకిలీ సిగరేట్ల వ్యాపారులు చెలరేగి పోతున్నారు. హైదరా బాద్ నుంచి నకిలీ సిగరేట్లను విచ్చల విడిగా తెచ్చి ప్రతి చిన్న బడ్డీ కొట్టుకు అసలు రేటుకు వేసి జోబులు నింపు కుంటున్నారు. ఎవరైనా ప్రశ్నిస్తే తమకు హోల్సేల్ వారు అమ్ముతున్నా రను, తమకు తెలీదని అంటున్నారు. ఎవరి ప్రాణాలు పోతేమాకేంటి మాజో బులు నిండుతున్నాయని హోల్ సేల్ వ్యాపారులు, ఏదైనా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. ఇప్పటికైనా గోల్డ్ ఫ్లాక్ కంపెనీ వారైనా తమ బ్రాండ్ ఇమేజ్ కాపాడుకునేందుకు రంగం లోకి దిగి నకిలీ సిగరేట్లను అరికట్టాలని పెద్దగోల్డ్ సిగరేట్స్ వినియోగదారులు కోరుతున్నారు.

# ఆళ్ళ టెర్రరిస్ట్ కాదు,నక్సలైట్ కాదు

## అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తే భయపడతామా..బూచేపల్లి
## టిడిపి విష సంస్కృతిని తిప్పికొడతాం .ఎమ్మెల్యే తాటిపర్తి
## పోలీసుల అత్యుత్సాహం సరైనది కాదు,తగిన మూల్యం చెల్లించుకుంటారు.
## పదవి కోసం అడ్డదారులు పడుతున్న టిడిపి సిగ్గుపడాలి

**ఆర్ సి ఇన్ చార్జీ యర్రగొండపాలెం**
**పెన్ పవర్ మార్చి 24**

అధికారం ఉందనే ధీమాతో అక్రమ మార్గంలో ఓ మాజి యంపిపిని,ప్రస్తుత యంపిటిసిని అర్ధరాత్రి వేళ ఏలా అరెస్ట్ చేస్తారని,ఆళ్ళ ఆంజేయరెడ్డి ఏమైన టెర్రరిస్టా ,మావోయిస్టా అంటు జిల్లా వై యస్సార్ సిపి జిల్లా అధ్యక్షులు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి మండిపడ్డారు.త్రిపురాంతకం మండలంలో జరుగుతున్న యంపిపి ఉపఎన్నికల నేపధ్యంలో తీవ్ర గందరగోళం నెలకొంది.ఈ సందర్భంగా త్రిపురాంతకం-2 యంపిటిసి సభ్యురాలు సృజన హైద్రాబాదులో ఉండటంతో ఆమెను తీసుకువచ్చేందుకు వెళుతున్న ఆమె కుటుంభీకులను పెట్రోల్ బంకువద్ద అటాకాయించి ,కులంపేరుతొ దూషించి,గోడ్డలితో దాడి చేయబోయాడని సృజన బంధువు మాలపాటి సుందర్ బాబు పోలీసులకు ఫిర్యాదు చేసాడు.దీంతో ఆళ్ళ ఆంజనేయరేడ్డిని అర్ధరాత్రి పోలీసులు అదుపులోకి తీసుకుని రోజంతా కస్టడిలొ ఉంచుకుని విచారించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా వైయస్సార్ సిపి జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి యర్రగొండపాలెంలోని పోలీసు స్టేషన్ కు చేరుకుని డియస్ పి నాగరాజు ,సిఐ సిహెచ్ ప్రభాకరరావులతో చర్చించారు,అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడారు.18 మంది యంపిటిసిల బలం ఉన్న వైసిపి అభ్యర్ధిని తప్పించేందుకు టిడిపి నేతలు కుట్రబుద్దితొ ,వైసిపి యంపిటిసిలను భయబ్రాంతులను చేసేందుకు పోలీసు అస్రం ఉపయోగించారని అన్నారు.అధికారం ఉందనే గర్వంతొ అడ్డదారులలో పదవికోసం ప్రాకులాడటం సిగ్గుచేటని అన్నారు.యర్రగొండపాలెం యస్పై చౌడయ్య అధికారపార్టీకి దాసోహం అయి చట్టాన్ని అతిక్రమించి అత్యుత్సాహం చూపాడని విమర్శించారు.ఆళ్ళ ఆంజనేయరెడ్డిపై అక్రమంగా మోపిన యస్సియస్టి అట్రాసిటి కేసు,హత్యాప్రయత్నం కేసు,అసంబద్ధమని, ఆయన అరెస్టుపై న్యాయపరంగా పోరాడుతామన్నారు.వైయస్సార్ సిపి రాష్ట్ర అధికారప్రతినిధి,ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతు 18 మంది యంపిటిసీలు వైసిపి వైపు ఉంటే అధికార మధంతొ యంపిపి పీఠం దక్కించుకునేందుకు టిడిపి ఇన్ చార్జీ కుట్ర చేయడం సిగ్గుచేటని అన్నారు.ఆళ్ళఆంజేనేయరెడ్డి కులంపేరుతో దూషించారని,హత్యప్రయత్నం చేసాడని కావాలని తప్పుడు కేసులు నమోదుచేయడం దుర్మార్గమని అన్నారు.అసలు హత్యప్రయత్నం జరిగితే అతనికి చిన్నపాటి గాయంలేదని సాక్షులు లేరని ,టిడిపి ఇన్ చార్జీ కుట్రపన్నాగానికి పోలీసులు వత్తాసు పలికారని విమర్శించారు. నియోజకవర్గ ఇన్చార్జి దిగజారుడు రాజకీయాలకు పాల్పడుతు నీచరాజకీయాలు చేస్తున్నాడని,కుటుంభాలను నడిరోడ్డుమీదకు ఈడ్చి గందరగోళం సృష్టిస్తున్నాడని అన్నారు.చిన్నచిన్న విషయాలలో పోలీసుస్టేషన్ కు పిలిపించి కర్కషంగా కాళ్ళతొ తన్నడం,వృద్ధాప్యంలో ఉన్నవారిపై చేయిచేసుకోవడం పోలీసులకు తగదని హితవు పలికారు.అడ్డగోలుగా వైసిపి నాయకులపై కేసులు పెట్టడంలో పోలీసులకు సరికాదని,నిజనిజాలు తెలుసుకోవాలని ,అధికార పార్టి నాయకుల మాటలకు తలలూపితే ,తగిన మూల్యం తప్పదని అన్నారు, వైసిపి యంపిపి అభ్యర్ధి పై పెట్టిన అక్రమ కేసులపై న్యాయ బద్దంగా పోరాడుతామని,టిడిపి కుట్రలు సాగవని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు భారిగా పాల్గోన్నారు.





# సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం

## అధికారులు ప్రజా దర్బార్ అర్జీలను నిర్లక్ష్యం చేయరాదు :ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**లింగసముద్రం పెన్ పవర్, మార్చి 24**

అధికారులు ప్రజా దర్బార్ కార్యక్రమంలో వచ్చే అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు.లింగసముద్రం మండలం ఎమ్మార్వో ఆఫీస్ లో సోమవారం జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా లింగసముద్రం మండలంలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని భూ సమస్యల పరిష్కారానికి రెవిన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించి పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలియజేశారు. లింగసముద్రం మండలంలోని యర్రారెడ్డిపాలెం, పెంట్రాల, ఆర్ఆర్ పాలెం, మరియు మొగిలిచర్ల పంచాయతీల్లో జిజిపి ల్యాండ్ లో ఉన్నటువంటి ప్రజలు హౌసింగ్ స్కీమ్ ద్వారా కొత్తగా ఇల్లు నిర్మిం చుకునేందుకు పొజిషన్ సర్టిఫికెట్స్ ఇవ్వటం లేదని అక్కడ ప్రజలు ఎమ్మెల్యే కి తెలియచేయగా, తక్షణమే స్పందించిన ఎమ్మె ల్యే జిల్లా జాయింట్ కలెక్టర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరిం చవలసిందిగా కోరారు. జాయింట్ కలెక్టర్ గారు త్వరలో ఆయా గ్రామాల్లో రెవెన్యూ అధికారులు గ్రామ సభలు నిర్వహించి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రజా దర్బార్ కార్యక్రమంలో మొత్తం 106 అర్జీలు వివిధ సమస్యలపై వచ్చాయి వాటిని సంబంధిత అధికారులు పంపించి సమస్యలను త్వరగా పరిష్కరించవలసిందిగా ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఎస్ సీతామహాలక్ష్మి, ఎంపీడీవో కట్టా శ్రీనివాసులు మండలము అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు ప్రజలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.









శ్రీహర్షిణి విద్యాసంస్థలు



• ఒంగోలు • ఏడుగుండ్లపాడు • మార్టూరు • అద్దంకి •

డిగ్రీ & పి.జి.కాలేజి | జూనియర్ కాలేజి
I.A.S.అకాడమి | ఒలింపియాడ్ స్కూల్



గోరంట్ల రవికుమార్ - కవిత
చైర్మన్ M.Sc సెక్రటరీ &కరస్పాండెంట్

సెల్ : 9848246222, 92464 62444, 92464 62445, 92464 62446

## పార్లమెంట్ ప్రాంగణంలో అరకు కాఫీ స్టాల్ ప్రారంభం

**ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి**





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 24**

ఆంధ్రప్రదేశ్‌లోని అరకు లోయ నుంచి జిఐ ట్యాగ్ పొందిన ఆర్గానిక్ కాఫీ కేవలం ఒక పానీయం మాత్రమే కాదు. ఇది 1.5 లక్షల గిరిజన రైతుల శ్రమకు దక్కిన ఫలితం. ఎన్నో ఏళ్ల వారసత్వాన్ని కొనసాగిస్తూ వస్తున్న గిరిజన రైతుల కృషి నేడు అరకు కాఫీని జాతీయ వేదికపై నిలిపిందని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల సహకారంతో అరకు కాఫీ లాంటి జిఐ ఉత్పత్తులు గుర్తింపు పొందుతున్నాయని ఇది గ్రామీణ ప్రాంతాల సాధికారతకు తోడ్పాటును అందించడమే గాక భారతదేశ సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తోందని చెప్పారు. గిరిజన ఉత్పత్తులకు మద్దతుగా నిలిచి పార్లమెంట్లో అరకు కాఫీ స్టాల్ ని ప్రారంభించిన పీయూష్ గోయల్, జువాల్ ఓరాం, కిరణ్ రిజిజు, సహకరించిన లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తదితరులకు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 13 కు వాయిదా

**ప్రిన్సిపల్ పి చాముండేశ్వరి.**



**పెన్ పవర్, కంభం మార్చి 24:**

ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ కంభం గురుకుల పాఠశాల ప్రవేశాలకు 2025 -26 విద్యా సంవత్సరం ను గాను ఏప్రిల్ 6 న జరగాల్సిన ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 13 కు వాయిదా వేసినట్లు ప్రిన్సిపల్ పి. చాముండేశ్వరి ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకున్న విద్యార్థినీ విద్యార్థులు పరీక్ష వాయిదా తేది గమనించాలని కోరారు. కావున విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు ఈ విషయం గమనించాలని కోరారు .5 తరగతి ప్రవేశ పరీక్షలకు ఉదయం 10 గంటలనుండి 12 గంటల వరకు జరుగును అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుండి4 గంటల వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. కాబట్టి పరీక్ష సమయంలో ఎలాంటి మార్పు లేదు. ఈ విషయం ప్రతి ఒక్కరు గమనించాలని ప్రిన్సిపాల్ కోరారు.

## కనిగిరి మోడల్ స్కూల్ కి నర్సుని కేటాయించాలి



**కనిగిరి ఆర్సీఇంచార్జ్, పెన్ పవర్, మార్చి 24**

కనిగిరి మోడల్ స్కూల్ కి బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన ఒకరిని పూర్తిస్థాయిలో స్కూల్లో ఉండే విధంగా కేటాయించాలని కనిగిరి ఏపీ మోడల్ స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ పందిటి మోహన్ కనిగిరి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ సృజనని కోరారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా కనిగిరి ప్రభుత్వ వైద్యశాల నందు డిప్యూటీ డిఎంహెచ్ వో సృజనను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మోహన్ మాట్లాడుతూ కనిగిరి నుండి 6 కిలోమీటర్ల దూరంలో మోడల్ స్కూల్ ఉన్నందున విద్యార్థిని విద్యార్థులకు ఇబ్బందులు ఎదురైతే రావడం అక్కడనుండి కష్టంగా ఉందని, అంతేకాక అక్కడ కొండ ప్రాంతానికి ఆనుకుని స్కూలు ఉన్నందున విషపు పురుగులు వస్తూ ఉంటాయని, అక్కడ బిఎస్సి నర్సింగ్ పూర్తి చేసిన ఒక వ్యక్తిని కేటాయిస్తే ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా ప్రాథమిక చికిత్స చేసేందుకు ఉపయోగకరంగా ఉంటుందని వెంటనే దానిపైన చర్యలు తీసుకోవాలని ఆమెను కోరారు. ఈ సందర్భంగా డిప్యూటీ డి ఎం హెచ్ వో సృజన మాట్లాడుతూ ఈసమస్యను డిఎంహెచ్ఓ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కార్యక్రమంలో సూర్య విలేకరి బాదుల్ల తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా..

# ముఖ్యమంత్రి సహాయనిధి..

**పేదల ఆరోగ్యానికే ప్రాధాన్యత**
**గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల**
**ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి**
**చేసిన ఎమ్మెల్యే ముత్తుముల..**




**గిద్దలూరు పెన్ పవర్ మార్చి24**

ఆనారోగ్య పరిస్థితులతో ఆర్థికంగా సతమతమవుతున్న పేద ప్రజలకు "ముఖ్యమంత్రి సహాయ నిధి" భరోసానిస్తుందని అని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. ఆర్థిక సమస్యలతో ఆరోగ్య చికిత్సకు ఇబ్బంది పడుతున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 4వ విడతలో సుమారు రూ. 23,89,836/- లక్షల రూపాయలు మంజూరు చేయించిన చెక్కులను. సోమవారం నాడు గిద్దలూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు ఎటువంటి ఆరోగ్య సమస్య వచ్చిన ఎన్డియే ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ ఆరోగ్య సమస్య వచ్చిన తనదృష్టికి తెస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానన్నారు. పేదల ఆరోగ్యానికే ఎన్డీయే కూటమి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని ఎవరు అధైర్య పడొద్దని, ఎన్డీయే ప్రభుత్వం చేసిన మంచిని ప్రతి ఒక్కరూ గుర్తు ఉంచుకోవాలని, పేదలకు మేలు చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పంచాయతీ నాయకులు పాల్గొన్నారు.

**ముఖ్య మంత్రి సహాయనిధి ద్వారా లబ్ది పొందిన లబ్ధిదారులు:**

**అర్ధవీడు మండల...:**

పల్లెబొయిన రామలక్ష్మమ్మ, మొహిద్దిన్ పురం. రూ: 20,000/-
కర్రే కృష్ణయ్య, వెలగలపాయ, రూ :40,000/
తిప్పిశెట్టి చిన్న శేషమ్మ, గన్నేపల్లి, రూ: 30,786/-

**బెస్తవారిపేట మండలం**

కొండెపోగు రూతు, పాతమల్లాపురం, రూ: 1,18,013/-
మీనిగా పుల్లయ్య, . వెంకటాపురం, రూ: 27,568/-
మంత్రి శేఖర్, పూసలపాడు, రూ: 30,000/-
పల్లె ఓబయ్య, కోనపల్లి, రూ: 68,916/-
పెద్దమల్లు వెంకటేశ్వర్లు, నరసింహునిపల్లి, రూ: 46,288/-
తుమ్మేటి బాల కొండయ్య, గలిజెరుగుళ్ల, రూ: 50,524/-
మర్రి సాయన్న, మోక్షగుండం, రూ: 41,754/-
జొన్నలగడ్డ ప్రశాంత్, సింగారపల్లి, రూ: 62,742/-
దాసరి పెద్ద గురవయ్య, సింగారపల్లి, రూ:53,147/-
దూదేకుల నాగూర్, బేస్తవారిపేట, రూ: 37,712/-
తమ్మిశెట్టి సరోజమ్మ, మోక్షగుండం, రూ: 50,841/-

**కంభం మండలం:**

కొతపల్లి వెంకటేశ్వర్లు, జంగంగుంట్ల, రూ: 92,725/-
సయ్యద్ హబీబ్, సయ్యద్, హజారత్ గూడెం, రూ: 97,100/-
కుక్క పుల్లయ్య, కందులపురం, రూ: 37,100/-

**గిద్దలూరు మండలం:** గంజి విజేయుడు, గిద్దలూరు, రూ: 1,57,507/-
బలగాని వెంకట తరుణ్ కుమార్, కొత్తపల్లి, రూ: 1,00,000/-
షేక్ మొహమ్మద్ రఫీ, గిద్దలూరు, రూ: 1,75,460/-
గర్రె రత్నమ్మ, గిద్దలూరు, రూ: 80,000/-
గుమ్మాల వెంకట లక్ష్మమ, త్రిపురాపురం, రూ: 25,000/-
అంగం అమ్రానాద్, గిద్దలూరు, రూ: 53,500/-
బుత్తనూరి లక్ష్మి దేవి, కృష్ణంశెట్టి పల్లి, రూ: 40.000/-
షేక్ కౌసర్, అంకిరెడ్డిపల్లి, రూ: 41,300/-
జి నాగలక్ష్మి, త్రిపురాపురం, రూ:23,920/-
బి లక్ష్మి నాగేశ్వరి, సంజీవరావుపేట, రూ:42,000/-
షేక్ మౌషిద్, గిద్దలూరు, రూ:56,587/-

**కొమరోలు మండలం :**

బోనేని జయలక్ష్మమ్మ, హసనాపురం, రూ: 2,18,600/-
ఇసుకల సృజన్ కుమార్, గోపాలునిపల్లె , రూ: 1,00,504/-
పోలేపల్లి అనూష, కొమరోలు, రూ: 1,34,251/-
మూర్క రాజమ్మ, ఎడమకల్లు, రూ: 45,114/-
ఒసూరి నాగ మణి, ముత్రాసుపల్లి, రూ: 38,651/-

**రాచర్ల మండలం**

కె వెంకట మోహన ప్రియ, గుడిమెట్ట, రూ: 40,000/
ఇప్పనగండ్ల హుస్సేన్ బీ, చొల్లవీడు, రూ: 48,176/-
మునగానూరి లక్ష్మి దేవి, కాల్వపల్లి, రూ: 34,050/-
తాడి రామ చంద్రారెడ్డి, పలుగుంటి పల్లి, రూ: 30,000/-

## పదవ తరగతి పబ్లిక్ పరీక్షా కేంద్రాలను సందర్శించిన గిద్దలూరు సీఐ రామకోటయ్య

***కొమరోలు నిర్వహిస్తున్న మూడు పరీక్ష కేంద్రాలను కొమరోలు ఎస్ఐ నాగరాజు తో కలిసి సందర్శించిన సీఐ.***
***పరీక్ష కేంద్రాల వెలుపల గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు -పరీక్ష కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ విధింపు.***
***గతంలో జరిగిన దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు.***



**కొమరోలు పెన్ పవర్ మార్చి 24.**

కొమరోలు లో నిర్వహిస్తున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలను సోమవారం గిద్దలూరు సిఐ జే రామకోటయ్య కొమరోలు ఎస్సై నాగరాజు తో కలిసి సందర్శించి పరిశీలించారు, కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్లో ఒక పరీక్షా కేంద్రం, నరేష్ రెడ్డి హైస్కూల్లో మరొక పరీక్ష కేంద్రం, సర్వైట్ హై స్కూలులో ఇంకొక పరీక్ష కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల 17వ తేదీ నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఇప్పటివరకు తెలుగు, హిందీ ,ఇంగ్లీష్ పరీక్షలు పూర్తి కాగా సోమవారం గణితం ప్రశ్నాపత్రం పరీక్ష నిర్వహించారు. ఆ సందర్భంగా సోమవారం గిద్దలూరు సిఐ రామకోటయ్య కొమరోలు ఎస్సై నాగరాజు తో కలిసి మూడు పరీక్ష కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. పరీక్షా కేంద్రాల వెలుపల ప్రశాంత వాతావరణం కనిపించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు . జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు పరీక్ష కేంద్రాల వెలుపల 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమలు చేస్తున్నామని, అంతేగాక పరీక్షా కేంద్రాల చుట్టూ గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లుగా ఆయన తెలిపారు .పరీక్షలు జరిగే సమయంలో జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించామని సిఐ తెలిపారు. గతంలో కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూల్ పరీక్షా కేంద్రంలో జరిగిన ఒక అవాంఛనీయ, దురదృష్టకర సంఘటన పునరావృతం కాకుండా గత మూడు సంవత్సరాలుగా గట్టి చర్యలు తీసుకుంటున్నట్లుగా ఆయన తెలిపారు .విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్షా కేంద్రాల వద్దకు రావద్దని ఆయన కోరారు .పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు తాము తీసుకుంటున్న చర్యలకు ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని ఆయన కోరారు. ఆ కార్యక్రమంలో కొమరోలు ఎస్సై నాగరాజు, ఏఎస్ఐ పవన్ కుమార్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టెన్త్ పరీక్షా కేంద్రాలను సందర్శించి తనిఖీ చేసిన తాసిల్దార్ భాగ్యలక్ష్మి

**మూడు పరీక్ష కేంద్రాలను సందర్శించిన తాసిల్దార్**
**-పరీక్ష కేంద్ర నిర్వాహకులకు, ఇన్విజిలేటర్ల కు, సూచన సలహాలు ఇచ్చిన తాసిల్దార్**
**పరీక్ష ల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన తాసిల్దార్ భాగ్యలక్ష్మి**
**-విద్యార్థులు కూడా ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు తీసుకోవాలి**



**కొమరోలు పెన్ పవర్ మార్చి 24.**

కొమరోలులో నిర్వహిస్తున్న 10వ తరగతి పబ్లిక్ పరీక్షల కేంద్రాలను సోమవారం కొమరోలు తాసిల్దార్ దేవరశెట్టి భాగ్యలక్ష్మి సందర్శించి తనిఖీ చేశారు. కొమరోలు లోని ప్రభుత్వ హైస్కూలు, సర్వైట్ హై స్కూల్, నరేష్ రెడ్డి హై స్కూల్ లలో పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు కేంద్రాలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ హైస్కూల్ పరీక్షా కేంద్రంలో 175 మంది విద్యార్థులు, సర్వైట్ హైస్కూల్ పరీక్షా కేంద్రంలో 175 మంది, నరేష్ రెడ్డి హైస్కూల్ పరీక్షా కేంద్రంలో వంద మంది విద్యార్థులు ఈ నెల 17వ తేదీ నుంచి పరీక్షలు రాస్తున్నారు. కాగా సోమవారం గణితం పేపర్ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఆ సందర్భంగా కొమరోలు తాసిల్దార్ భాగ్యలక్ష్మి మూడు పరీక్ష కేంద్రాలను సందర్శించి తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల నిర్వహకులకు, ఇన్విజిలేటర్లకు ,పరీక్ష కేంద్రాల వెలుపల బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులకు తాసిల్దార్ సూచనలు సలహాలు ఇచ్చారు. పరీక్షా కేంద్రాల వెలుపల తాగునీటి సౌకర్యం మెడికల్ క్యాంపులు నిర్వహణ పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. మూడు కేంద్రాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని అంటూ, పరీక్షలు నిర్వహణ పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షలు ముగిసేంతవరకు పరీక్ష కేంద్రాలలో, వెలుపల ప్రశాంత వాతావరణం కల్పించాలని ఆమె కోరారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు రాకపోకలు సాగించే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఎండ వేడిమి, వడగాడుపులకు గురికాకుండా ఆరోగ్య పరిరక్షణకు తగు జాగ్రత్తలు తీసుకుంటూ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సంతృప్తిగా రాయాలని ఆమె కోరారు .ఆ కార్యక్రమంలో కొమరోలు వీఆర్వోలు రమణారావు, హనీషా, పాండు, తదితరులు పాల్గొన్నారు.

## పని ఒత్తిడి తగ్గించండి సారూ!

**మండల అభివృద్ధి అధికారికి కార్యదర్శుల వినతి**



**పొదిలి, పెన్ పవర్, మార్చి 24**

పంచాయతీ కార్యదర్శుల పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు మర్రిపూడి మండల అభివృద్ధి అధికారి జగదీష్ కు వినతి పత్రాన్ని అందజేశారు సోమవారం నాడు పంచాయతీ కార్యదర్శులు కలసి ఈ మేరకు వినతి పత్రాన్ని సమర్పించారు వివిధ రకాల సర్వేలు, ఇంటి పన్నుల వసూళ్లు, పారిశుద్ధ్యం, మీది దీపాలు, నీటి సరఫరా, జనన మరణాలు, వివాహాల నమోదు, సచివాలయాల నిర్వహణ, ఎస్ డబ్ల్యూ పి సి నిర్వహణ, సాధారణ పరిపాలన తదితర వాటి వల్ల పంచాయతీ కార్యదర్శులు పని ఒత్తిడితో మానసికంగా, శారీరకంగా అనారోగ్యాలకు గురి అవుతున్నారని వారు మండల అభివృద్ధి అధికారి దృష్టికి తీసుకుని వెళ్లారు అందువల్ల అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి పంచాయతీ కార్యదర్శుల పని భారాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ఎండిఓ ను విన్నవించుకున్నారు.

## రైతులు కందుల కొనుగోలు కేంద్రాలను సద్వినియోగపరుచుకోవాలి

**మండల వ్యవసాయాధికారి జైను లాబ్దిన్**

**పొదిలి, పెన్ పవర్, మార్చి 24**

రైతులు కందుల కొనుగోలు కేంద్రాలను వినియోగించుకుని, తాము పండించిన కందులను సక్రమమైన ధరలకు విక్రయించుకోవాలని మండల వ్యవసాయాధికారి షేక్ జైను లాబ్దిన్ కోరారు సోమవారం నాడు స్థానిక వెలుగు కార్యాలయంలో రైతులతో ఆయన సమావేశం జరిపారు ఈ సందర్భంగా వ్యవసాయాధికారి జైను, లాబ్దిన్ మాట్లాడుతూ మండలంలోని మాదాల వారి పాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు ఆయా కొనుగోలు కేంద్రం ద్వారా రైతులు తాము పండించిన కందులను విక్రయించుకోవాలని ఆయన సూచించారు అంతే తప్ప దళారులు, మధ్యవర్తుల మాటలు నమ్మి, తక్కువ ధరలకు కందులను విక్రయించుకొని నష్టపోవద్దని ఆయన రైతులకు సూచించారు అలాగే రైతులు భూసార పరీక్షలకు అనుగుణంగా తాము సాగు చేసే పంటలకు అవసరమైన మేరకే ఎరువులు వాడాలని ఆయన చెప్పారు అలాగే రైతులు పకృతి వ్యవసాయం వైపు దృష్టిసారించాలని వ్యవసాయాధికారి జైను లాబ్దిన్ కోరారు ఈ విషయాలను మండలంలో విస్తృతంగా ప్రచారం చేయించడం జరిగిందని ఆయన తెలిపారు.



# సనాతన ధర్మ పరిరక్షణకు కంకణబద్ధులు కావాలి

**- ఆధ్యాత్మిక దివ్య ధామం షాంగ్రి లా ఆశ్రమం**


**- శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి**

**- శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్‌ల ఆకాంక్ష**




**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 24**

ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పరిపాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్ తమ ఆధ్యాత్మిక పర్యటనలో భాగంగా ఉత్తర అమెరికాలోని పలు ప్రాంతాలను.. ఆశ్రమాలను.. ఆలయాలను సందర్శించడంతోపాటు హైందవ సంస్కృతి సనాతన ధర్మం పరిఢవిల్లుతున్న తీరుతెన్నులను ప్రత్యక్షంగా గ్రహించారు. ఉగాది, శ్రీరామ నవమి, హోలీ వంటి పండుగలను అమెరికాలోని హిందువులు తమ కుటుంబ సభ్యులతో కలిసి సంప్రదాయబద్ధంగా జరుపుకుంటున్న తీరును పరిశీలించారు. ఆలయాలు హిందూ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా చక్కటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ఇతర ప్రాంతాలలోని హిందువులకు ఆదర్శంగా నిలుస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. తమ పర్యటనలో భాగంగా వారు అక్కడి హిందువులతో కలిసి హోలీ సంబరాలలో కూడా




పాల్గొన్నారు. బోస్టన్ లోని ప్రఖ్యాత శ్రీ మహాలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. అట్లాంటా నగరానికి సమీపంలో 500 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడిన షాంగ్రి లా ఆశ్రమాన్ని వారు సందర్శించారు. ఆశ్రమ సీ ఈ ఓ శశి భూషణ్ వారికి సాదర ఆహ్వానం పలకడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అంద చేశారు. కుర్తాళం పీఠాధిపతి 'పరమహంస పరివ్రాజకాచార్య' శ్రీ సిద్దేశ్వరానంద భారతీ స్వామి వారి దివ్య ఆశీస్సులతో పలు కార్యక్రమాలను చేపడుతున్నట్లు శశి భూషణ్ వివరించారు. షాంగ్రి లా ఆశ్రమ అభివృద్ధి ప్రణాళికను శశి భూషణ్ ఆలూరు ఝాన్సీ రాణి.. డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్ లకు వివరించారు. వేద పాఠశాల,. గో క్షేత్రం.. భక్తుల కోసం వసతి గృహాల నిర్మాణం, 100 అడుగుల కంటే ఎత్తయిన జగద్గురు ఆదిశంకరాచార్యుల వారి భారీ విగ్రహాన్ని స్థాపన్ని ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలను ఆశ్రమం పక్షాన చేపడుతున్నట్లు శశి భూషణ్ వారికి వివరించారు. ఆశ్రమం ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు సహాయ సహకారాలను తప్పక అందజేస్తామని ఆలూరు ఝాన్సీ రాణి.. డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్ హామీ ఇచ్చారు. షాంగ్రి లా ఆశ్రమం కాలుష్యానికి దూరంగా ప్రకృతి రామణీయకతతో సరోవరాలతో ప్రశాంత వాతావరణంలో తపస్సు జపము ధ్యానము వంటివి చేసుకునేందుకు.. నిష్ఠతో భగవంతుని ఆరాధించి తరించేందుకు అనుకూలంగా ఉంటుందని వివరించారు. నిరంతర వేద ఘోషలతో హోమాలతో భక్తుల ఆధ్యాత్మిక సాధనలతో పరమ పవిత్రమైన ఆధ్యాత్మిక దివ్య ధామమైన షాంగ్రి లా ఆశ్రమాన్ని భక్తులు జీవితంలో ఒక్కసారైనా దర్శించి తరించాలని ఒంగోలు శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, శ్రీగిరి దేవస్థానం ఉత్తర అమెరికా ప్రతినిధి డాక్టర్ ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్ కోరారు. తల్లిదండ్రులు పిల్లలకు చిన్నప్పటి నుండి హైందవ సంస్కృతీ సాంప్రదాయాలను.. సదాచారాన్ని నైతిక విలువలను సనాతన ధర్మ విశిష్టతను తెలియ చెప్పేందుకు కృషి చేయాలని సనాతన ధర్మ పరిరక్షణకు కంకణ బద్ధులు కావాలని ఆలూరు ఝాన్సీ రాణి, ఆలూరు శ్రీనివాస చరణ్ రాజీవ్ ప్రబోధించారు.

# నిరుపేద ముస్లిం కుటుంబాలకు చేయూత

**చిన్న మసీదు వారి ఆధ్వర్యంలో 200 మందికి పంపిణీ**





**పెన్ పవర్, కంభం మార్చి 24:**

పవిత్ర రమజాన్ మాసంలో పేదరికం వలన ఎవ్వరు పండుగ సంతోషాన్ని కోల్పోరాదు. మొహమ్మద్ ప్రవక్త ప్రవచనాన్ని ఆదర్శంగా తీసుకొని గత 13 సంవత్సరాలుగా కంభం చిన్న మసీదు వారి ఆధ్వర్యంలో నిరంతరంగా ఈ కార్యక్రమం సాగుతోంది. నిరుపేదలకు ఉచిత జకాత్ కిట్ల పంపిణీ పేదలకు అందజేయడం జరిగింది. చిన్న మసీదు వారు రూ. 2,50,000 రూపాయల జకాత్ నిధుల తో 200 మంది పేదవారికి రమజాన్ పండుగ నేపథ్యంలో 19 రకాల నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను తయారు చేసి పంచడం జరిగింది. దివ్య ఖురాన్ సూక్తిని అనుసరించి ప్రతి యేటా తాము నిర్వహించే ఈ కార్యక్రమం తమకు ఎంతో ఆత్మ సంతృప్తిని కలుగజేస్తుంది అని మసీదు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న మసీదు అధ్యక్షుడు డిష్ మున్నా హఫీజ్ హంజా, మౌలానా ఆదిల్, రిటైర్డ్ డి.ఇ జబ్బార్ సాబ్, మహబూబ్ బేగ్, అత్తార్ షేక్ హుస్సేన్(దాదా) ఖాసీం పీరా, సయ్యద్ ఖాన్ సమీర్, షాకీర్,రిహాన్ సాహిల్, షా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనారాయణస్వామి వారి ఆలయం ఆదాయం రూ. 1,07,411/-



**చంద్రశేఖరపురం పెన్ పవర్ మార్చి 24**

మండల పరిధిలోని మిట్టపాలెం లో వెలిసియున్న శ్రీ నారాయణ స్వామి దేవస్థానము నకు ఆదివారం భక్తులు నుండి వివిధ రూపాల ద్వారా రూ.1,07,411/- ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు తెలిపారు టికెట్లు అమ్మకం ద్వారా ఆదాయం రూ.47,140/-, లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయం రూ.29,895/- , శాశ్వత అన్నదానం విరాళముల ద్వారా ఆదాయం రూ.19,360/- ఇతర విరాళముల ద్వారా 11,016 రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

# ప్రజలతో మమేకమై వారి సమస్యలను పరిష్కరించేందుకే పోలీసుల పల్లె నిద్ర

**గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకు, చిన్నచిన్న తగాదాల పరిష్కారానికి, అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి ప్రజలు సహకరించాలి. -కొమరోలు ఎస్సై జక్కుల నాగరాజు.**

**కొమరోలు పెన్ పవర్ మార్చి 24**

గ్రామాలలో ప్రజలతో మమేకమై వారు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణకు, అసాంఘిక కార్యకలాపాలను నిరోధించటానికి వీలుగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కొమరోలు ఎస్సై జె నాగరాజు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండలాల్లో ప్రతినెలలో రెండు రోజులపాటు రెండు గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమం అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. అందులో భాగంగా ఆదివారం రాత్రి కొమరోలు మండలం తాటిచెర్ల పంచాయతీలోని ముత్తరాసుపల్లె గ్రామంలో ఎస్సై నాగరాజు పల్లెనిద్ర చేశారు. ఆ సందర్భంగా ఆయన ఆ గ్రామ ప్రజలతో మమేకమై వారి ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంతేగాక చిన్న చిన్న తగాదాల పరిష్కారానికి ఇక్కడే తాను కృషి చేస్తానని ఆయన ప్రజలకు తెలిపారు.గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణకు, అసాంఘిక కార్యకలాపాల నిరోధానికి, ఆన్లైన్ బెట్టింగులను అరికట్టేందుకు తాము కృషి చేస్తున్నట్లుగా ఆయన వారికి తెలిపారు. నాటు సారా తయారీ, విక్రయాలు, పేకాట, మట్కా తదితర జూదాలకు ప్రజలు ముఖ్యంగా యువత దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ప్రజలు తమ ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తెచ్చి వాటి పరిష్కారాన్ని కృషి చేసేందుకు సహకరించాలని ఆయన కోరారు. యువత అనవసరంగా



సమస్యలు, కేసులలో చిక్కుకుని తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దని ఆయన యువతకు పిలుపునిచ్చారు. ఆ సందర్భంగా ఆ గ్రామ ప్రజలు ఎస్సై నాగరాజు పల్లె నిద్రకు అవసరమైన ఏర్పాటు చేసి దాదాపు అర్ధరాత్రి వరకు ఎస్సై తో కలిసి గడిపారు .ఆ సందర్భంగా గ్రామంలోని అనేక సమస్యలను ఆయనకు తెలియజేసి వాటి పరిష్కారాన్ని కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు .ఆ కార్యక్రమంలో పలువురు పోలీస్ కానిస్టేబుళ్లు, కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బోనేని వెంకటేశ్వర్లు యాదవ్ తో పాటు పలువురు టిడిపి నేతలు, కార్యకర్తలు ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు తనకు సౌకర్యాలు కల్పించి అన్ని విధాలుగా సహకరించిన గ్రామస్తులకు ఎస్ఐ నాగరాజు ధన్యవాదాలు తెలిపారు.

# ఆన్లైన్ బెట్టింగులకు పాల్పడితే కఠిన చర్యలు

***జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ఆదేశాలతో నిఘా ఏర్పాటు***

***ఆన్లైన్ బెట్టింగులు నిర్వహించడం, ఆడటం, మట్కా, పేకాట తదితర జూదాలు ఆడడం చట్టరీత్యా నేరం.***

***హెల్మెట్ ధరించని ప్రయాణం ప్రమాదకరం ప్రాణాపాయం -అలాంటి వారిపై రౌడీషీట్ , పీడీ యాక్ట్ అమలు.***

***అసాంఘిక కార్యకలాపాల సమాచారాన్ని అందించి సహకరించండి -గిద్దలూరు సీఐ రామకోటయ్య.***

**కొమరోలు పెన్ పవర్ మార్చి 24.**




ఆన్లైన్ బెట్టింగులు నిర్వహించడం, బెట్టింగులు ఆడడం చట్టరీత్య నేరమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గిద్దలూరు సిఐ జే రామకోటయ్య హెచ్చరించారు .సోమవారం కొమరోలు లోని పదవ తరగతి పరీక్షా కేంద్రాలను సందర్శించిన అనంతరం ఆయన కొమరోలు పోలీస్ స్టేషన్ లో పాత్రికేయులతో మాట్లాడారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐపిఎల్ క్రికెట్ పోటీలు జరుగుతున్నాయని వాటిని పురస్కరించుకుని పలువురు విద్యార్థులు యువకులు ఆన్లైన్ బెట్టింగులకు పాల్పడుతున్నట్లుగా గుర్తించిన జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆన్లైన్ బెట్టింగులను అరికట్టాలని ఆదేశించినట్లుగా ఆయన తెలిపారు. ఆన్లైన్ బెట్టింగులు ఆడటం, నిర్వహించడం చట్టరీత్యా నేరమని ఆన్లైన్ బెట్టింగ్ల కొరకు యువత, విద్యార్థులు తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి డబ్బులు తెప్పించుకొని ఆన్లైన్లలో బెట్టింగులు పెడుతున్నారని, అంతేకాక విపరీతంగా అప్పులు చేసి వాటిని తీర్చలేక మానసిక ఒత్తిడికి గురై ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్న సంఘటనలు అనేకం జరుగుతున్నాయని ఆయన తెలిపారు. ఇలాంటి సంఘటనల వలన విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు అంధకారంగా మిగిలిపోవడమే కాకుండా, వారిపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలు అడియాశలై వారు తీవ్రమైన మానసిక క్షోభకు గురవుతున్నారని ఆయన తెలిపారు. కావున విద్యార్థులు తమ ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆన్లైన్ బెట్టింగ్లకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. ఇక పేకాట ,మట్కా, కోడి పందాలు తదితర జూదాలకు దూరంగా ఉండాలని అలాంటి వాటికి పాల్పడే వారిపై రౌడీ షీట్ తెరవటమే కాకుండా పిడి యాక్ట్ అమలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఆన్లైన్ బెట్టింగులు జూదాలపై, గుట్కా విక్రయాలపై నిఘా పెంచామని ఆయన తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి వివరాలను తనకు లేదా కొమరోలు ఎస్సై కి లేదా, 100 నెంబర్ కు డయల్ చేసి తెలియజేయాలని ,అలాంటి వారి పేర్లను రహస్యంగా ఉంచగలమని ఆయన తెలిపారు. ఆన్లైన్ బెట్టింగులు తదితర వాటికి పాల్పడే వారి సమాచారాన్ని అందించగలిగితే ఆన్లైన్ బెట్టింగ్లకు పాల్పడే వారి నుంచి స్వాధీనం చేసుకున్న డబ్బులో పది శాతం సమాచారం అందించిన వారి బ్యాంకు ఖాతాలకు జమ చేస్తారని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాల పట్ల ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కడప- అమరావతి ,నంద్యాల- అమరావతి హైవే రోడ్లపై ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని, ద్విచక్ర వాహనాలు నడిపేవారు, వెనక కూర్చున్న వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలన్నారు. ఐ ఎస్ ఐ మార్కు గల నాణ్యమైన హెల్మెట్లు మాత్రమే ధరించాలని ఆయన తెలిపారు . అలాగే కార్లు సుమో తదితర వాహనాల్లో ప్రయాణించే డ్రైవర్లు, ముందు సీట్లలో కూర్చున్న వారు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించాలన్నారు .ఇటీవల తాటిచెర్ల మోటు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో హెల్మెట్ ధరించకపోవడంతో ద్విచక్ర వాహనదారుడు మృతి చెందాడని ఆయన గుర్తు చేశారు. హెల్మెట్లు ధరించని వారికి ,డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి ,డ్రంక్ అండ్ డ్రైవ్ చేసేవారికి విధించే జరిమానాలను విపరీతంగా పెంచారని, హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తే గతంలో ఉన్న 100 రూపాయలను జరిమానాను వెయ్యి రూపాయల వరకు పెంచారని, అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ప్రయాణించే వారికి గతంలో ఉన్న 500 రూపాయలను ఐదు వేలకు పెంచారని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి 10,000 రూపాయల వరకు జరిమానా విధించే విధంగా కొత్త చట్టాన్ని తీసుకొచ్చారని ఆయన తెలిపారు .కావున వాహనదారులు పోలీసు వారి నియమ నిబంధనలు పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీఐ కోరారు. ఆ కార్యక్రమంలో కొమరోలు ఎస్సై జే నాగరాజు, ఏఎస్ఐ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పొదిలిలో ఈద్గా వద్ద పారిశుద్ధ్యపు పనులు





**పొదిలి, పెన్ పవర్, మార్చి 24**

పొదిలి పట్టణంలోని ఈద్గా వద్ద సోమవారం నాడు నగర పంచాయతీ సిబ్బంది పారిశుద్ధపు పనులను చేపట్టారు ఈనెల 31న జరగనున్న రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఈద్గా వద్దకు చేరి సామూహిక ప్రార్థనలు చేయడం జరుగుతుంది అందువల్ల నమాజు చేసే ముస్లిం సోదరులకు ఎటువంటి ఆటంకాలు ఇబ్బందులు కలగకుండా ఉండాలని మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా నగర కమిషనర్ ను ఆదేశించారు దీంతో నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సిబ్బంది ద్వారా ఈద్గా ప్రాంతంలో పారిశుద్ధ పనులను చేపట్టారు అలాగే ఆయా పనులను ఈద్గా కమిటీ కార్యదర్శి షేక్ రసూల్ మహమ్మద్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష, మైనారిటీ నాయకులు ఎండి గౌస్ తదితరులు పర్యవేక్షించారు.

# అంగన్వాడీలకు పోషన్ బి పడాయి బి శిక్షణ





**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 24**

గిద్దలూరులో అంగన్వాడీలకు పోషన్ బి, పడాయి బి శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం సిడిపిఓ ఎ.ఫ్.సి పి. జ్యోతి రాచర్ల, కొమరోలు సూపర్వైజర్ ఎం.వసంతకుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. అప్పుడే పుట్టిన పిల్లల నుంచి 6 సంవత్సరాల లోపు వయసు ఉన్న పిల్లల వరకు వారి సామర్థ్యాన్ని వెలికి తీసేందుకు అంగన్వాడీలకు శిక్షణ ఇస్తున్నట్లు వసంత కుమారి, జ్యోతి తెలిపారు. 3 రోజుల పాటు గిద్దలూరు మండలానికి చెందిన అంగన్వాడి కార్యకర్తలకు శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. తర్వాత గిద్దలూరులోనే ఈనెల 27 నుంచి 29 వరకు రాచర్ల, కొమరోలు మండలాలకు చెందిన అంగన్వాడీలకు శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రొజెక్టర్ ఉపయోగించి వీడియోలో పోషన్ బి పడాయి బి కార్యక్రమంలో అదాసిలా , నవ చేతన కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని అంగన్వాడీలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మండలానికి చెందిన అంగన్వాడీలు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**పామూరు సిఐ భీమా నాయక్**

**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మార్చి 24**

ఇటీవల కాలంలో దొంగతనాలుఎక్కువగా జరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పామూరు సిఐ భీమా నాయక్ తెలిపారు సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను వెంటనే పరిష్కరించే విధంగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బయటికి వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా ఇంటికి తాళాలు వేసుకోవాలని సూచించారు ఎవరైనా బయట ప్రయాణాలకు వెళ్ళినప్పుడు స్థానిక పోలీస్ వారికి సమాచారం అందించాలని తెలిపారు సిఎస్పురం టౌన్ లో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు అనంతరం పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశీలించారు ఆయన వెంట ఎస్సైప్రసాద్ రెడ్డి స్థానిక పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# రక్షిత మంచినీటిని నగర ప్రజలకు అందించండి

**జిల్లా కలెక్టర్ కు ఒంగోలు నగర సిపిఐ వినతి**



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 24**

ఒంగోలు నగర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కలుషిత నీటీ ని ఫిల్టర్ చేసి నగర ప్రజలకు అందించాలని, భారత కమ్యూనిస్టు పార్టీ ఒంగోలు నగర సమితి కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గత రెండు రోజులుగా ఒంగోలు పట్టణ, శివారు కాలనీలకు మునిసిపాలిటీ వారు సరఫరా చేస్తున్న త్రాగునీరు పచ్చ రంగుతో దుర్గంధం వస్తూ ఉన్నాయని ఈ నీరు కనీసం ఇళ్లలో ఏ అవసరాలకు కూడా పనికి రావని అన్నారు. ఫిల్టర్ చేయని నీటిని గుండ్లకమ్మ నుండి నీటిని సరఫరా చేస్తున్నారని శివారు ప్రాంతంలో ఉండే కాలనీ వాసులు త్రాగేందుకు కూడా ఇదే నీరు ఉపయోగిస్తూన్నారని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వెంటనే గుండ్లకమ్మ నుంచి వస్తున్న నీటిని నిలుపుదల చేసి ఫిల్టర్ చేసిన నీటిని నగర ప్రజలకు అందించాలని జిల్లా కలెక్టర్ కు కు విన్నవించారు. కమిషనర్ ఈ విషయమై స్పందిస్తూ నేటి సాయంత్రం నుండి కొద్దిమేరకు ఫిల్టర్ చేయబడిన నీటిని శివార కాలనీలకు పంపిస్తామని సాంకేతిక లోపం వల్ల కలుషిత నీరు వస్తుందని, ఫిల్టర్ చేసిన నీటిని నగర ప్రజలకు అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఆధునిక పరిజ్ఞానంతో నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి

**పొదిలి పోలీసు సబ్ ఇనస్పెక్టర్ వేమన**





**పొదిలి , పెన్ పవర్ మార్చి 24**

ఆధునిక పరిజ్ఞానంతో నేర నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పొదిలి మండల పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వి. వేమన చెప్పారు సోమవారం సాయంత్రం ఆయన స్థానిక పాత బస్టాండ్ సెంటర్లో అనుమానితుల, కొత్త వ్యక్తుల నుండి వేలిముద్రల సేకరణ జరిపారు ఈ సందర్భంగా ఎస్ ఐ వేమన మాట్లాడుతూ నూతన ఆధునిక పరిజ్ఞానంతో నేరస్తుల కదలికలు, అనుమానిత వ్యక్తుల సమాచారం తదితర వాటి పట్ల ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని చెప్పారు అలాగే పట్టణంలో విస్తృతంగా సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటి ద్వారా నేర నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎస్సై వేమన వివరించారు రాత్రి వేళల్లో పెట్రోలింగ్ చర్యల్ని ముమ్మరంగా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు నేర నియంత్రణకు అవసరమైన అన్ని చర్యలను తీసుకుంటున్నామని, నేరాలకు పాల్పడే వ్యక్తులు ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నప్పటికీ, చర్యలు తీసుకోవడంలో ఉపేక్షించేది లేదని ఎస్ ఐ వేమన హెచ్చరించారు అలాగే నేర నియంత్రణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలకు ప్రజలు కూడా సహకరించాలన్నారు ఎక్కడైనా నేరాలు జరుగుతుంటే వాటిని వెంటనే తమ దృష్టికి తీసుకుని వచ్చి, నేర నియంత్రణకు సహకరించాలని ఎస్ ఐ వేమన కోరారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# బెట్టింగ్ యాప్‌లతో బ్రతుకు నరకం

**సీఐ మేడా శ్రీనివాసరావు నేటి**

**ఒంగోలు, పెన్ పవర్ మార్చి 24**

యువత బెట్టింగ్ యాప్ ద్వారా తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని పెద్దల గౌరవాన్ని కుటుంబ పరువును ఏమాత్రం పట్టించుకోకుండా క్రికెట్ పోటీలు జరుగుతున్న సమయంలో అక్రమ బెట్టింగ్ యాప్ ద్వారా దారుణంగా మోసపోతూ మానసికంగా కృంగిపోతున్నారని ఒంగోలు నగర రెండవ టౌన్ సిఐ మేడా శ్రీనివాసరావు అన్నారు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఆదేశాల మేరకు బెట్టింగ్ గ్యాప్ లపై జరుగుతున్న అనర్థాలు గురించి యువతకు స్థానికులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం అద్దంకి బస్ స్టాండ్ సెంటర్, నెల్లూరు బస్టాండ్ సెంటర్, కొత్తపట్నం బస్టాండ్ సెంటర్‌లో నిర్వహించారు.



# నిర్దేశించిన గడువులోపు అర్జీలను పరిష్కరించాలి









**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 24**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చే అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కారం చూపాలని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, అధికారులకు సూచించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, పార్ధసారధి, జాన్సన్, విజయజ్యోతి లతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ద చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చే అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి నిర్దేశించిన గడువులోపు పరిష్కారం చూపాలన్నారు. ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు వచ్చు అర్జీదారులకు పోయిన సోమవారం నుండి భోజన సదుపాయాన్ని అన్న క్యాంటీన్ లు నిర్వహించే హరే కృష్ణ మూవ్మెంట్ వారి తో భాగస్వామ్యం అయ్యి అర్జీదారులకు ఉచితంగా భోజన ఏర్పాట్లు చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే ఈరోజు జరిగిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి చిన్న ఓబులేసు స్వయంగా అర్జీదారులకు అన్నం వడ్డించి వారితో పాటే కలిసి భోజనం చేసి పదార్థాల యొక్క నాణ్యత ను పరిశీలించారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో 292 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

**సి.యస్.పురంలో ఘనముగా**

# గంగమ్మ తల్లి వార్షికోత్సవ వేడుకలు








**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మార్చి 24**

చంద్రశేఖరపురం పట్టణంలోని కొలువైన శ్రీ శ్రీ శ్రీ గంగమ్మ తల్లి దేవస్థానంలో ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను ఘనముగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉదయము నుంచే గంగమ్మ తల్లికి విశేష అభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో దేవాలయ తోరణ అలంకరించారు. గంగమ్మ తల్లిని పట్టు వస్త్రాలతో పూల మాలలతో ప్రత్యేకంగా అలంకరించారు దంపతుల యోగాశాలలో ప్రవేశించి హోమం కార్యక్రమం , గణపతి పూజ, పుణ్య హావచనం, దీక్ష కంకణ దారణ, అంకురార్పణ, అఖండజ్యోతి ప్రజ్వలన, పంచామృత కలపనం హోమకలాపం సహస్ర కుంకుమార్చన పూర్ణాహుతి , మహా మంత్రపుష్పములు అర్చకులు వేదమంత్రాలు మధ్య భజంత్రీల మేళతాళాల నడుమ పూజలు హోమాలు నిర్వహించారు. కన్నుల పండుగగా నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలను తిలకించేందుకు భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో హాజరై గంగమ్మ తల్లిని దర్శించుకుని కాయ, కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పసుపు, కుంకుమ, చీరలు, గాజులు, పండ్లు సమర్పించి మొక్కులు చెల్లించారు అర్చకులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు అనంతరం భక్తుల కోసం ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమమును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సి యస్ పురం జడ్పిటిసి మేకల శ్రీనివాసులు, ప్రకాశం జిల్లా వైయస్సార్ పార్టీ టీయుసి అధ్యక్షులు మితికేల గురవయ్య, మాజీ చీప్ సొసైటీ జిల్లా అధ్యక్షులు చల్లా రాఘవులు, ఇండ్ల బాలయ్య, నన్నసానిగుంటయ్య, నన్నసాని యాయాద్రి, ఆలయ కమిటీ నిర్వాహకులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు మద్దతు ధరపై అవగాహన

**సి.యం.యాప్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి**

**మండల వ్యవసాయాధికారి బి. సంపత్ కుమార్**



**చంద్రశేఖరపురం, పెన్ పవర్ మార్చి 24**

కందులు మద్దతు ధర క్వింటకి 7550 /- రూపాయలు గా ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. రైతులు ఎవరు దళారులను నమ్మి మద్దతు ధర కంటే తక్కువ ధరకు అమ్ముకోవద్దని మండల వ్యవసాయ అధికారి బి. సంపత్ కుమార్ తెలిపారు. చంద్రశేఖరపురం మండలంలోని నల్లమడుగుల గ్రామంలో కంది సాగు చేసినటువంటి రైతులకు మద్దతు ధరపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతము కంది పంట నూర్పిడి దశలో ఉందని ప్రభుత్వం వారు కంది పంటకు మద్దతు ధర 7550 రూపాయలు క్వింటాకు ప్రకటించడం జరిగిందని తెలిపారు. రైతులు ఎవరు దళారులకు మద్దతు ధర కంటే తక్కువ ధరకు అమ్ముకోవద్దని తెలియజేశారు. పెద్ద గోగులపల్లి గ్రామంలో ని రైతు సేవ కేంద్రం లో కందులు కొనుగోలు సెంటర్ ఓపెన్ చేసినట్లు తెలియజేశారు. కందులను పిఏసిఎస్ వారి ఆధ్వర్యంలో ఏపీ మార్క్ఫెడ్ వారు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. కందులు కొనుగోలు చేసిన వెంటనే నాలుగు రోజుల లోపల మీ అకౌంట్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలియజేశారు. కందులు మద్దతు ధరకు అమ్ముకోవాలంటే తప్పనిసరిగా పంట నమోదు అయి ఉండవలెనని తెలియజేశారు. పంట నమోదు అయినటువంటి రైతులు రైతు సేవా కేంద్రం నందు మద్దతు ధరకు అమ్ముకొనుటకు సీఎం యాప్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి పి.శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ సహాయకుడు విజయ్ మరియు రైతులు పాల్గొన్నారు.

# నేడే కొమరోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి.**

**మండల స్థాయి అధికారులు సమగ్ర సమాచారంతో సమావేశాన్ని హాజరు కావాలి.**

**కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి.**

**కొమరోలు పెన్ పవర్ మార్చి 24**



కొమరోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 25వ తేదీ ఉదయం 10:30 గంటలకు నిర్వహించనున్నట్లుగా కొమరోలు ఎంపీడీవో సయ్యద్ మస్తాన్ వలి తెలిపారు. సమావేశం కొమరోలు మండల పరిషత్ సమావేశపు హాలులో నిర్వహించనున్నామని సమావేశానికి మండల అధ్యక్షురాలు కామూరి అమూల్య అధ్యక్షత వహించనున్నారని ఆయన తెలిపారు. సమావేశానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని ఆయన చెప్పారు. కావున మండలంలోని ప్రజా ప్రతినిధులు హాజరుకావాలని, మండల స్థాయి అన్ని శాఖల అధికారులందరూ సమగ్ర సమాచారంతో సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో కోరారు. ముందస్తు అనుమతి లేకుండా సమావేశానికి గైర్హాజరయ్యే అధికారులు, సంబంధిత సిబ్బంది పై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవలసి ఉంటుందని ఆయన తెలిపారు.

# సజవుగా ముగిసిన గణితం ప్రశ్నపత్రం పరీక్ష

**మూడు పరీక్ష కేంద్రాలను సందర్శించి తనిఖీ చేసిన స్క్వాడ్ అధికారి నాగేంద్ర వదన్.**

**వివరాలు వెల్లడించిన కొమరోలు ఎంఈఓ 2 వెంకటరత్నం.**



**కొమరోలు పెన్ పవర్ మార్చి24**

కొమరోలులో ఏర్పాటుచేసిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షల కేంద్రాలలో సోమవారం నిర్వహించిన గణితం ప్రశ్న పత్రం పరీక్ష ప్రశాంతంగా సజవుగా ముగిసిందని కొమరోలు ఎంఈఓ 2 బొర్ర వెంకటరత్నం తెలిపారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల కొరకు కొమరోలులో మూడు కేంద్రాలు ఏర్పాటు చేశారు. వాటిల్లో ప్రభుత్వ హైస్కూల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రానికి గణితం ప్రశ్న పత్రం పరీక్ష రాసేందుకు 57 మంది తెలుగు మీడియం విద్యార్థులను, 118 మంది ఇంగ్లీష్ మీడియం విద్యార్థులను కేటాయించారు. వారిలో తెలుగు మీడియం కు చెందిన విద్యార్థులలో ఒక విద్యార్థి పరీక్షకు గైర్హాజరయ్యాడని ,మిగిలిన 56 మంది తోపాటు ఇంగ్లీష్ మీడియం కు చెందిన 118 విద్యార్థులు పరీక్షకు హాజరై పరీక్షలు రాశారని ఎంఈఓ తెలిపారు. సర్వైట్ హై స్కూల్లో ఏర్పాటుచేసిన పరీక్షా కేంద్రానికి తెలుగు మీడియం కు చెందిన 32 మంది విద్యార్థులను, ఇంగ్లీష్ మీడియం కు చెందిన 139 మంది విద్యార్థులను కేటాయించగా వారందరూ గణితం ప్రశ్నాపత్రం పేపర్ పరీక్ష కు హాజరై పరీక్షలు రాశారన్నారు. నరేష్ రెడ్డి హై స్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రానికి తెలుగు మీడియంకు చెందిన 85 మంది విద్యార్థులను, ఇంగ్లీష్ మీడియం నాకు చెందిన 15 మంది విద్యార్థులను కేటాయించారని, అయితే వారిలో తెలుగు మీడియంలో కు చెందిన మొత్తం 85 మంది విద్యార్థులు హాజరు కాగా, ఇంగ్లీష్ మీడియం లకు చెందిన 15 మందిలో ఒక విద్యార్థి పరీక్షకు గైర్హాజరయ్యాడని ఆయన తెలిపారు. కాగా సోమవారం నిర్వహించిన గణితం ప్రశ్న పత్రం పరీక్ష సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి, జరుగుమల్లి ఎంఈఓ నాగేంద్రవదన్ మూడు పరీక్షా కేంద్రాలను సందర్శించి తనిఖీ చేసి పరీక్షల నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు .

## సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే ఏలూరి..

# జేసి ప్రకార్ జైన్ - 1న పెద్దగంజాంకు ముఖ్యమంత్రి చంద్రబాబు

- పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొననున్న సీఎం
-పండుగలా పెద్దాయన చంద్రబాబు కార్యక్రమం
-100% పనులు పూర్తి చేసే బాధ్యత అధికారులదే
-సమస్యలు లేని గ్రామంగా పెద్దగంజాంను తీర్చిదిద్దుతాం
-ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలి
-అధికారుల సమీక్షలో ఎమ్మెల్యే ఏలూరి





**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు,పెన్ పవర్ మార్చి 24**

ముఖ్యమంత్రి చంద్రబాబు ఏప్రిల్ ఒకటవ తేదీ పెద్దగంజాం పర్యటన ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ ప్రకాష్ జైన్ తో కలిసి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పరిశీలించారు. పేదల సేవలో కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 1న ముఖ్యమంత్రి చంద్రబాబు చిన్నగంజాం మండలం పెద్దగంజాం పంచాయతీ పరిధిలోని కొత్తగొల్లపాలెం గ్రామంలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. హెలిప్యాడ్ స్థలాన్ని అధికారులతో కలిసి చూశారు. పెన్షన్ల పంపిణీ లబ్ధిదారుల వివరాలు సేకరించారు. గ్రామమంతా కలియతిరిగి గ్రామంలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్తులతో ముఖాముఖి నిర్వహించి సభ స్థలాన్ని పరిశీలించారు. అలాగే కార్యకర్తలతో ముఖాముఖి అయి సభా వేదిక, అధికారుల తో సమీక్ష సమావేశం ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం గ్రామంలో రచ్చబండ వద్ద గ్రామస్తులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ ఒకటో తేదీన గ్రామంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు పాల్గొని గ్రామస్తులతో ముఖాముఖి నిర్వహిస్తారని ఎమ్మెల్యే ఏలూరి వెల్లడించారు. సీఎం, అధినేత చంద్రబాబు పర్యటనను ప్రజలంతా పండుగలా నిర్వహించాలని ఎమ్మెల్యే ఏలూరి పిలుపునిచ్చారు. సీఎం చంద్రబాబుకు అపూర్వ స్వాగతం పలకాలన్నారు. అధినేత రాకతో ఈ గ్రామం ఈ ప్రాంత రుపురేఖలు మారుతాయన్నారు. గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని వివరించారు. సమస్యలులేని గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామంలో 100% సిసి రోడ్లు, విద్యుత్ స్తంభాలు, నివాస గృహాలు, రైతులకు అగ్రికల్చర్ కనెక్షన్లు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి ఇంటికి మంచినీటి కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. గతంలో ఇచ్చిన ఇళ్ల స్థలాల వారికి విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసి కనెక్షన్లు ఇవ్వాలన్నారు. ఎక్కడ కూడా ఎలాంటి లోటుబాట్లు లేకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులు ఆదేశించారు. వారం రోజులపాటు అధికార యంత్రాంగం ఇక్కడే ఉండి ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలని సూచించారు. సీఎం పర్యటన విజయవంతం చేసేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టిసారించాలని జాయింట్ కలెక్టర్ అధికార యంత్రంగానే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చీరాల బాపట్ల ఆర్డీవోలు చంద్రశేఖర్ గ్లోరియా, డీఎస్పీలు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నక్షా పథకానికి ఎంపికైన ఒంగోలు

**– 26 నుండి రోవర్లతో సర్వే**

**– నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కే. వెంకటేశ్వర్ రావు**





**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 24**

నేషనల్ జియో స్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ సర్వే ఇన్ హెబిటేషన్స్ ఇన్ అర్బన్ ఏరియాస్ (నక్షా) ప్రోగ్రాం క్రింద గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారు ఆంధ్రప్రదేశ్ లోని 10 మునిసిపాలటీలు సెలక్ట్ అయితే వాటిలో ఒంగోలు నగరపాలక సంస్థ ఉండటం నగర మరింత అభివృద్ధికి దోహదం అని నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కే. వెంకటేశ్వర్ రావు పేర్కొన్నారు. ఈ పథకిం క్రింద అర్బన్ ప్రాపర్టీస్ ను డిజిటిలైజేషన్ చేస్తారని, డిజిటిలైజేషన్ పూర్తి చేసుకున్న పురపాలక సంఘాలకు కేంద్రప్రభుత్వం మూడు విడతలలో 30 కోట్ల చొప్పున సంబందిత పురపాలక సంఘానికి ఇన్సెంటివ్ గా అందజేస్తుందన్నారు. ఈ పథకం క్రింద ఒంగోలు నగరపాలక సంస్థ లోని హెబిటేషన్స్ అన్ని డ్రోన్ కెమెరాలతో ఇమేజస్ తీసుకొవడం జరిగినదని తెలిపారు. ఈ ఒ.ఆర్.ఐ (ఆర్థో రెక్టిఫైడ్ ఇమేజ్)ల ఆధారంగా ఇంటింటి సర్వే నిర్వహించడానికి టీములు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, ఈ టీములు రోజు వారిగా నిర్దేశిత ప్రాంతాలలో ఒ.ఆర్.ఐ ఆధారంగా ఇంటింటి పాలిగాన్స్ ను రోవర్ల సహాయంతో తయారు చేస్తారని, దీనిని గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియ అంటారని తెలిపారు. దీనికి సుమారు 45 రోజుల సమయం తీసుకొని పూర్తి చేస్తారని, రోవర్లు తక్కువగా వున్న నేపథ్యంలో రాష్ట్రపురపాలక సంఘాల డైరెక్టర్ ఆదేశాల మేరకు ఇతర పురపాలక సంఘాల నుండి 15 రోవర్లు సమకూర్చుకోవడం జరిగిందన్నారు. ఈ నక్ష పథకం వలన ప్రజల ఆస్తులకు రక్షణ వుండడమే కాక సరిహద్దుల గొడవలు శాశ్వతంగా వుండవని అన్నారు. ఈనెల 26 నుండి రోవర్లు సహాయంతో సర్వేకు వచ్చే సెక్రటరీల టీమ్ కు ప్రజలు సహకరించవలసినదిగా కమిషనర్ డాక్టర్ కె. వెంకటేశ్వర రావు విజ్ఞప్తి చేశారు.

# పరిపాలనా విభాగాన్ని ప్రక్షాళన చేయండి

**ఏళ్ల తరబడి పాతుకుపోయిన ఉద్యోగులు - సీనియర్ తహశీల్దార్ కే చుక్కలు చూపిన వైనం**




**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 21**

ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయం పరిపాలన విభాగంలో ఉద్యోగుల పనితీరుపై,వారి అహంకార పూరిత వైఖరి పై చిరుద్యోగుల నుండి సీనియర్ తహశీల్దార్ ల వరకు ఆక్రోశం వెళ్ళగక్కుతున్నారు. పని చేయకుండా పై అధికారులను కాకా పడుతూ, ఏ ప్రభుత్వం అధికారంలో వస్తే ఆ ప్రజాప్రతినిధుల కు సలాం లు చేస్తూ ఏళ్ల తరబడి అదే విభాగంలో కొనసాగుతూ సహోద్యోగులకు చుక్కలు చూపిస్తున్న అధికారులకు బదిలీ లు చేయకుంటే ఎలా? అని చిరుద్యోగులు వాపోతున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పరిపాలన విభాగంలో నెలలు తరబడి కారుణ్య నియామకాలు ఫైలు, రెవిన్యూ ఉద్యోగుల సెలవు కాలము ఫైళ్ళు, రెవెన్యూ ఉద్యోగుల బదిలీలకు సంబంధించిన ఫైల్లు, నెలల తరబడి ఆ సెక్షన్ లో ఎందుకు కాలయాపన చేస్తున్నాయో ఇప్పటికీ రెవెన్యూ ఉద్యోగులకు అర్థం కాని పరిస్థితి ఉందని అంటున్నారు. జిల్లా రెవెన్యూ అసోసియేషన్ నాయకులు కూడా ఈ పరిస్థితిపై ఏం మాట్లాడితే ఏం అవుతుందో అని మింగలేక కక్కలేక మదనపడుతున్నారు. క్రింది ఉద్యోగుల సమస్యలతో సతమవుతున్న ఉన్నతాధికారులకు చెప్పలేని పరిస్థితిలో ఉన్నట్టు వారు వాపోతున్నారు. ప్రధానంగా ఒక తహసీల్దారు కొంతకాలం సెలవులో ఉండి సెలవుని రెగ్యులరైజ్ చేయమని నిర్ణయించుకొని పెట్టుకున్న సెలవు అప్లికేషన్ తెలియదని, కాల్ రాలేదని సెక్షన్ ఉద్యోగి సమాధానం చెప్పడంతో ఆ సీనియర్ తహసీల్దారు ఎవరికీ చెప్పుకోలేక మానసికంగా కృంగిపోతున్న పరిస్థితి ఉందంటే పరిపాలన విభాగ పనితీరు ఏ విధంగాఉందో అర్థ చేసుకోవచ్చు. ఓ సాధారణ ఉద్యోగి పదవి విరమణ పొందిన హాస్టల్ వార్డెన్ పదవి వివరాలను పొంది ఐదు సంవత్సరాలు అయిన వారికి సంబంధించిన చిన్న పాటి అభియోగములపై ఉన్న ఫైలు విచారణ చేసి విచారణ అధికారి నివేదిక సమర్పించిన ఆ ఫైలు పై చర్యలు తీసుకొని ఆ ఉద్యోగికి పింఛను ఇచ్చేదానికి ఆ సెక్షన్ సహాయపడకపోగా ఆ ఫైలు ఎక్కడ ఉన్నదో తమకు తెలియదని ఆ ఉద్యోగికి నిర్లక్ష్యంగా సమాధానం చెప్పి బయటకు పంపి వేశారంటే సహోద్యగుల పై వీరి అహంకార పూరిత వైఖరి, విధుల పట్ల నిర్లక్ష్యం పై వారు ఆక్రోశం చెందుతున్నారు. పదవీ విరమణ పొందిన హాస్టల్ వార్డును ఐదు సంవత్సరాల నుంచి కలెక్టర్ కార్యాలయం చుట్టూ తిరిగి ఆవేదనకు గురి అవుతూ పెన్షన్ బకాయిలు రాక కుటుంబాన్ని భారంగా పోషించుకుంటున్నాడు. అదే విధంగా రెవెన్యూ శాఖలో ఆ పరిపాలన విభాగంలో ఉన్న అధికారుల సంబంధిత సెక్షన్ ఉద్యోగులు వారి శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల్ని వేదనకు గురి చేస్తున్నారని లీవ్ ప్రొసీడింగ్స్ పోస్టింగ్ ఆర్డర్స్ విషయంలో రకరకాలుగా ఇబ్బంది పెడుతున్నారని అది ఎవరికీ చెప్పుకోలేమని చాలామంది ఉద్యోగులు ఆవేదనకు గురి అవుతున్నారు. పరిపాలన విభాగం ఉద్యోగులకు సంబంధించి ప్రాముఖ్యత కలిగిన విభాగం కావడం వలన ఆ విభాగంలోని ఉద్యోగులు ఏళ్ల తరబడి పాతుకుపోయినందువలన తలెత్తే సమస్యలు గురించి జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆఫ్ ది

## గుడ్లూరులో స్థానిక సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా

**ఎంపీడీఓ, ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేత.**





**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 24:**

మండలంలోని ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రెవిన్యూ, మండల పరిషత్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్యల పరిష్కారం చేయాలని నినదించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ గుడ్లూరు ఏరియా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల మౌలిక సమస్యలు పరిష్కారం కాకుండా, ఇబ్బందులు పడుతున్నారని, దీనిపై సిపిఎం మార్చి 8 నుండి 17 వరకు, ప్రజా చైతన్య యాత్రల పేరుతో, పలు సమస్యలను గుర్తించడం జరిగిందని, వీటిపై అధికారులు వెంటనే స్పందించి, పరిష్కారానికి పూనుకోవాలని ఆయన అన్నారు. అలా కాకుంటే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిక చేశారు. గుడ్లూరులో గిరిజనులకు ఆధార్ కార్డులు మంజూరు చేయాలని, వీరి కోసం ఆధార్ కేంద్రం వెంటనే ప్రారంభించాలని, ఆయన డిమాండ్ చేశారు. మిట్టపాలెంలో ఏనుగుల దొరువు బావిని శుభ్రం చేసి ప్రజల దాహార్తి తీర్చాలని, గంధర్వ గిరిజన కాలనీ, వరకండ్లపాడు గ్రామ ఎస్సీ, ఎస్టీలకు స్మశాన స్థలం కేటాయించాలని, ఎమ్మెస్సార్ గిరిజనులకు నివాసం ఉంటున్న వారికి పట్టాలు మంజూరు చేయాలని, ఇళ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు ఇవ్వాలని, వినతి పత్రంలో పేర్కొన్నారు. గుడ్లూరు మెయిన్ బజార్లో ఆక్రమణలు తొలగించి, రోడ్డు వెడల్పు చేయాలని, వీధిలైట్లు వెలిగించాలని, పారిశుధ్య సమస్యలు మెరుగుపరచాలని, ప్రభుత్వ భవనాలలో పందుల నివాసాన్ని నివారించాలని, తెట్టు గిరిజనులకు, గిరిజన కాలనీకి, కమ్యూనిటీ హాల్స్ నిర్మానం చేపట్టాలని, పెట్టు గిరిజనులకు సాగునీటి కోసం, చెరువు తూము ఎత్తు తగ్గించాలని, సీతారాంపురం దళిత కాలనీలో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, ఇతర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని, స్థానిక తహశీల్దార్ జి.స్వర్ణ , ఎంపీడీవో వై.వెంకటేశ్వరావు కు వినతి పత్రం సమర్పించారు. ఎంపీడీవో స్పందిస్తూ, ఏనుగుల దొరువూ బావిని వెంటనే శుభ్రం చేస్తామని, ఆధార్ కార్డు లేనివారికి గిరిజనులకు న్యాయం చేస్తామని, ఇళ్ల స్థలాల కోసం సర్వే చేసి అర్హులకు పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుత్తి మల్లికార్జున, దామా కృష్ణయ్య, ఎం.వెంకటేశ్వర్లు, వివిధ కాలనీలకు చెందిన నేతలు, కె.అనూష, ఎం.లావణ్య, పీ.కోటమ్మ, మిట్టపాలెం నుండి బ్రహ్మయ్య, ఎమ్మెస్సార్ కాలనీ నుండి, సిహెచ్ వెంకయ్య, కామేశ్వరి, దుర్గా , వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మాత గోవింద మాంబ ఆరాధన మహోత్సవములు





**దొనకొండ మార్చి 24 పెన్ పవర్**

మండల కేంద్రంలో అంబేద్కర్ బొమ్మ సర్కిల్లో శ్రీ ఆనంద ఆశ్రమంలో శ్రీ మాతా గోవింద మాంబ ఆరాధన మహోత్సవములు ఘనంగా నిర్వహించారు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ధర్మపత్ని శ్రీ గోవిందమాంబ అమ్మవారి జీవ సమాధి నిష్ట వహించిన పర్వదినం సందర్భంగా శ్రీ గోవిందమాంబ శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామివారికి పంచామృత అభిషేకాలు అష్టోత్తర శతనామావళి పూజలు పుష్పార్చనలు కుంకుమ పూజలు నిర్వహించి మహా నైవేద్యాలుసమర్పించి మహిళలచే సాముహిక హారతులు ఇచ్చారు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారువచ్చిన భక్తులకి శ్రీ భైరవానంద స్వామి తీర్ధ ప్రసాదాలు అన్న ప్రసాద వితరణ చేశారు.

## అంగన్వాడీలలో పిల్లలకు పౌష్టిక ఆహారంతో పాటు విద్య

**పొన్నలూరు,పెన్ పవర్ మార్చి 24**





మండలంలోని ముండ్లమూరి వారి పాలెం గ్రామంలో అంగన్వాడి సూపర్వైజర్ రమాదేవి అధ్యక్షతన పోషణ్ బి- పడాయిబి కార్యక్రమం నిర్వహించారు. సూపర్ వైజర్ రమాదేవి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో మంచి పౌష్టిక ఆహారంతో పాటు చిన్నారులకు విలువలతో కూడిన విద్యను అందించాలని, ప్రస్తుత పరిస్థితిలో పిల్లలకు పౌష్టిక ఆహారంతో పాటు విద్య కూడా ముఖ్యమని, ఇది సాధారణంగా కాకుండా విద్యార్థులకు అర్థమయ్యేలా ఉండాలన్నారు. సెల్ ఫోన్లకు బానిసలు కాకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు, ఇందులో తల్లిదండ్రులను కూడా భాగస్వాములను చేయాలన్నారు. కార్యక్రమంలో బి. సుచరిత అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్త నిర్వహణను సమర్థవంతంగా నిర్వహించాలి

**ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి.**







**పెన్ పవర్, కంభం మార్చి 24:**

గ్రామాల్లో సేకరించిన తడి పొడి చెత్త నిర్వహణను క్లాప్ మిత్రలు సమర్థవంతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. సోమవారం కంభం పట్టణ డంపింగ్ యార్డులో నిర్వహిస్తున్న శిక్షణా తరగతులను మరియు ఇంటింటికి వెళ్లి తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరిస్తున్న గ్రీన్ అంబాసిడర్ల పనితీరును చెత్త నుండి సంపద కేంద్రాల వద్ద క్లాప్ మిత్రల పనితీరును ఎమ్మెల్యే పరిశీలించారు. కంభం పట్టణంలో చెత్త సేకరణ పై ప్రజలకు అవగాహన కల్పించి చెత్త సంపద కేంద్రం వద్ద తడి పొడి చెత్తను వేరుచేసి వాటి నిలువలపై నింపే విధానం పై క్లాప్ మిత్రలకు అవగాహన కల్పించారు. ప్రజలు అధికారులు, సిబ్బంది అందరూ సహకరిస్తే కంభం పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దవచ్చని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కొత్తపల్లి జ్యోతి ఎంపీడీఓ వీరబద్రాచారి ఈ ఓ ఆర్ డి బి. విజయలక్ష్మి, కంభం సర్పంచ్ బోడేయ్య, ట్రైనర్ కిషోర్ పంచాయతీ కార్యదర్శులు, మరియు టిడిపి నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు సీసీ కెమెరాల మానిటరింగ్ దోహదం

**దాతల సహకారంతో త్వరలో కొమరోలు ఎగరనున్న డ్రోన్ కెమెరా -కొమరోలు పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల మానిటరింగ్ బోర్డులను పరిశీలించిన గిద్దలూరు సిఐ రామకోటయ్య**

**స్టేషన్ పరిసరాలను, మహిళ సహాయ కేంద్రం కౌంటర్ ను పరిశీలించిన సీఐ -ఎస్సై సిబ్బందికి పలు సూచనలు సలహాలు.**






**కొమరోలు పెన్ పవర్ మార్చి 24**

సీసీ కెమెరాల మానిటరింగ్ బోర్డుల ఆధారంగా నేరాలను నియంత్రించవచ్చని గిద్దలూరు సీఐ జే రామకోటయ్య పేర్కొన్నారు. సోమవారం సీఐ రామకోటయ్య కొమరోలు పోలీస్ స్టేషన్ ను సందర్శించి పలు రికార్డులను తనిఖీ చేశారు .అనంతరం ఆయన ఎస్సై గదిలో ఉన్న సీసీ కెమెరాల మానిటరింగ్ బోర్డులను పరిశీలించారు .కొమరోలు పట్టణంలో ఏర్పాటు చేసిన 17 సీసీ కెమెరాలు కొమరోలు పోలీస్ స్టేషన్ లో ఎస్సై గదిలో ఏర్పాటు చేసిన మార్టిన్ బోర్డు కు అనుసంధానం చేశారు. కొమరోలు పోలీస్ స్టేషన్ లోని గదులలో పరిసర ప్రాంతాలలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను మరో మానిటరింగ్ బోర్డు కు అనుసంధానం చేశారు. సదరు మానిటరింగ్ బోర్డును కూడా ఆయన పరిశీలించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు మానిటరింగ్ బోర్డులను అనునిత్యం పర్యవేక్షణ చేస్తూ ఉండాలని దీనితో నేరాల నియంత్రణ చేయవచ్చని, ఎక్కడ ఏ నేరం జరుగుతున్నది వెంటనే తెలుసుకుని దానిపై చర్యలు అవకాశం ఉన్నదని ఆయన తెలిపారు. కొమరోలు పట్టణంలో మరికొన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసి ఉన్నదని, అంతేకాక రాజుపాలెం ,రెడ్డి చర్ల, అల్లినగరం, నల్లగుంట్ల, చింతలపల్లి, బ్రాహ్మణపల్లి ,సూరవారిపల్లె తదితర గ్రామాలలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆయన చెప్పారు అందుకు దాతలు సహృదయంతో సహకరించాలని ఆయన కోరారు ఆ సందర్భంగా ఆయన ఎస్సై నాగరాజుకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని రెండు సెల్లను పరిశీలించారు. నూతనంగా నిర్మించిన భవనంలో గల మహిళా సహాయ సేవా కేంద్రం ను సందర్శించి రికార్డులు తనిఖీ చేసి అక్కడ ఆఫీస్ ఇన్చార్జిగా పనిచేస్తున్న మహిళ కానిస్టేబుల్ పి రాజ్యంకు సూచనలు సలహాలు ఇచ్చారు .మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు త్వరలో దాతల సహకారంతో డ్రోన్ కెమెరా ఏర్పాటు చేయనున్నట్లుగా ఆయన చెప్పారు. కొమరోలు పట్టణంతోపాటు గ్రామాలలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుటకు దాతలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఆ కార్యక్రమంలో కొమరోలు ఎస్సై నాగరాజు, ఏఎస్ఐ పవన్ కుమార్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోండి

## ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు పెన్ పవర్, మార్చి 24**

పట్టణంలోని టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో మంగళవారం నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా జరుగుతున్న జాబ్ మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు.

# క్రీడల్లో ప్రకాశం విద్యార్థుల ప్రతిభ



**కందుకూరు పెన్ పవర్, మార్చి 24:**

ప్రకాశం ఇంజనీరింగ్ విద్యార్థులు మార్కాపురంలో వివిధ కాలేజీల్లో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీలలో రెండు క్రీడల్లో విన్నర్స్ గా,ఒక దాంట్లో రన్నర్స్ గా నిలిచి కప్పులు, ప్రశంస పత్రాలు సాధించారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఏ 1గ్లోబల్ లో జరిగిన పోటీలలో వాలీబాల్ విన్నర్స్ కప్ ను గెలుసుకున్నారని ఆయన తెలిపారు. మూడవ సంవత్సరం బి.టెక్ విద్యార్థి గంగరాజు కెప్టెన్ గా వ్యవహరించారు. అలాగే క్రికెట్ క్రీడల్లో కూడా రన్నర్స్ గా నిలిచి ద్వితీయ స్థానాన్ని పొందారు. అంకమ్మరావు కెప్టెన్ గా టీంను నడిపించగా మూడవ సంవత్సరం విద్యార్థి ప్రకాష్ మెన్ అఫ్ ది మ్యాచ్ గా ప్రత్యేక బహుమతిని పొందారని పి.డి రవీంద్ర తెలిపారు. మార్కాపురం శామ్యూల్ జార్జి ఇంజనీరింగ్ కాలేజీ నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీలలో కబడ్డీ టీం విన్నర్స్ గా కప్ ను గెలుపొందారని కాలేజీ టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ శ్రీనివాస్ వెల్లడించారు. ఈ టీం కెప్టెన్ గా వేణు వ్యవహరించారు. విజేతలైన టీమ్ లను సోమవారం కాలేజీలో ప్రిన్సిపల్ డాక్టర్ సి.హెచ్.రవికుమార్, అకడమిక్ ఇంన్ చార్జ్ ఎస్. ఎన్.మీరావలి, జి.ప్రసాద్ క్రీడాకారులను అభినందించారు.

# ఉత్తమసేవలకు ప్రశంసాపత్రాలు అందుకున్న వైద్య సిబ్బంది

**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 24**

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా గుడ్లూరు పీ.హెచ్.సీ నుండి టీబీ కార్యక్రమంలో కృషి చేసిన సిబ్బందికి నెల్లూరు డీఎంహెచ్ఓ ఆఫీస్ నందు అవార్డులను సోమవారం బహుకరించడం జరిగినదని స్థానిక వైద్యాధికారులు తెలిపారు. ఈ ఉత్తమసేవా అవార్డులకు గుడ్లూరు పీ.హెచ్.సీ పరిధిలో కొందరు వైద్య సిబ్బంది ఎంపిక కాగా, వారు నెల్లూరు డీఎంహెచ్ఓ చేతుల మీదుగా ప్రసంసాపత్రాలు అందుకున్నారు. అవార్డులు అందుకున్న వారిలో ఏ.ఎన్.ఎం రాజేశ్వరి, ఎం.ఎల్.హెచ్.పీ ప్రీతి మరియు టీబీ ముక్త పంచాయతీలుగా ఎంపిక అయిన గుడ్లూరు, ఏలూరుపాడు పంచాయితీ లకు వైద్య సేవలు అందించు చున్న సిబ్బంది శ్రావణి, కుమారి, సుమతి, శ్రీ పావని, పవన్ లు ఉండగా, వారు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సుజాత, జిల్లా టీబీ అధికారి డాక్టర్.ఖాదర్ వలీల చేతుల మీదుగా అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమానికి పీ.హెచ్.సీ వైద్యాధికారులు డాక్టర్ ఎల్.సాయి ప్రియాంక, డాక్టర్ అనుష ప్రియాంక లు కూడా హాజరయ్యారు. ఉత్తమసేవలకు ఎంపికైన సిబ్బందిని వైద్యఅధికారులతో పాటు పీ.హెచ్.సీ సిబ్బంది మరియు తోటి సహచర ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.









# 1.37 కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## మౌలిక వసతులకు పెద్దపీట -ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు -చలివేంద్రం ప్రారంభించిన ఇంటూరి















**కందుకూరు పెన్ పవర్, మార్చి 24**

కందుకూరు పట్టణం 30 వ వార్డు నాంచారమ్మ కాలనిలో నూతనంగా నిర్మిస్తున్న సి.సి రోడ్డు, డ్రైన్ కు భూమి పూజ కార్యక్రమానికి కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొని శంకుస్థాపన చేశారు.పట్టణంలోని ఓ వి రోడ్ లో శంకర్ బుక్ సెంటర్ ఎదురుగా కందుకూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన చలివేంద్రం ను ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు.

పట్టణంలోని పామూరు రోడ్ సర్కిల్లో 1.07 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న జంక్షన్ అభివృద్ధి స్ట్రోమ్ వాటర్ డ్రైన్ భూమి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు.ముందుగా శంకుస్థాపన కార్యక్రమాలకు హాజరైన శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వర రావు కి అధికారులు, స్థానికులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చాక ఎనిమిది నెలల్లో సుమారు 6 కోట్ల రూపాయలతో పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు ఖర్చు చేసామని తెలియజేశారు. అదేవిధంగా పట్టణంలో ట్రాఫిక్ నిర్మూలనకు చర్యలు చేపడుతున్నామని దానిలో భాగంగా పామూరు రోడ్ జంక్షన్ అభివృద్ధి, సుందరీకరణ చేస్తున్నామని భవిష్యత్తులో పట్టణంలోని అన్ని జంక్షన్స్ అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఓ.వి రోడ్డు లో శంకర్ బుక్ సెంటర్ ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించిన అక్కడ ఏర్పాటుచేసిన మజ్జిగను స్థానికులకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్వయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, మున్సిపల్ ఇంజనీర్ గణపతి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మాదాల లక్ష్మీనరసింహం, పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఘట్టమనేని హరిబాబు చిలకపాటి మధుబాబు, గొంది నరసింగ రావు, షేక్ రఫీ, యడ్లపల్లి సుబ్బారావు, తానికొండ శ్రీనివాసులు, బెజవాడ ప్రసాద్, వడ్లమూడి సురేష్, గుర్రం మాల్యాద్రి, పొడపాటి మహేష్, ఘట్టమనేని హరిబాబు, వైకుంఠం, కూనం నరేంద్ర, గోచిపాతల మోషే, రేబ్బవరపు మాల్యాద్రి, రాయపాటి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, మోదడుగు వెంకటేశ్వర్లు, వడ్డెళ్ళ రవిచంద్ర, పొడపాటి నరసింహం, అప్పనపోయిన వెంకట నరసింహం, సవిడిబోయిన వెంకటకృష్ణ, మంచిరాజు వెంకట మురళీకృష్ణ, నల్లబోతుల మురళి, అత్తంటి శివకృష్ణ,రావూరి రామకోటయ్య, అత్తోట మధుబాబు, చుండూరి శ్రీనివాసరావు, మేడా మల్లికార్జున, కూటమి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

:ముస్లింలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే

:ఇఫ్తార్ విందు సర్వ మత సామరస్యాన్ని పరిమళింపజేస్తాయి

:రంజాన్ మాసం ముస్లింలకు ఎంతో పవిత్రమైనది - ఇంటూరి నాగేశ్వరరావు







**కందుకూరు పెన్ పవర్, మార్చి 24:**

ఇఫ్తార్ విందు సర్వ మత సామరస్యాన్ని పరిమళింపజేస్తాయని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం కందుకూరు పట్టణంలోని శివాలయం వద్దగల పెద్ద మసీదులో ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనల లో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లా కృప అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. మనిషి సత్ప్రవర్తనతో నడవడానికి రంజాన్ ఉపవాసాలు ఉపకరిస్తాయని సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాల ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడవాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆకాంక్షించారు.అనంతరం ఎమ్మెల్యే స్వయంగా ముస్లిం సోదరులకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, రాష్ట్ర ముస్లిం మైనార్టీ అధికార ప్రతినిధి షేక్ రఫీ, పట్టణ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ సలాం, నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్, షేక్ మున్నా, షేక్ మహబూబ్ బాషా, షేక్ మా భాష, షేక్ ఫిరోజ్, షేక్ ఖాదర్ బాషా, షేక్ నజీర్, షేక్ గౌస్ బాష, సయ్యద్ అహ్మద్ బాషా, షేక్ ఖలీల్, షేక్ ఫాజిల్ మరియు ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# పంచముఖ ఆంజనేయస్వామి గుడి వద్ద నాగసాధువు పూజలు





**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 24**

మండలంలోని చెమిడిదపాడు గ్రామ బస్టాండ్ వద్ద నిర్మాణంలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం వద్దకు ప్రయాగరాజ్ నుంచి వచ్చిన నాగసాధువు స్వామి పూజలు నిర్వహించారు. పూజ అనంతరం దాన్యాధివాసంలో ఉన్న శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి వద్ద కొద్దిసేపు ధ్యానం చేసుకున్నారు. ఆలయ నిర్మాణాన్ని పరిశీలించి మండపంలో కొద్దిసేపు గడిపారు. నాగ సాధువు వెంట కందుకూరు హనుమత్ దీక్ష గురు స్వామి హనుమత్ ప్రసాద్, పోతుల ప్రసాదు, తిక్కవరపు శరత్ రెడ్డి ఉన్నారు. నాగ సాధువుకు ట్రస్ట్ అధ్యక్షుడు ఆలూరి వెంకట హనుమంతరావు, గాయత్రి దంపతులు స్వాగతం పలికి స్వామివారి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా నాగసాధువు మాట్లాడుతూ భక్తుల పాలిట కొంగు బంగారం గా శక్తివంతంగా శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఇక్కడ కొలువు తీర నున్నాడని ధ్యానం అనంతరం తెలియజేశారు.

# టిటిడి నూతన సంవత్సర పంచాంగాలు శ్రీగిరిలో విక్రయానికి సిద్ధం

**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి 24**

తిరుమల తిరుపతి దేవస్థానం ప్రచురించిన విశ్వావసు నామ నూతన సంవత్సర తెలుగు పంచాంగాలు ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పరిపాలిత శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో భక్తులకు విక్రయానికి అందుబాటులో ఉంచినట్లు శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి , ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు సుశీలా దేవి, కార్య నిర్వహణ ధర్మకర్త సీ వి రామకృష్ణారావు వెల్లడించారు. టిటిడి పంచాంగాలు కావలసిన భక్తులు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించాలని పేర్కొన్నారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తలు కోరారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**కొనకనమిట్ల పెన్ పవర్ మార్చి 24**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ప్రసన్న రంగలక్ష్మి కోరారు.ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన కంది పంటకు,రబీ సీజన్లో సాగు చేసిన శనగ పంటలకు ప్రభుత్వం ద్వారా గిట్టుబాటు ధరలకు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని అన్నారు.కంది మద్దతు ధర క్వింటాకు రూ. 7550,శనగ క్వింటాకు రూ. 5650 ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు.కావున రైతులు మద్దతు ధరకు అమ్ముకోదలచిన వారు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాలలో రిజిస్టర్ చేయించుకొని మండలానికి కేటాయించిన విత్తనాలను అమ్ముకోవచ్చని తెలియచేసారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# కోనేరుసెంటరులో చలివేంద్రాన్ని ప్రారంభించిన -మంత్రి కొల్లు..!




**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 24:**
వేసవి దృష్ట్యా బాటసారుల దప్పిక తీర్చేందుకు కృష్ణా జిల్లా మచిలీపట్నం కోనేరుసెంటర్ లో నగర పాలక సంస్థ అధికారులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు

ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర ప్రారంభించడం జరిగింది. నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ బండి రామకృష్ణ, మున్సిపల్ కమిషనర్ బాపిరాజుతో కలిసి బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు.

# ఈనెల 28న అవనిగడ్డలో జాబ్ మేళా..

## డిస్ట్రిక్ట్ కలెక్టర్ మెజిస్ట్రేట్ డి.కె. బాలాజీ



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 24**
నైపుణ్యాల అభివృద్ధి మరియు శిక్షణ శాఖ ఆధ్వర్యంలో, జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ది.28.03.2025 శుక్రవారం నాడు అవనిగడ్డ లోని "ప్రభుత్వ డిగ్రీ కళాశాల" నందు "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు డిస్ట్రిక్ట్ కలెక్టర్ మెజిస్ట్రేట్ శ్రీ డి.కె. బాలాజీ, ఐఏఎస్ తెలియజేసారు. ఈ జాబ్ మేళాలో, ముత్తూట్ మనీ లిమిటెడ్, కెఎల్ గ్రూప్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని ఉపాధి అధికారి/డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డి. విక్టర్ బాబు, సంస్థ జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ పి.నరేష్ కుమార్ తెలిపారు. ఈ కంపెనీ లలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, డిగ్రీ మరియు పీజి పూర్తిచేసిన 19 నుండి 30 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎంపిక అయిన వారికి ఆసక్తికర వేతనముతో పాటు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, మార్చ్ 28న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా లింక్ నందు తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ అయ్యి, సదరు జాబ్ మేళాకు రెజ్యూమెలతో లేదా బయోడేటా ఫోరమ్ లతో పాటు ఆధార్, పాన్, సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని, మరిన్ని వివరాలకు 63006 18985, 79955 34572 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# పేకాట రాయుళ్ల పట్టివేత



**ఎడ్లపాడు, పెన్ పవర్, మార్చి 24:**
ఎడ్లపాడు మండల తుర్లపాడు గ్రామ పరిధిలో పొలాల్లో కోత ముక్క ఆట ఆడుతున్న సమాచారం మేరకు ఎడ్లపాడు ఎస్సై వి.బాలకృష్ణ తన సిబ్బంది తో రైడ్ చేయగా కోతముక్క ఆట ఆడుతున్న 11 మందిని పట్టుకోవడం జరిగింది. వారి దగ్గర నుంచి 28,200/-రూపాయలు నగదును స్వాధీనం చేసుకున్నారు.

# ఈనెల 31లోపు తప్పనిసరిగా ఈకేవైసి నమోదు చేయించుకోవాలి :తహసీల్దార్ విజయశ్రీ



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 24:**
ఎడ్లపాడు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఈకేవైసీ పెండింగ్లో ఉన్న రేషన్ కార్డ్ లోని కుటుంబ సభ్యులు ఈనెల 31లోపు తప్పనిసరిగా ఈకేవైసి నమోదు చేయించుకోవాలని లేకుంటే మరుసటి నెల రేషన్ కోల్పోతారని తహసీల్దార్ విజయశ్రీ అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆమె సోమవారం మాట్లాడుతూ మండలంలో 5344 మందికి ఈకేవైసీ పెండింగ్లో ఉందని, సంబంధిత రేషన్ డీలర్ల వద్ద ఈరేవైసీ నమోదు చేయించుకోవచ్చన్నారు. అనంతరం ఎంపీడీవో హేమలత దేవి మాట్లాడుతూ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హేమలతాదేవి, వీఆర్వోలు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకులు పొందాలంటే ఈ కేవైసీ తప్పనిసరి: తహశీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్




**పెన్ పవర్ కారంపూడి మార్చి 24**
కారంపూడి మండలంలో ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులు పొందాలంటే ఈ కేవైసీ తప్పనిసరి అని తహశీల్దార్ వెంకటేశ్వర్లు నాయక్ తెలిపారు. సోమవారం తాహసిల్దార్ కార్యాలయంలో అయన మాట్లాడుతూ మండలంలో ఈ కేవైసీ చేయించుకొని వారి లిస్టు విడుదల చేశారు. తమ సమీపంలోని రేషన్ డీలర్లను సంప్రదించి వీఎస్ డబుల్ ఎస్ యాప్ లో వేలిముద్ర వేసి ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. మార్చి 31 వరకే ఈ అవకాశం ఉందని, ప్రతి ఒక్క రేషన్ లబ్ధిదారులు వినియోగించుకోవాలని కోరారు.

# ప్రజల నుండి అందే అర్జీలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు ప్రత్యేక శ్రద్ధ వహించి సానుకూలంగా పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం,మార్చ24:**
సోమవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, డి ఆర్ ఓ కే చంద్రశేఖర రావు, కేఆర్ఆర్సి ఎస్డిసి శ్రీదేవిలతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదికః మీకోసం కార్యక్రమం నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ అర్జీదారుల సమస్యలను ఎంతో ఓపికగా ఆలకించి సంబంధిత అధికారులను పిలిపించి సకాలంలో పరిష్కరించాలని సూచించారు. ఇప్పటివరకు 19,839 అర్జీలు అందగా అందులో ఇంకనూ 2,235 అర్జీలు పెండింగ్లో ఉన్నాయని వాటన్నిటినీ కూడా సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చొరవ చూపాలన్నారు. జిల్లా అధికారులు కార్యాలయంలో పనిచేయుచున్న సిబ్బంది అందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉద్యోగుల ఆరోగ్య పథకం ( ఈహెచ్ ఎస్) లో పేర్లు నమోదు చేయించి కార్డులు పొందేలా కృషి చేయాలని అన్నారు. సమాజ సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐ ఆర్ సి ఎస్ )లో సభ్యులుగా చేరి ఇతరులను కూడా చేర్పించాలన్నారు. జిల్లా అధికారులు ఎవరైనా మీకోసం కార్యక్రమానికి రాలేక పోతున్నట్లయితే ముందుగా తన అనుమతి తప్పనిసరిగా పొందాలన్నారు. ఈ కార్యక్రమానికి హాజరుకాని అధికారులకు కారణాలు తెలపాలని షో కాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. మీకోసం సమావేశం మందిరంలో కొందరు అర్జీదారులు అనవసరంగా గొడవలు సృష్టిస్తున్న దృష్ట్యా వచ్చే సోమవారానికి సీసీ కెమెరాలతో పాటు ఆడియో ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిఆర్వో కు సూచించారు. కలెక్టరేట్లో మొత్తం 183 అర్జీలు అందాయి. అందులో కొన్నింటి వివరాలు ఇలా ఉన్నాయి. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) సభ్యులు కంచర్ల సుధాకర్,గంధం సైమన్ బాబు, జె.ప్రశాంతి, జ్జుట్టికి రత్న, కోట కిషోర్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదిక ప్రకారం 2011 జనాభా ప్రాతిపదికన ఏబీసీ గ్రూపులుగా చేస్తూ ప్రభుత్వానికి సమర్పించిన నివేదికలో మాదిగలకు సమన్యాయం జరగలేదని, ఎస్.సి. జనాభా కులాల వారీగా గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉప సంఘం మరోసారి క్షుణ్ణంగా కమిషన్ నివేదికను పరిశీలించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. గుడివాడ పట్టణ కాపురస్తులు బాపట్ల కుమారస్వామి మాట్లాడుతూ తన సొంత గ్రామం అయినా మచిలీపట్నం 7 వ డివిజన్, చిలకలపూడి యానాదుల వారి కాలనీ పక్కన ఆర్ఎస్ నంబర్ 414/5 లో తనకు 4501 చదరపు గజాలు ఖాళీల స్థలం ఉందని, ఆ స్థలంలో విద్యుత్ స్తంభాలు, కరెంటు



తీగలు మధ్యలో ఉండటం వలన గృహ నిర్మాణానికి అడ్డుగా ఉన్నాయని, ఆ విద్యుత్ స్తంభాలను తొలగించాలని గత రెండున్నర సంవత్సరాలుగా కోరుతున్నా తొలగించలేదని ఇప్పుడైనా తొలగించాలని కోరుతూ అర్జీ అందజేశారు. మండల కేంద్రమైన గూడూరుకు చెందిన జడ దావీదు రాజు మాట్లాడుతూ తుమ్మలపాలెం పంచాయతీలో కొత్త తుమ్ములపాలెం ఎస్.సి. కాలనీలో 120 కుటుంబాలు నివసిస్తున్నాయని, నీటి సమస్య ఎక్కువగా ఉందని, వాడుకోవడానికి, పశువులకు గాని ఒక చెరువు కూడా లేదని, తలకటూరు చెరువు నుండి తుమ్మలపాలెం పంచాయతీకి మంచినీరు సరఫరా అవుతుందని, ఎస్.సి. కాలనీ మీదుగా ఒక కిలోమీటర్ పైపులైన్ వెనుకకు రావాల్సి ఉండగా ఒక బిందె నీరు కూడా రావడం లేదని, ఈ సమస్యను గత మూడు నెలలుగా అధికారులకు దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదని ఇకనైనా తాగడానికి మంచినీరు ఇచ్చి సమస్యను పరిష్కరించాలని కోరుతూ అర్జీ అందజేశారు. మండవల్లి మండలం చింతపాడు గ్రామ కాపురస్తులు ఘంటసాల ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తాను వ్యవసాయ కూలీనని, గన్నవరం మండలం బుద్ధవరం గ్రామపంచాయతీలో రీ సర్వే నంబర్ 480/4 లో వుడా వారి ఫైల్ నెంబర్ సి 2/1024, ప్లాట్ నెంబర్ 107 దాఖలు ప్రకారం ఇంటి స్థలం కొనుగోలు చేశామని, 2014 నవంబర్ 8వ తేదీన ఈనాడు దినపత్రికలో మెయిన్ పేజీలో విమానాశ్రయ విస్తరణకు భూసేకరణ నిమిత్తం ప్రచురించబడిన నోటిఫికేషన్లో తన స్థలం కలదని, అయితే పట్టాదారు అనుభవదారుల్లో గొంది ఝాన్సీ లక్ష్మీదేవి అనే పేరు ఉన్నదని, ఆ పేరు స్థానంలో తన పేరు రాసి తన ప్లాటుకు ప్రభుత్వం వారు నుంచి నష్టపరిహారం అందేలా చూడాలని విజ్ఞప్తి చేస్తూ అర్జీ అందజేశారు. ఘంటసాల మండలం చిట్టూరు గ్రామ



కాపురస్తులు రెబ్బ శివరామ ప్రసాద్ మాట్లాడుతూ తనకు చిట్టూరు గ్రామంలో రి సర్వే నెంబరు 42/4, 42/6, 43/9 లో మొత్తం 1.52 ఎకరాలు భూమి కలదని పూర్వం నుండి పంటబోదు గుండా తాను పంట నీరు పెట్టుకొనుచున్నానని, మల్లిపెద్ది శివాజీ అనే అతను పంట బోదు పూడిక తీయనియకుండఅడ్డుకుంటున్నాడని దీంతో తన భూమికి పంట నీరు పెట్టుకోలేకపోతున్నట్లుతెలియజేస్తూ భూమికి పంట నీరు పెట్టుకొనుటకు ఇబ్బందులు కలగకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తూ అర్జీ అందజేశారు. గన్నవరం నియోజకవర్గం బాపులపాడు మండలం పిరికిడు వంతెన గ్రామానికి చెందిన విశాఖ రమాదేవి, పి లక్ష్మి, వి సత్యవతి, వి. సౌజన్య, తాడి కనక లక్ష్మి తదితరులు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా విజయ డ్వాక్రా గ్రూపులో సభ్యులుగా ఉన్నామని, తామందరము నిరక్షరాస్యులమని, గ్రూపు సెక్రటరీ తిరుమలశెట్టి నాగ రమ్య, ఆమె పద్మ లకు ప్రతినెల గ్రూపు సభ్యులు రుణం కంతులు బ్యాంకులో జమచేయుటకు తంచనుగా చెల్లిస్తున్నామని, వాళ్లు మాత్రం ఆ డబ్బు బ్యాంకులో జమ చేయలేదని, ఇలా 7 లక్షల రూపాయల వరకు మోసం చేశారని, తాము కూలీనాలీ చేసుకుని కష్టపడి జీవించే వాళ్ళమని, సంవత్సర కాలంగా వాయిదాలు వేస్తూ జాప్యం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తూ తమకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ అందజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నిర్వహించనున్న కలెక్టర్ల కాన్ఫరెన్స్ కు సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈఓ కన్నమనాయుడు, డి ఎస్ ఓ పార్వతి, డ్వామా,డిఆర్డిఏ పీడీలు శివప్రసాద్, హరిహరనాథ్, డిఎంహెచ్వో డాక్టర్ శర్మిష్ట, జిల్లా వ్యవసాయ అధికారి మనోహర్, పంచాయతీరాజ్ ఎస్.ఈ. రమణ రావు, ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి ఈఈ లు నటరాజు, లోకేష్, ఎల్ డి ఎం రవీంద్రారెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# అటవీ శాఖ అధికారులు తీరుతో సీఎం చంద్రబాబు ఆశయాలు ముందుకు సాగట్లేదు.

## అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్.

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 24,**
అటవీ శాఖ అధికారులు తీరుతో సీఎం చంద్రబాబు ఆశయాలు ముందుకు సాగట్లేదని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. సోమవారం అవనిగడ్డ మండలం పులిగడ్డలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కోడూరు మండలం పాలకాయతిప్ప బీచ్ వద్ద ఇటీవల నుంచి ప్రారంభించిన టోల్ వసూలుతో పర్యాటకుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతుందన్నారు. సాగర సంగమ తీరం పర్యాటక ఆధ్యాత్మిక ప్రాముఖ్యత కలిగి ఉన్నప్పటికీ అటవీ శాఖ అధికారులు సంగమ క్షేత్రంలో పవిత్ర స్నానాలకు అనుమతి ఇవ్వకపోవడంతో భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయన్నారు. గతంలోనూ తాను సాగర సంగమ తీరానికి రోడ్డు నిర్మాణం చేపట్టి రెండు భవనాలు కూడా నిర్మించినట్లు తెలిపారు. ఆనాడు అటవీ శాఖ తీరుతో అభివృద్ధి నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో నిర్మించిన రెండు భవనాలు ఇప్పుడు ఎలా ఉన్నాయో కనీసం అటవీ శాఖ అధికారులు కనీసం పట్టించుకుంటున్నారా అని ప్రశ్నించారు. గత కృష్ణా పుష్కరాలు సమయంలో సాగర సంగమ తీరంలో ఏర్పాటు చేసిన కృష్ణమ్మ విగ్రహం ఇటీవల పడిపోయి బుసక మట్టిలో కూరుకుపోయినప్పటికీ కనీసం అటవీ శాఖ అధికారులు పట్టించుకోకపోగా, కృష్ణమ్మ విగ్రహం వెలికి తీసేందుకు ప్రయత్నించిన



స్థానిక అధికారులను కూడా అడ్డుకునేందుకు ప్రయత్నం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ శాఖ అధికారుల తీరుతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పర్యాటకులు భక్తులకు ఎదురవుతున్న అసౌకర్యం, అభివృద్ధికి కలుగుతున్న విఘాతం, టోల్ వసూలుతో నెలకొన్న పరిస్థితి, అధికారుల నిర్లక్ష్యంతో వృథాగా పడి ఉన్న భవనాల దుస్థితి గురించి తాను ఇటీవల రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తెలిపారు.

# ప్రతి మహిళను లక్షాధికారిణి చేయడమే ప్రభుత్వ లక్ష్యం.. ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 24:**
కర్లపాలెం మండలం స్థానిక పంచాయతీ ఆఫీస్ నందు జరిగిన గ్రామసభలో స్థానిక బాపట్ల శాసనసభ్యులు నరేంద్ర వర్మ చేతుల మీదుగా (పీఎం అజయ్,) ప్రధానమంత్రి అనుచిత జాతి అభ్యుదయ యోజన పథకం ద్వారా 5 లక్షల రూపాయల జీవనోపాది సబ్సిడీ రుణాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం గురించి వారు మాట్లాడుతూ ఏపీ షెడ్యూల్ కాస్ట్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (%జుఆఖ్పుఫ్పు%) ప్రధానమంత్రి అనుచిత జాతి అభ్యుదయ యోజన (%ఆఖజుఅజుఖ%) పథకం ప్రభుత్వ అమలు చేస్తున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా వెనుకబడిన మహిళా సంఘాల్లోని ఎస్సీ కుటుంబాలకు జీవనోపాధిని మెరుగుపరిచి కుటుంబఆదాయం నెలకు 10,000 మించే విధంగా ప్రోత్స హించి ప్రతి మహిళా లక్షాధికారిని చేయడమే ప్రధాన లక్ష్యంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాన ధ్యేయమని ఈ పథకం 50% సబ్సిడీ ద్వారా చిల్లర కొట్టు నిమిత్తం లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుంది ఇందులో 50000 ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ 40,000 రాష్ట్రీయ పేదరిక నిర్మూలన సంస్థ నుండి ఉన్నతి నుండి రుణం గాను 10000 లబ్దిదారినిమార్జిన్ మనీ ద్వారా ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని వివరించారు. వీరిని రుణంతో సరిపెట్టుకోకుండా వీరు తయారు చేసిన వస్తువులను ఓఎన్డిసి యాప్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా అమ్ముకునే విధంగా ప్రభుత్వం మల్టీ మిలియన్ కంపెనీలతో మహిళా దినోత్సవం రోజు అగ్రిమెంట్ చేసుకుందని ప్రతి మహిళను పారిశ్రామికముగా వ్యాపార రంగాల్లో ముందుండే విధంగా చూడటమే లక్ష్యంగా అనేక శిక్షణలు రుణ వసతులు కల్పిస్తుందని ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాల నుండి పుచ్చుకొని లక్షాధికారికావాలనే ప్రభుత్వకల నిజం చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో. జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి,కర్లపాలెం మండల అధ్యక్షులు ఏపూరి భూపతిరావు, గ్రామ సర్పంచ్ నక్కా లలితకుమారి,ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష, పార్లమెంటు బూత్ నెంబర్ నక్కల వెంకటస్వామి రామరాజు, చిలక సురేంద్ర గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ బాజీ ఏ .పి.ఎం శ్రీనివాసరెడ్డి సీసీలు శివ కోటేశ్వరావు రాఘవ వివో ఎల్ శాలిని శ్రీలక్ష్మి మేరికముల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# పెడన పట్టణ ఆర్యవైశ్య సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఆప్స్ వ్యవస్థాపకులు డా. కొల్లూరి చిన్న






**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, మచిలీపట్నం,మార్చి 24:**
పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి క్షేత్రము ముందు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు డా. కొల్లూరి చిన్నా సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డా. కొల్లూరి మాట్లాడుతూ వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి ప్రతిరోజు ఉదయం 11 గంటల నుండి ప్రారంభమవుతుందని ఈరోజు మజ్జిగ దాతలు తుమ్మలపల్లి వంశీ వర్ధన్ ప్రేమాన్విత దంపతులని తెలియజేశారు. మరి కొంతమంది దాతల సహకారంతో గత తొమ్మిది సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామన్నారు. వర్షాలు పడే వరకు నిర్వహించే మజ్జిగ పంపిణీ కార్యక్రమానికి లక్ష రూపాయలు వరకు ఖర్చు అవుతుందని తెలియజేస్తూ ఈ మజ్జిగ పంపిణీ కార్యక్రమం విజయవంతం అవ్వడానికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు డా. కొల్లూరి. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి కే టీ మురళీకృష్ణ ఉపాధ్యక్షులు కొల్లిపర నరసింహారావు కార్యవర్గ సభ్యులు మాతా సాయి సభ్యులు జల్లూరి రంగారావు ఉదయగిరి గోపాల్ కొల్లూరి భాస్కర్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు అధ్యక్షురాలు కొమ్మూరి విజయదుర్గ సభ్యులు బొలిశెట్టి విమల సమయమంత్రి యామిని శ్రీ వాసవి మహిళా మండలి సభ్యురాలు కొమ్మూరి సారిక కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం 11 సూత్రాల కమిటీ వైస్ చైర్మన్ జల్లూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భూ ఆక్రమణలపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేసిన కౌన్సిలర్

**చీరాల,పెన్ పవర్,మార్చ్ 24**




చీరాల పట్టణంలోని 31, 32,33వ వార్డులలో ప్రభుత్వ భూములు ఆక్రమణలక గుర య్యాయని 31వ వార్డు కౌన్సిలర్ సత్యానందం సోమవారం చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండ య్యకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయనకు వినతి పత్రం అందించారు. ఆక్రమణలకు గురైన భూములను స్వాధీన పరుచుకుని, వార్డులలో అర్హులైన పేదలకు ఇళ్ల పట్టాలు ఇప్పించాలని కోరారు.



# దివిసీమలో పంట కాలువలకు మోక్షం

**ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృషితో ఎస్.డీ.ఎం.ఎఫ్ నిధులు మంజూరు.**

**రూ.39.90 లక్షలతో 16 పంట కాలువల పూడికతీత.**



**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 24:**
రాబోయే ఖరీఫ్ సీజనుకు సమర్ధవంతమైన సాగునీటి వ్యవస్థ అందించేందుకు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కృషి చేస్తున్నారు. అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాల్లోని 16 పంట కాలువల పూడికతీత పనులకు స్టేట్ డిజాస్టర్ మిటిగేషన్ ఫండ్ నిధులు రూ.39.90 లక్షలు మంజూరు చేయించారు. ఈ నిధులతో సౌత్ ఛానల్ నెంబర్ 1, 2 పంట కాలువలు, సిద్ధయ్య కోడు ఛానల్, సౌత్ ఛానల్ 6,7 నెంబర్ల కాలువలు, ఏటిమొగ బ్రాంచ్, పెద్దకమ్మవారిపాలెం బ్రాంచ్, మందపాకల 1,2,3,4,5 నెంబర్ల పంట కాలువలు, సెంట్రల్ ఛానల్ డైరెక్ట్, సొర్లగొంది బ్రాంచ్, దీనదయాళపురం బ్రాంచ్, దిండి బ్రాంచ్ పంట కాలువల పూడికతీత పనులు నిర్వహిస్తున్నారు. ఇరిగేషన్ శాఖ డీఈఈ పులిగడ్డ వెంకటేశ్వరరావు, ఏఈఈ పొన్నూరు రవితేజ పర్యవేక్షణలో పనులు వేగవంతం చేశారు. ఈ పనులను బుధవారం అవనిగడ్డ మండలం అశ్వారావుపాలెంలో నీటి సంఘం అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు రేపల్లె వెంకటేశ్వరరావు, రైతులు పరిశీలించారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# ఉగాది రోజున లబ్ధిదారుల చేతికి తాళాలు

## రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర..!





**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్, మచిలీపట్నం, మార్చి 24:**
మచిలీపట్నం నగర పరిధిలోని 432 మంది టిడ్కో గృహాల లబ్ధిదారులకు ఉగాది రోజున వారి చేతికి తాళాలు అందిస్తామని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.సోమవారం మధ్యాహ్నం మంత్రి నగర పరిధిలోని గోసంఘంలోని టిడ్కో గృహ సముదాయాలను సందర్శించారు. గోసంఘం టిడ్కో గృహ సముదాయాల వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ 2014-19 టిడిపి ప్రభుత్వం హయాంలో ఇల్లు లేని ప్రతి ఒక్క పేదవాడికి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో తీవ్రమైన కృషిచేసి జిల్లాలో టిడ్కో గృహాలను నిర్మించామన్నారు. ఈ నిర్మాణంలో ఎక్కడా కూడా ఇటుకరాయి వాడకుండా నిర్మాణం మొత్తం కేవలం కాంక్రీట్ పోతతోనే అదునాతన సాంకేతిక పరిజ్ఞానంతో, పటిష్టమైన పునాదితో నిర్మించామని తెలిపారు.2019లో మచిలీపట్నం కార్పొరేషన్ పరిధిలో దాదాపు 6,400 గృహాల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి అనుమతులు పొందామని, అయితే ఆనాడు 4,176 గృహాలకు పునాదులు వేసినప్పటికీ కొన్ని సమస్యల వల్ల 2,304 గృహాలను పూర్తి చేయగలిగామని, త్వరలో మిగిలిన వాటిని కూడా పూర్తిచేసి అర్హులైన వారికి అందిస్తామన్నారు.గోసంఘం టిడ్కో గృహ సముదాయాలలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ, ఇతర మౌలిక వసతులను కల్పించామని, త్వరలో ఇక్కడ అంగన్వాడి కేంద్రం, పట్టణ ప్రాథమిక కేంద్రం, షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇల్లు నిమిత్తం నగదు చెల్లించిన లబ్ధిదారులకు ఇల్లు పొందకపోయి ఉంటే వారందరికీ తిరిగి డబ్బులు చెల్లించే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి డబ్బులు చెల్లింపునకు చర్యలు తీసుకుంటామన్నారు.అదేవిధంగా జిల్లాలోని క్రీడాకారులందరికీ ఉపయోగపడే విధంగా అథ్లెటిక్ ట్రాక్, స్విమ్మింగ్ పూల్, ఇతర క్రీడల కోర్టుల్ల నిర్మాణానికి పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో సుమారు రూ.50 కోట్ల వ్యయంతో మల్టీ పర్పస్ స్టేడియం నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు.గ్రహసముదాయాల వద్ద మొక్కలను నాటి కాలనీలో పచ్చదనానికి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కు మంత్రి ఈ సందర్భంగా సూచించారు. అదేవిధంగా కాలనీలోని ప్రజలు సైతం సొసైటీలుగా ఏర్పడి కాలనీ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిడ్కో గృహాల ప్రాజెక్ట్ ఆఫీసర్ బి చిన్నోడు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి గోపిచంద్, కూటమి నాయకులు బండి రామకృష్ణ, రామారావు, సుబ్రహ్మణ్యం, నగర మున్సిపల్ కమిషనర్ బాపిరాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు సాయం చేయడానికే రంజాన్‌తోఫా అందిస్తున్న నిజామ్

**రంజాన్ మాసంలో పేదలు పస్తులు ఉండకుండా ప్రణాళిక**

**5000మందికి పైగా ఇఫ్తార్ విందు భోజనం ఏర్పాటు -నిజామ్ ఆధ్వర్యంలో1300మందికి తోఫా పంపిణీ**







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల మార్చి 24:**
టీడీపీ పార్టీ కి ఛందోలు గ్రామంలో నిజామ్ వెన్నుముక అంటూ నాయకుల అభినందన అవునండి మీరు చూసింది చదివింది నిజమే!!! ఆదివారం రాత్రి ఛందోలు గ్రామంలో ఒక తిరణాల వాతావరణం నెలకొంది. వేలాది మంది ప్రజలతో రోడ్డు లుకిక్కిరిసి పోయాయి. దీనికి ప్రధాన కారణం రంజాన్ పండుగ సందర్భంగా నిజామ్ చేసిన సేవలే. ఈయన గతంలో ఎవరికీ తెలియదు. కానీ తన ఎదుగుదల కోసం పద్ధతిగా సంపాదించి పేదలకు తాను సాయం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఎంత సంపాదించిన ఆయన మదిలో ఏదో తెలియని లోటు. అదే ప్రజా సేవతో పుట్టిన గ్రామానికి, నమ్మిన స్నేహితులకు, ప్రజలకు ఏదో సేవ చేయాలి అనే తపన .ఈ ఆలోచన ఆయన్ను ఛందోలు గ్రామం పై దృష్టి సారించే విధంగా చేసాయి. దీనిలో భాగంగా అనుకున్నదే తడవుగా తాను ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి మొదట పేదలకు, అన్న అన్న వారికి సాయం చేయటం ప్రారంభించారు. అప్పటి నుండి అనతి కాలం లోనే ఛందోలు గ్రామం పేరు వినగానే నిజామ్ అడ్డా అనేది ప్రతి ఒక్కరి మదిలో నాటుకుపోయింది అంటే అతిశయోక్తి కాదు.అప్పటి నుండి ఆపద అన్న వారికి ఆపద్బాంధవుని లాగా తోడుంటు ప్రజల మనిషి గా పేరు గడించారు. తన గ్రామంలో నిరుపేదల నిఘా(పెళ్లి) కోసం తన వంతు ఆర్ధిక సాయం అందిస్తూ పేదల కళ్ళలో ఆనందాన్ని నింపారు.ఎవరికైనా కష్టం అంటే నిజాం తలుపు తట్టే విధంగా ప్రజలు ఆయన పై నమ్మకం పెంచుకున్నారు. తన తండ్రి ఆశయాలు తాను పుణికి పుచ్చుకొని విద్యా దాత గా కూడా పేద విద్యార్ధులకు సాయం చేస్తున్నారు. ఈ క్రమంలోనే రంజాన్ సందర్భంగా గత నాలుగు సంవత్సరాలు గా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి కడుపు నిండా అన్నం పెడుతున్నారు నిజాం. ఇప్పటి రంజాన్ మాసం లో ఆదివారం రాత్రి సుమారు5000మందికి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరి మన్ననలు పొందారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ శాసన సభ్యులు వేగేసిన నరేంద్ర వర్మ, చీరాల శాసన సభ్యులు కొండయ్య, రైతు సంఘ అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి,బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు సాంబిరెడ్డి, జన సేన సమన్వయ కర్త నామన శివన్నారాయన,మాజీ కళ్లు గీత కార్మిక శాఖ చైర్మన్ జయ ప్రకాష్, రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొని నిజామ్ సేవలు కొనియాడారు. ప్రతి ఒక్కరూ డబ్బు సంపాదిస్తారు కానీ పేదలకు ఖర్చుచేసే వారు చాలా అరుదుగా ఉంటారు అని ప్రసంశలు కురిపించారు. పిట్టలవాని పాలెం మండల టీడీపీ నాయకులు , సాంబరాజు,వెంకట పతి రాజు,పార్లమెంటరీ మైనారిటీ అధ్యక్షుడు ఖాసీం,ఛందోలు గ్రామ మైనారిటీ అధ్యక్షుడు మీరా, తదితరులు నిజాం సేవలు మరువలేనివి కితాబు ఇచ్చి ప్రశంసల వర్షం కురిపించారు. బాపట్ల టీడీపీ అభ్యర్థి వేగేసిన మాట్లాడుతు రంజాన్ మాసం లో ఎవరు పస్తులు ఉండకూడదు అనే ఉద్దేశ్యం తో సుమారు1300మందికి తోఫా అందించటం హర్షించదగ్గ విషయం అన్నారు. పిట్టలవాని పాలెం మండలంలో తమ పార్టీ కి క్రియా శీల నాయకుల్లో నిజాం ఒకరు అన్నారు. ఛందోలు రాజకీయం లో అతి చిన్న వయసు లోనే అందరిని కలుపుకొని వెళ్లే మంచి మనసు నిజాం సొంతం అన్నారు. అందరి నాయకులతో దగ్గర గా ఉంటూ పార్టీ కోసం కష్ట పడటం తన గెలుపుకు నిజాం చేసిన కృషి తనకు అదృష్టమని వేగేసిన నరేంద్ర అభివర్ణించారు.చీరాల శాసన సభ్యులు కొండయ్య మాట్లాడుతూ యువత రాజకీయాల్లో కి రావాలి అనేది చంద్రబాబు ఆలోచన అన్నారు. ఆయన ఆలోచనకు తగ్గట్టు నిజాం ప్రణాళిక చాలా బాగుంది అన్నారు.నిజాం టీడీపీ కి చేసే సేవలు తమ పార్టీ అధినేత దృష్టిలో ఉండే విధంగా కృషి చేస్తాను అన్నారు. భవిష్యత్ టీడీపీ నాయకునిగా నిజామ్ కు అవకాశం ఉంటుంది అని ఆశా భావం వ్యక్తం చేశారు. అనంతరం పేదలకు తోఫా వేగేసిన నరేంద్రవర్మ,కొండయ్య, మర్రెడ్డి శ్రీనివాస రెడ్డి నిజామ్, అరఫత్, మీరా, జయప్రకాష్, తదితర నాయకుల చేతుల మీదుగా అందించారు.

# అట్టడుగు వర్గాల ఆర్థిక పరిపుష్టికోసమే కూటమిప్రభుత్వం పీ-4 విధానానికి శ్రీకారం చుట్టింది

*సంపాదనాపరులైన ధనికులు, విద్యావంతులు, పారిశ్రామికవేత్తలు పీ-4లో భాగస్వాములై పేద, మధ్యతరగతి వర్గాలకు విద్య, వైద్యం, ఉపాధి పరంగా చేయూత అందించాలి : పుల్లారావు*



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, మార్చి 24:**
చిలకలూరిపేట:ప్రభుత్వం ఉగాదినాడు ప్రారంభించబోయే పీ-4 విధానంతో పేదల జీవితాలు ఆర్థికంగా బాగుపడతాయని, అట్టడుగు వర్గాల ఆర్థిక పరిపుష్టికోసమే చంద్రబాబు దేశంలో ఎక్కడా లేని నూతన విధానాన్ని రాష్ట్రంలో ప్రారంభించబోతున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన పట్టణంలోని 36, 37 వార్డుల్లో అధికారులు, కౌన్సిలర్లు ఏర్పాటు చేసిన పీ-4 విధివిధానాలకు సంబంధించిన వార్డుసభల నిర్వహణలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి అక్కడ జరుగుతున్న పీ-4 లబ్ధిదారుల కుటుంబాల ఎంపికను స్వయంగా పరిశీలించి, సభను ఉద్దేశించి మాట్లాడారు. పేదరికం లేని సమాజం కోసం చంద్రబాబు ఏవిధంగా తపనపడుతున్నారో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని, మంచిమనసుంటే మార్గం ఉంటుందని ప్రత్తిపాటి సూచించారు. పూర్ టూ రిచ్ విధానం అంటే పేదల్ని ధనికుల్ని చేయడమేనని, దానికోసం ఆర్థికంగా స్థితిమంతులైన వారు పేదవర్గాలకు అవసరమైన విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు తమవంతు సహాయ సహాకారాలు అందించాలని పుల్లారావు కోరారు. ప్రతి కౌన్సిలర్ తమ తమ వార్డుల్లోని పేద కుటుంబాల పూర్తిసమాచారం సేకరించాలని, ఆ వివరాలను.. ఆయా కుటుంబాల స్థితిగతులను అదేవార్డుల్లో ఉండే ధనికులు, పారిశ్రామికవేత్తలు, సామాజిక బాధ్యత ఉన్నవారికి తెలియచేసి, వారి సహాయసహాకారాలు పేద కుటుంబాలకు అందేలా చూడాలని పుల్లారావు సూచించారు. గ్రామ, వార్డు స్థాయి నుంచే ఈ చేయూత ప్రక్రియ ఒక పద్ధతి ప్రకారం జరగాలన్నారు. సంపాదనాపరులైన పారిశ్రామికవేత్తలు, విద్యావంతులు, ధనికులు సామాజిక సేవలో భాగస్వాములు కావాలని, కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్ బిలిటీని బాధ్యతగా భావించి, రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకోవాలని ప్రత్తిపాటి కోరారు. సమర్థవంతమైన ప్రభుత్వం అధికారంలో ఉన్నందున రాష్ట్ర భవిష్యత్ గురించి ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, జనసేన ఇన్చార్జి తోట రాజా రమేష్, వైస్ చైర్మన్ గోల్డ్ శ్రీను, టీడీపీ నాయకులు షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పఠాన్ సమాధ్ ఖాన్, మద్దుమలా రవి, కౌన్సిలర్ లు, మున్సిపల్ అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోసాని తర్వాత విడదల రజనీ...?

**గుంటూరు, మార్చి 24, పెన్ పవర్:** మాజీ మంత్రి విడదల రజనీపై ఏసీబీ కేసు నమోదయింది. ఆమెను త్వరలోనే అరెస్ట్ చేసే అవకాశాలున్నాయని తెలిసింది. ఏసీబీ కేసులో విడదల రజనీతో పాటు మరికొందరిపై కూడా కేసులు నమోదయ్యాయి. విజిలెన్స్ అధికారులను పంపించి బెదిరించి యడ్లపాడులోని స్టోన్ క్రషర్ నుంచి 2.20 కోట్ల రూపాయలు విడదల రజనీ బ్యాచ్ వసూలు చేసిందని ఏసీబీ ఆరోపిస్తుంది. రజనీతో పాటు ఐపీఎస్ అధికారి పల్లె జాషువాతా? పాటు మరికొందరిపైన కూడా కేసులు నమోదు చేశారు. అనేక సెక్షన్లకింద నమోదయిన ఈకేసుల్లో ఏ2 నిందితురాలిగా విడదల రజనీ ఉన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఇచ్చిననివేదిక ను ఆధారంగా చేసుకుని కేసు నమోదయింది. ఎక్కేడి ఎప్పుడంటే? 2.20 కోట్లు తీసుకుని... 2020లో ఈ ఘటన జరిగిందని అధికారులు చెబుతున్నారు. స్టోన్ క్రషర్ ను క్లోజ్ చేయకుండా ఉండాలంటే తమకు 2.20 కోట్ల రూపాయలు చెల్లించాలని బెదిరించడంతో దాని యజమానులు చలపతిరావు, నంబూరి శ్రీనివాసరావులు రజనీని కలిసి చర్చించారు. తర్వాత రజనీ అనుచరులకు ఆ డబ్బులు చెల్లించినట్లు ఆధారాలున్నాయని ఏసీబీ అధికారులు తెలిపారు. డబ్బులు ఇవ్వడం ఆలస్యమయిందని భావించి, ఆగ్రహించి రజనీ విజిలెన్స్ అధికారుల చేత స్టోన్ క్రషర్ పై దాడులు కూడా నిర్వహించి దాని యజమానులను భయభ్రాంతులకు గురి చేసినట్లు కూడా ఫిర్యాదు అందింది. ఎవరి అనుమతి లేకుండానే విచారణ చేసిన అప్పటి ఐపీఎస్ అధికారి పల్లె జాషువాను కూడా ఈకేసులో నిందితులుగా చేర్చారు.స్టోన్ క్రషర్ యజమానిని బెదిరించి యాభై కోట్ల రూపాయలు జరిమానా చెల్లించాల్సి ఉంటుందని, నిబంధనలకు విరుద్ధంగా స్టోన్ క్రషర్ ను నిర్వహిస్తున్నారని విజిలెన్స్ అధికారుల బెదిరింపులకు దిగారన్నఆరోపణలున్నాయి. దీంతో భయపడిన స్టోన్ క్రషర్ యజమానులు రజనీని కలిసి తమకు జరిమానా పడకుండా సాయంచేయాలని కోరగా, అందుకు ప్రతిగా 2.20 కోట్ల రూపాయలు తీసుకున్నారన్న ఆరోపణలపై ఇప్పుడు ఏసీబీ కేసు నమోదు చేసింది. విడుదల రజనీతో పాటు అప్పటి గుంటూరు ఆర్వీఈవో, ఐపీఎస్ అధికారి పల్లె జాషువాతో పాటు మరికొందరిపై ఏసీబీ కేసు నమోదు చేసింది. ఆరోపణలు రాగా తొలుత విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు ఫిర్యాదు అందింది. దీంతో ఆ విభాగానికి చెందిన డైరెక్టర్ జనరల్ హరీష్‌కుమార్ గుప్తా విచారణకు ఆదేశించారు. విచారణ పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక అందించారు. ఆ నివేదిక సిఫార్స్ మేరకు ప్రభుత్వం ఏసీబీ విచారణకు ఆదేశించింది. ఈ క్రమంలోనే ఏసీబీ అధికారులు ఇందుకు సంబంధించి ప్రాథమిక దర్యాప్తు పూర్తి చేశారు.లంచం తీసుకోవడం, అనుచిత లబ్ధి కలిగించడం, నేరపూరిత కుట్ర, బెదిరింపు తదితర అభియోగాలపై అవినీతి నిరోధక చట్టంలోని 7, 7ఏ, ఐపీసీలోని 384, 120బీ సెక్షన్ల మీద కేసు పెట్టినట్లు తెలుస్తోంది. ఇందులో ఏ1గా విడదల రజిని, ఏ2గా ఐపీఎస్ అధికారి పల్లె జాషువా, ఏ3గా విడదల రజిని మరిది అయిన విడదల గోపి, ఏ4గా రజిని పీఏ దొడ్డ రామకృష్ణలను నిందితులుగా చేర్చింది. బెదిరింపులు, అక్రమ వసూళ్ల పై తొలుత విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్స్ కు ఫిర్యాదు అందగా.. ఆ విభాగం డైరెక్టర్ జనరల్ హరీష్‌కుమార్ గుప్తా విచారణ జరిపించి, ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. ఏసీబీ డైరెక్టర్ జనరల్ అతుల్ సింగ్ ప్రాథమిక దర్యాప్తు చేశారు. ఆధారాలు లభించడంతో కేసు నమోదు చేశారు.కేసు విషయానికి వస్తే.. '2020 సెప్టెంబరు 4న పల్నాడు జిల్లా యడ్లపాడు మండలం విశ్వనాథుని కండ్రిక గ్రామంలోని శ్రీ లక్ష్మి బాలాజీ స్టోన్ క్రషర్ కండ్రికను అప్పటి చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజిని పీఏ దొడ్డ రామకృష్ణ సందర్శించారు. స్టోన్‌క్రషర్‌పై దాడులు చేయకుండా, స్టోన్ క్రషర్ ను మూయించకుండా ఉండాలంటే రజినిని కలవాలని ఆదేశించారు. దీంతో దాని యజమానులు నల్లపనేని చలపతిరావు, నంబూరి శ్రీనివాసరావు రజిని ఆఫీసుకు వెళ్లి కలిశారు. వ్యాపారం సజావుగా జరగాలంటే అడిగినంత డబ్బులివ్వాల్సిందేనని, మిగతా విషయాలన్నీ తన పీఏ రామకృష్ణతో మాట్లాడాలని రజిని వారికి హుకుం జారీ చేశారు. వారిద్దరూ రామకృష్ణను కలవగా ఆయన రూ.5కోట్లు డిమాండ్ చేశారు. ఆ తర్వాత వారం రోజులకే సెప్టెంబర్ 10న అప్పటి గుంటూరు రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి (ఆర్‌వీఈవో)గా ఉన్న ఐపీఎస్ అధికారి పల్లె జాషువా తన బృందంతో శ్రీ లక్ష్మీబాలాజీ స్టోన్‌క్రషర్‌లో తనిఖీలకు వెళ్లారు. ఆ స్టోన్ క్రషర్‌పై ఎవరూ ఫిర్యాదు చేయకుండానే హడావుడి చేశారు. అప్పటి విజిలెన్స్ డీజీ అనుమతి కూడా తీసుకోలేదు. విజిలెన్స్ మెయిన్ ఆఫీసుకు ఈ తనిఖీల గురించి సమాచారమే ఇవ్వలేదు. విచారణలో వెల్లడైన అంశాలతో నివేదిక రెడీ చేశారు.జాషువా ఆదేశాలతోనే తామంతా తనిఖీల్లో పాల్గొన్నామని మిగతా అధికారులను ఏసీబీకి తెలిపారు. ఎఫ్ఐఆర్ లో కూడా విడదల రజనీ ప్రమేయం ఉన్నట్లు పేర్కొన్నారు. దీంతో విడదల రజనీ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లే కనపడుతుంది. పోసాని బెయిల్ పై బయటకు రావడంతో తర్వాత ఇక జైలుకు వెళ్లేది విడదల రజనీ అంటూ సోషల్ మీడియాలో పోస్టింగ్ లు కనపడుతున్నాయి.



**భయపడను...లొంగను**

తనపై నమోదయిన కేసులపై మాజీ మంత్రి విడదల రజనీ స్పందించారు. తనపై అక్రమ కేసులు బనాయించారని అన్నారు. బీసీ మహిళ రాజకీయంగా ఎదిగితే కూటమి ప్రభుత్వం తట్టుకోలేకపోతుందన్నారు. తనపై నమోదయిన కేసులన్నీ అక్రమ కేసులేనని, రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగంగానే కేసులు నమోదు చేశారని విడదల రజని అన్నారు. అక్రమ కేసులకు తాను భయపడనని, న్యాయపోరాటం చేస్తానని విడదల రజనీ తెలిపారు. ఆధారాలు లేకుండా తనపై కేసులు నమోదు చేశారంటూ విడదల రజనీ ధ్వజమెత్తారు. కేసులకు భయపడి తాను రాజకీయంగా లొంగిపోనని తెలిపారు. తాను వైసీపీలోనే ఉంటూ పోరాటం సాగిస్తానని విడదల రజనీ స్పష్టం చేశారు. తప్పు చేయనప్పుడు ఎవరికీ భయపడాల్సిన పనిలేదని విడదల రజనీ అన్నారు.


# జగన్ దారి ఎటూ...

**కాకినాడ, మార్చి 24, పెన్ పవర్:** వైఎస్ జగన్ రాజకీయంగా గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఏపీలో తన పార్టీ పరిస్థితి మాత్రమే కాదు. జాతీయ స్థాయిలో ఎలాంటి రాజకీయ నిర్ణయాలు తీసుకోవాలన్న దానిపై ఆయనకు స్పష్టత లేకుండా పోయింది. ఓ వైపు ఎన్డీఏ కూటమి కాదనేసింది. ఇండియా కూటమి రమ్మంటోంది. కానీ ?యన మాత్రం ధైర్యం చేయలేకపోతున్నారు.దక్షిణాదికి నియోజకవర్గాల పునర్విభజన విషయంలో అన్యాయం జరుగుతోందన్న వాదనతో నిర్వహించిన సమావేశానికి డీఎంకే నుంచి ప్రతినిధులు వచ్చి జగన్ ను కలిశారు. అప్పట్లో వారికి వస్తామా లేదా అన్న సమాచారం ఏమీ చెప్పలేదు. చివరికి వెళ్లలేదు. అయితే సన్నిహిత పార్టీగా గుర్తింపు ఉన్న బీఆర్ఎస్ పార్టీ కూడా ఈ సమావేశంలో పాల్గొంది. కేటీఆర్ హాజరయ్యారు. కానీ జగన్ మాత్రం వెళ్లలేదు. స్టాలిన్ తో జగన్ కు మంచి సంబంధాలు ఉన్నాయి. 2019లో జగన్ ప్రమాణ స్వీకారానికి వచ్చిన ఇద్దరు ముఖ్యమంత్రుల్లో ఒకరు . అయినా స్టాలిన్ పిలుపునకు జగన్ స్పందించలేదు. కొద్ది నెలల కిందట జగన్మోహన్ రెడ్డి ఢిల్లీలో ధర్నా చేస్తే .. ఆయనకు మద్దతు ఇవ్వడానికి ఇండియా కూటమిలోని పార్టీల నేతలందరూ వచ్చారు. టీడీపీపై విమర్శలు చేశారు. కానీ జగన్ మాత్రం ఇండియా కూటమికి ఏ విషయంలోనూ మద్దతు ప్రకటించడానికి ధైర్యం చేయలేకపోతున్నారు. గతంలో పార్లమెంట్ లో ఏ విషయంలోనూ కాంగ్రెస్ కూటమిని సమర్థించలేదు సరి కదా ఇప్పుడు స్టాలిన్‌తో భేటీకి కూడా దూరంగా ఉన్నారు. దక్షిణాదికి అన్యాయం జరుగుతుందా లేదా అన్న అభిప్రాయాన్ని చెప్పడానికి కూడా భయపడుతున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఢిల్లీలో స్టాలిన్ సమావేశం జరుగుతున్న సమయంలో జగన్ ప్రధానికి ఓ లేఖ రాశారని వైసీపీ వర్గాలు మీడియాకు సమాచారం ఇచ్చాయి. వచ్చే ఏడాది (2026) జరగబోయే డీలిమిటేషన్ ప్రక్రియలో ఆయా రాష్ట్రాల సీట్ల విషయంలో అన్యాయం జరగకుండా చూడాలి. ప్రస్తుతం ఉన్న జనాభా లెక్కల ప్రకారం డీలిమినేషన్ చేస్తే దక్షిణాది రాష్ట్రాల భాగస్వామ్యం కచ్చితంగా తగ్గుతుంది. అందుకే జనాభా లెక్కల ప్రకారం ఈ డీలిమిటేషన్ లేకుండా చూడండి అని లేఖలో మోదీని కోరారు. సమావేశానికి వెళ్లకుండా.. బీజేపీని సంతృప్తి పరిచిన ఆయన మోదీకి లేఖ రాసి.. ఆ సమాచారాన్ని స్టాలిన్ కు పంపి.. వారినీ సంతృప్తి పరిచే ప్రయత్నం చేశారు. జగన్ తమ వైపే ఉన్నారని కనిమొళి కూడా ప్రకటించారు. అయితే రాజకీయాల్లో ఇలా రెండు పడవలపై చేసే ప్రయాణం మనకకే దారి తీస్తుందన్న అభిప్రాయాలు ఉన్నాయి. జగన్ ఏదో ఓ కూటమి వైపు మొగ్గితే మంచిదని అంటున్నారు. ఎన్డీఏతో కలిసే అవకాశాలే ఉండనప్పుడు బీజేపీ చల్లని చూపుల కోసం ప్రయత్నించడం రాజకీయంగా నష్టం జరుగుతుందని అంటున్నారు.



# రుషికొండ బీచ్‌కు 'బ్లూ ఫ్లాగ్' గుర్తింపు

**విశాఖపట్టణం, మార్చి 24, పెన్ పవర్:** రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ గుర్తింపును పునరుద్ధరించారు. ఇటీవల విధించిన తాత్కాలిక ఉపసంహరణ ఆదేశాలను ఎత్తివేస్తున్నట్లు.. బ్లూ ఫ్లాగ్ ఇండియా అధికారులు ప్రకటించారు. విశాఖ కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌కు బ్లూ ఫ్లాగ్‌ను జ్యూరీ సభ్యులు అందించారు. దీనిపై విశాఖ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు..విశాఖపట్నంలోని రుషికొండ బీచ్‌కు 'బ్లూ ఫ్లాగ్' గుర్తింపును ఇటీవల ఉపసంహరించారు. బీచ్ పరిసరాల్లో వ్యర్థాలు పేరుకుపోవడం, బట్టలు మార్చుకునే గదుల దగ్గర శుభ్రత లోపించడం, నడక దారి ధ్వంసం అవ్వడం, రుషికొండ బీచ్‌లోకి శునకాలు రావడం, సీసీ కెమెరాలు పనిచేయకపోవడం, పార్కింగ్ సదుపాయాన్ని దుర్వినియోగం చేయడం, మౌలిక వసతులు కొరవడడం వంటి కారణాలతో ఉపసంహరించారు..బ్లూ ఫ్లాగ్ అనేది బీచ్‌లకు ఇచ్చే ఒక అంతర్జాతీయ పర్యావరణ గుర్తింపు. ఈ గుర్తింపు పొందిన బీచ్‌లు పర్యాటకులను ఆకర్షిస్తాయి. రుషికొండ బీచ్‌కు 2020లో బ్లూ ఫ్లాగ్ గుర్తింపు లభించింది.బ్లూ ఫ్లాగ్ గుర్తింపును పునరుద్ధరించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. జిల్లా యంత్రాంగం బ్లూ ఫ్లాగ్ కమిటీకి లేఖ రాసి పరిశీలనకు రావాలని, గుర్తింపును పునరుద్ధరించాలని కోరింది. బ్లూ ఫ్లాగ్ బృందం రుషికొండ బీచ్‌ని పరిశీలించింది. రుషికొండ బీచ్‌కు బ్లూ ఫ్లాగ్ గుర్తింపును పునరుద్ధరిస్తున్నట్టు.. బ్లూఫ్లాగ్ ఇండియా నేషనల్ ఆపరేటర్ డాక్టర్ శ్రీజిత్ కురూప్ వెల్లడించారు.రుషికొండ బీచ్ విశాఖపట్నం నగరంలోని ఒక అందమైన బీచ్. దీనిని "తూర్పు తీరపు రత్నం" అని కూడా పిలుస్తారు. ఈ బీచ్‌కు అనేక ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ బీచ్ బంగారు ఇసుక, స్పష్టమైన నీలిరంగు నీటితో చాలా అందంగా ఉంటుంది. చుట్టూ కొండలు, పచ్చని ప్రకృతి దృశ్యాలు పర్యాటకులను ఆకర్షిస్తాయి.రుషికొండ బీచ్‌లో స్కూబా డైవింగ్, సర్ఫింగ్, వాటర్ స్కీయింగ్, కయాకింగ్ వంటి అనేక నీటి క్రీడలు అందుబాటులో ఉన్నాయి. ఇతర బీచ్‌లతో పోలిస్తే, రుషికొండ బీచ్ ప్రశాంతంగా ఉంటుంది. ఇది విశ్రాంతి తీసుకోవడానికి, ప్రకృతిని ఆస్వాదించడానికి అనువైన ప్రదేశంరుషికొండ బీచ్ ప్రతి సంవత్సరం వేలాది మంది పర్యాటకులను ఆకర్షిస్తుంది. రుషికొండ బీచ్‌కు 2020 సంవత్సరంలో బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ లభించింది. ఆ తర్వాత పర్యాటకుల తాకిడి మరింత పెరిగింది. దీని అభివృద్ధికి గత, ప్రస్తుత ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకున్నాయి..బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పొందిన బీచ్‌లు పర్యావరణపరంగా స్థిరమైనవిగా పరిగణించబడతాయి. తద్వారా పర్యావరణ పర్యాటకాన్ని ప్రోత్సహిస్తాయి. బ్లూ ఫ్లాగ్ అనేది అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన అవార్డు. ఇది బీచ్‌ల ప్రతిష్టను పెంచుతుంది.



## కొరకురాని కొయ్యిగా కొలికపూడి

**విజయవాడ, మార్చి 24, పెన్ పవర్:** నోరు మంచిదయితే ఊరు మంచిదవుతుంటారు. కానీ గతంలో ఎన్నడూ లేని విధంగా తిరువూరు టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వరస వివాదాల్లో చిక్కుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కాకముందే వంద ఆరోపణలు ఆయన ఎదుర్కొన్నారు. అది కూడా ప్రత్యర్థుల నుంచి కాదు. సొంత పార్టీ నేతలు, కూటమి పార్టీల నాయకుల నుంచి ఆయన ఆరోపణలు ఎదుర్కొనడం టీడీపీ నాయకత్వానికి తలనొప్పిగా మారింది. ఇప్పటికే పలు మార్లు పంచాయతీ కొలికిపూడి వివాదాలపై చేయడం, క్రమశిక్షణ కమిటీ ముందు హాజరు కావడం వంటివి జరిగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పలు మార్లు హెచ్చరించినా కొలికపూడి శ్రీనివాసరావు వైఖరిలో మార్పు రావడం లేదు. వరస వివాదాల్లో చిక్కుకోవడంతో పాటు తానే నియోజకవర్గంలో మోనార్క్ లాగా వ్యవహరిస్తుండటంతో పార్టీ పెద్దలు కూడా ఏమీ చేయలేక, చర్యలు తీసుకోలేక చేతులెత్తేస్తున్నట్లే కనపడుతుంది. చాలా రోజుల తర్వాత తిరువూరు నియోజకవర్గంలో టీడీపీ విజయం సాధించింది. అయితే ఆ విజయం సాధించామన్న ఆనందం మాత్రం పార్టీ నేతలు, శ్రేణుల్లో కొలికపూడి శ్రీనివాసరావు మిగల్చడం లేదు. ఎన్నికయిన నాటి నుంచి ప్రతిదీ వివాదమే. ప్రభుత్వ నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఆయన పోస్ట్ చేస్తున్న వీడియోలు కూడా వైరల్ గా మారడంతో పార్టీ పెద్దలు అక్షింతలు వేశారు. బెల్ట్ షాపులంటూ దాడులు ఎమ్మెల్యే కొలికపూడి స్వయంగా నిర్వహించడంతో పాటు రహదారులపై కూర్చుని నిరసన వ్యక్తం చేయడం వంటి వాటిపై పార్టీ నాయకత్వం విచారణకు ఆదేశించింది. అదే సమయంలో ఒక దళిత మహిళను అవమానించారంటూ ఆమె ఆత్మహత్యాయత్నం చేయబోవడంతో అది కాస్తా పార్టీకి ఇబ్బందికరంగా మారింది. తిరువూరు నుంచి టీడీపీలోని ఒక వర్గం వచ్చి నేరుగా చంద్రబాబు నాయుడును కలిసి కొలికపూడి శ్రీనివాసరావుపై ఫిర్యాదు చేయడం కూడా జరిగింది. అప్పుడే చంద్రబాబు నాయుడు కొలికపూడిని హెచ్చరించారు. అమరావతి రాజధాని కోసం జరిగిన ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారన్న ఏకైక కారణంతోనే పార్టీ నేతలను పక్కన పెట్టి కొలికపూడి శ్రీనివాసరావుకు టిక్కెట్ ఇస్తే గెలిచిన తర్వాత తమకు ఇబ్బందిగా మారారంటున్నారు టీడీపీ నేతలు. కొలికపూడి తన వైఖరిని మార్చుకోకపోతే పార్టీ నియోజకవర్గంలో తీవ్రంగా నష్ట పోతుందని కూడా వారు చెబుతున్నారు తాజాగా జనసేన పార్టీకి చెందిన తిరువూరు నేత ఒకరు కొలికపూడి శ్రీనివాసరావుపై ఫిర్యాదు చేశారు. తనను చంపేందుకు కొలికపూడి సుపారీ ఇచ్చారని కూడా జనసేన నేత ఆరోపణలు చేయడంతో పాటు కొలికపూడి శ్రీనివాసరావు అనేక అవినీతి పనులకు పాల్పడుతున్నారని, అనేక మంది నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని ఆయన ఆరోపించడం ఇప్పుడు కూటమికి ఇబ్బందికరంగా మారింది. స్థానిక టీడీపీ నాయకత్వంతో పడకపోవడం, కూటమి నేతలను కొలికపూడి కలుపుకుని పోకుండా తనకు ఇష్టమున్న వాళ్లకే పదవులు కట్టబెడుతుండటం వంటి కారణాలతోనే ఆయన వరస వివాదాల్లో చిక్కుకుంటున్నారని తెలిసింది. ఇప్పటికైనా కొలికపూడి శ్రీనివాసరావు తన వైఖరి మార్చుకోకుంటే తిరువూరులో పార్టీ మరింత ఇబ్బదుల్లో పడే అవకాశముందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

## ఇక నో బ్యాగ్ డే

**విజయవాడ, మార్చి 24, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త తెలిపింది. పుస్తకాల మోతకు స్వస్తి పలికేందుకు చర్యలు చేపట్టింది. రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థులకు ప్రస్తుతం ప్రతి నెల మూడో శనివారం నో బ్యాగ్ డే అమలు చేస్తుండగా... ఇకపై దీనిని ప్రతి శనివారం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రతి శనివారం నో బ్యాగ్ డేను అమలు చేయనున్నారు. ఈ మేరకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా వెల్లడించారుప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సమగ్ర వికాసమే లక్ష్యంగా ఎన్నో చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. అందులో భాగంగానే 'నో బ్యాగ్ డే' అమలు చేస్తోంది. ఆ రోజు విద్యార్థులకు క్విజ్లు, సమకాలీన అంశాలపై డిబేట్లు, సదస్సులు, క్రీడలు, వివిధ పోటీలు నిర్వహిస్తామని లోకేశ్ తెలిపారు. నో బ్యాగ్ డే వల్ల విద్యార్థులకు కలుగుతున్న ప్రయోనాలపై వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తెలిపిన విశేషాలతో కూడిన వీడియోను లోకేశ్ షేర్ చేశారు. అయితే ఈ నిర్ణయాన్ని పలువురు నెటిజన్లు సైతం అభినందిస్తున్నారు. ఇదిలాఉండగా.. ప్రస్తుతం నెలలో మూడో శనివారం నో బ్యాగ్ డేగా అమలు చేస్తున్నారు. అయితే కొన్నిచోట్ల అది సరిగా అమలు కావడం లేదనే విమర్శ ఉంది. ఈ ఏడాది జనవరిలో మంత్రి నారా లోకేష్ పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై జరిగిన సమీక్షలో పాఠశాలల్లో ప్రతి శనివారం నో బ్యాగ్ డే అమలు చేయాలని నిర్ణయించారు. విద్యార్థుల కోసం కో కరిక్యులమ్ రూపొందించాలని కూడా మంత్రి నారా లోకేష్ అధికారులను కోరారు.విద్యార్థుల మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల విద్యార్థి సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. విద్యార్థుల మానసిక ఒత్తిడిని తగ్గించడం, బడి అంటే భయాన్ని పోగొట్టడం వంటి అంశాలను పరిగణలోకి తీసుకున్న మంత్రి నారా లోకేష్ జనవరి నెలలో కీలక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ప్రతి శనివారం నో బ్యాగ్ డే గా ప్రకటించి విద్యార్థులకు కో కరిక్యులం యాక్టివిటీస్ రూపొందించాలని సంబంధిత విద్యాశాఖ అధికారులను మంత్రి అప్పుడు ఆదేశించారు. ఈ ఆదేశాలు అమలైతే ప్రతి శనివారం విద్యార్థులు పాఠశాలకు పుస్తకాల బరువులతో వెళ్లాల్సిన అవసరం ఉండదు. ఉన్నత పాఠశాల స్థాయి చదువుల కోసం విద్యార్థులు పుస్తకాల రూపంలో అధిక బరువులను మోస్తున్న పరిస్థితి. వారంలో ఆరు రోజులు విద్యార్థులకు ఏకధాటిగా తరగతులు నిర్వహిస్తారు. ఆదివారం రోజు సెలవు దినం కావడంతో, ఆరోజున విద్యార్థులు తమకు అప్పగించిన హోంవర్క్ పూర్తి చేసే పనిలో ఉంటారని చెప్పవచ్చు. అలాగే తమకు దొరికిన కొద్ది సమయంలో ఆటపాటలకు సమయాన్ని కేటాయిస్తారు. ఇటువంటి పరిస్థితులను అర్థం చేసుకున్న కూటమి ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది.

## దండు మారెమ్మ జాతరలో అశ్లీలం.. బూతు.. బూతు

**తిరుపతి, మార్చి 24, పెన్ పవర్:** ఏదైనా పండుగలు, జాతరలు, తిరునాళ్ళ సమయంలో పల్లెల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. గతంలో సాంస్కృతిక కార్యక్రమాలు పేరుతో గ్రామాల్లో రికార్డింగ్ డాన్స్‌లు నిర్వించేవారు. కొన్ని సార్లు డాన్స బేబీ డాన్స్‌తో అశ్లీల నృత్యాలు నిర్వహించేవాళ్లు. రాను రాను వీటిపై నిషేదించారు. చాలా ఏళ్ల నుంచి నిషేదం ఉన్నప్పటికీ.. గత కొంత కాలంగా రికార్డింగ్ డాన్సులు, అశ్లీల నృత్యాలు జరగకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుంది.ముఖ్యంగా ఈ మధ్య కాలంలో యువత చెడు వ్యసనాలకు బానిసవడంతో.. ఇలాంటి డాన్సులుపై నిషేదం విధించారు. అయినా సరే కొన్ని గ్రామాల్లో జాతరలు, పండుగల సమయంలో సాంస్కృతిక కార్యకాలాపాలు పేరిట అశ్లీల నృత్యాలు చేస్తూ వస్తున్నారు. ఇలాంటి కార్యాక్రమాలపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పోలీసులు ఇలాంటి ప్రోగ్రామ్‌లను అడ్డుకున్నప్పటీకీ.. మరికొన్ని చోట్ల చూసీచూడనట్లు వ్యవహరిస్తూ విమర్శలు పాలవుతున్నారు.ఇదిలా ఉంటే.. తాజాగా అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె నియోజకవర్గం లో నిర్వహిస్తున్న దండు మారెమ్మ జాతర అభాసుపాలైంది. జాతరలో నిర్వహించకూడని డ్యాన్స్‌లను హిజ్రాల చేత యాథేచ్ఛగా చేయించారు జాతర నిర్వహకులు. అశ్లీల నృత్యాలతో పాటుగా జుగుప్సాకరంగా ఎలాంటి బట్టలు లేకుండా శరీర భాగాలు కనిపించే విధంగా డ్యాన్స్ లు చేశారు కొంతమంది హిజ్రాలు.ఈ వ్యవహారమంతా స్థానిక ముదివేడు పోలీస్ స్టేషన్ పోలీసులు గమనిస్తున్నా ఆ డ్యాన్స్ లను అడ్డుకునే ప్రయత్నం ఏ మాత్రం చేయలేదు. ఆ సమయంలో అక్కడే డ్యూటీలు చేస్తున్న ఇద్దరు ఎస్ఐలు తమకు సంబంధం లేనట్లుగా వ్యవహరించారని స్థానికులు తెలిపారు. ఆ నృత్యాలను రాఎ గాని సంబంధిత అఎ గాని ఎందుకు ఆపలేదని ? ప్రజలు విమర్శిస్తున్నారు. అత్యంత జుగుప్సాకరంగా ఉన్న విజువల్స్ చూస్తే పోలీసులే అశ్లీల డ్యాన్స్ లను ప్రోత్సహించారని, వారి సహకారం ఉండటం వల్లే జాతర నిర్వహకులు ఈ తరహా డ్యాన్స్ లను నడిపిస్తున్నారని ప్రజలు పేర్కొన్నారు.దండు మారెమ్మ జాతర చిత్తూరు పడమటి మండలాల్లో ప్రేత్యేక గుర్తింపు పొందిన వేడుక. అయితే ఈ సారి ఆచారం పేరుతో అర్ధరాత్రి టైమ్‌లో అసభ్యకరమైన డాన్స్‌లు చేయడం, వేడుకను విచ్చలవిడిగా మార్చేయడం అందరిని షాంకింగ్‌కు గురిచేసింది. సభ్య సమాజం తలదించుకునే విధంగా ట్రాక్టర్‌పై నగ్న దృశ్యాలతో డ్యాన్సులు చేయడం అత్యంత దారుణంగా ఉన్నాయి.ఈ వ్యవహారంపై జిల్లా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి ఈ తరహా డ్యాన్స్ లు జిల్లాలో ఏ జాతరలో కూడా మరలా రీపీట్ కాకుండా చూడాలంటున్నారు ప్రజలు. దండు మారెమ్మ జాతర నిర్వహకులపై, డ్యూటీలో ఉన్న ఎస్ఐ లపై జిల్లా ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గైక్వాడ్, ఖలీల్‌పై బాల్ టాంపరింగ్ ఆరోపణలు.. బ్యాన్ చేయాలని ఫ్యాన్స్ డిమాండ్!



**హైదరాబాద్ పెన్ పవర్:** చెపాక్ వేదికగా ఆదివారం (మార్చి 23) ముంబై ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్లు తలపడిన సంగతి తెలిసిందే. సొంతగడ్డపై అద్భుతంగా ఆడిన చెన్నై సునాయాస విజయాన్ని అందుకుంది. దీంతో ఎప్పటిలాగే ముంబై తమ టోర్నీ ప్రారంభ మ్యాచ్ ఓడిపోగా.. చెన్నై గెలుపుతో సీజన్ స్టార్ట్ చేసింది. ఈ మ్యాచ్ జరుగుతున్న సమయంలో ఇద్దరు క్రికెటర్లపై బాల్ టాంపరింగ్ ఆరోపణలు రావడం సంచలనంగా మారింది. చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్.. ఫాస్ట్ బౌలర్ ఖలీల్ అహ్మద్ కలిసి బాల్ టాంపరింగ్ చేశారని కొంతమంది అభిమానులు భావిస్తున్నారు. ఈ బ్లాక్ బస్టర్ సమరంలో ముంబై టాస్ ఓడి మొదట బ్యాటింగ్ కు దిగింది. తొలి ఓవర్ ఖలీల్ అహ్మద్ బౌలింగ్ స్టార్ట్ చేయడానికి ముందు కెప్టెన్ గైక్వాడ్.. ఖలీల్ దగ్గరకు వచ్చి ఏదో మాట్లాడుతున్నాడు. అదే సమయంలో ఖలీల్ వెనక్కి తిరిగి జేబులో ఏదో తీస్తున్నట్టు.. గైక్వాడ్ కూడా అతని దగ్గర నుంచి ఏదో తీసుకున్నట్టు తెలుస్తుంది. అయితే వీడియోలో ఎలాంటి స్పష్టత లేకపోవడంతో ఈ విషయం గురించి పెద్దగా ఎవరూ పట్టించుకోలేదు. అయితే కొంతమంది మాత్రం వీరిద్దరూ బాల్ టాంపరింగ్ చేశారని గట్టిగా ఆరోపిస్తున్నారు. అంతేకాదు కొంతమంది వీరిని బ్యాన్ చేయాలంటూ డిమాండ్ చేయడం సంచలనంగా మారింది. చెన్నై సూపర్ కింగ్స్ ఫ్యాన్స్ మాత్రం బాల్ టాంపరింగ్ ఆరోపణలో నిజం లేదని.. గైక్వాడ్ కొత్త బంతిని ఖలీల్ కు ఇవ్వడానికి వచ్చాడని చెబుతున్నారు. ఖలీల్ తన చేతికున్న ఉంగరాన్ని గైక్వాడ్ కు ఇచ్చాడని.. అతను తన జేబులో వేసుకున్నాడని చెబుతున్నారు. చెన్నై అంటే నచ్చని కొంతమంది తప్పుడు వ్యాఖ్యలు చేస్తున్నారని సూపర్ కింగ్స్ ఫ్యాన్స్ అంటున్నారు. ఈ మ్యాచ్ లో ఖలీల్ మూడు వికెట్లు పడగొట్టాడు. ఇందులో కీలకమైన రోహిత్ శర్మ వికెట్ కూడా ఉంది. 2016, 2017లో జట్టు యజమాని స్పాట్ ఫిక్సింగ్ కార్యకలాపాల్లో పాల్గొనడం వల్ల చెన్నై సూపర్ కింగ్స్ జట్టును బ్యాన్ చేసిన సంగతి తెలిసిందే. చెన్నై వేదికగా చెపాక్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్ లో ముంబై ఇండియన్స్ పై చెన్నై సూపర్ కింగ్స్ గెలిచి టోర్నీలో బోణీ కొట్టింది. బౌలర్లు సమిష్టిగా రాణించడంతో పాటు.. ఓపెనర్ రచీన్ రవీంద్ర( 45 బంతుల్లో 65:2 ఫోర్లు, 4 సిక్సర్లు), కెప్టెన్ గైక్వాడ్ (53) హాఫ్ సెంచరీలతో చెన్నై 4 వికెట్ల తేడాతో విజయాన్ని అందుకుంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 155 పరుగులు మాత్రమే చేయగలిగింది. లక్ష్య ఛేదనలో చెన్నై 19.1 ఓవర్లలో 6 వికెట్లను 158 పరుగులు చేసి గెలిచింది.

# ఐపీఎల్‌లో మిస్సింగ్.. పాకిస్థాన్‌లో రూలింగ్: కరాచీ కింగ్స్ కెప్టెన్‌గా సన్ రైజర్స్ మాజీ స్టార్




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా మాజీ స్టార్ ప్లేయర్ డేవిడ్ వార్నర్ రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత కొంత ఒడిదుడుకులను ఎదుర్కోనున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడతానని చెప్పినా అతన్ని పరిగణలోకి తీసుకోలేదు. ఆ తర్వాత ఐపీఎల్ లోనూ వార్నర్ కు నిరాశే ఎదురైంది. రూ.2 కోట్ల రూపాయలతో 2025 మెగా ఆక్షన్ లోకి వచ్చిన ఈ విధ్వంసకర ఓపెనర్ ను ఎవరూ కొనలేదు. దీంతో వార్నర్ శకం ముగిసిందనున్నారు. అయితే ఆస్ట్రేలియాలోని బిగ్ బాష్ లీగ్ లో అదరగొట్టాడు. సిడ్నీ థండర్ జట్టు తరఫున అద్భుతంగా ఆడి పాకిస్థాన్ సూపర్ లీగ్ కు సెలక్ట్ అయ్యాడు. ఐపీఎల్ లో అమ్ముడుపోని వార్నర్.. పాకిస్థాన్ సూపర్ లీగ్ లో భారీ ధరకు కొనుగోలు చేయడం విశేషం. 2025 పాకిస్థాన్ సూపర్ లీగ్ లో ప్లాటినం డ్రాఫ్ట్‌లో 44 మంది ఆటగాళ్లలో వార్నర్ కూడా ఉన్నాడు. దీంతో ఈ ఆసీస్ మాజీ ఓపెనర్ తొలిసారి పాకిస్థాన్ సూపర్ లీగ్ ఆడేందుకు సిద్ధమయ్యాడు. అంతేకాదు 2025 పాకిస్థాన్ సూపర్ లీగ్ లో కరాచీ కింగ్స్ కు వార్నర్ కెప్టెన్ గా ఎంపికయ్యాడు. సోమవారం (మార్చి 24) కరాచీ కింగ్స్ జట్టుకు వార్నర్ కెప్టెన్ అని ఆ జట్టు ఫ్రాంచైజీ అధికారికంగా ప్రకటించింది. 2024 సీజన్ లో కరాచీ కింగ్స్ ను నడిపించిన షాన్ మసూద్ ను పక్కన పెట్టి వార్నర్ కు సారధ్య బాధ్యతలు అప్పగించడం విశేషం. గత సీజన్ లో కెప్టెన్ షాన్ మసూద్ చేసిన కృషికి జట్టు యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది. 2024 టీ20 వరల్డ్ కప్ లో భారత్ తో ఆసీస్ మ్యాచ్ ఓడిపోవడంతో వార్నర్ అంతర్జాతీయ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. జనవరి 6, 2024 న టెస్ట్ ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన వార్నర్.. వన్డేలకు గుడ్ బై చెప్పారు. వార్నర్ కు ఐపీఎల్ లో అద్భుతమైన రికార్డ్ ఉంది. రెండు సార్లు ఆరెంజ్ క్యాప్ గెలుచుకోవడంతో పాటు 2016 లో సన్ రైజర్స్ హైదరాబాద్ కు టైటిల్ అందించాడు. ఐపీఎల్ లో ఈ సారి నిరాశే మిగిలినా అతనికి పాకిస్థాన్ సూపర్ లీగ్ లో కెప్టెన్సీ ఆఫర్ రావడం ఊరట కలిగిస్తుంది. పాకిస్థాన్ సూపర్ లీగ్ 2025 పదో ఎడిషన్ షెడ్యూల్ వచ్చేసింది. ఏప్రిల్ 11న ప్రారంభం కానున్న ఈ టోర్నీ మే 18 న ఫైనల్ తో ముగుస్తుంది. తొలిసారి పాకిస్థాన్ సూపర్ లీగ్ ఐపీఎల్ తో పోటీ పడనుంది. ఐపీఎల్ మార్చి 22 నుంచి మే 25 వరకు జరుగుతుంది. ఐపీఎల్ తర్వాత పాకిస్థాన్ సూపర్ లీగ్ ను ఎక్కువగా చూసేందుకు అభిమానులు ఆసక్తి చూపిస్తారు. ఈ సారి రెండు లీగ్స్ క్లాష్ అవ్వడంతో క్రికెట్ ఫ్యాన్స్ కు డబుల్ కిక్ లభించనుంది. డిఫెండింగ్ ఛాంపియన్స్ గా ఇస్లామాబాద్ యునైటెడ్ బరిలోకి దిగుతుంది. టోర్నీ తొలి మ్యాచ్ లో లాహోర్ ఖలందర్స్ తో ఇస్లామాబాద్ యునైటెడ్ తలపడనుంది. రావల్పిండి వేదికగా ఈ మ్యాచ్ జరుగుతుంది. రావల్పిండి క్వాలిఫైయర్ 1తో సహా టోర్నమెంట్‌లోని 11 మ్యాచ్ లకు ఆతిథ్యం ఇవ్వనుంది. లాహోర్‌లోని ఐకానిక్ గడాఫీ స్టేడియంలో ఫైనల్, ఎలిమినేటర్స్ తో సహా మొత్తం 13 మ్యాచ్ లు జరుగుతాయి. కరాచీలోని నేషనల్ స్టేడియం, ముల్తాన్ చెరో ఐదు మ్యాచ్ లకు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. మొత్తం 6 జట్లు (ఇస్లామాబాద్ యునైటెడ్, లాహోర్ ఖలందర్స్,పెషావర్ జల్మీ, క్వెట్టా గ్లాడియేటర్స్,కరాచీ కింగ్స్, ముల్తాన్ సుల్తాన్స్) టైటిల్ కోసం తలపడనున్నాయి.

# డేట్ లాక్ చేసుకోండి.. ఆ రోజే ఐపీఎల్‌లో తొలిసారి 300 పరుగులు: డేల్ స్టెయిన్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ ఇప్పటివరకు 300 పరుగులు నమోదు కాలేదు. చాలా జట్లు 250 కి పైగా పరుగులు సాధించినా 300 పరుగుల స్పెషల్ మ్యాజిక్ ఫిగర్ ను ఇప్పటివరకు ఏ జట్టు టచ్ చేయలేదు. బ్యాటింగ్ పిచ్ లు, బ్యాటర్ల హవాతో ఐపీఎల్ లో బౌలర్ల కష్టాలు కొనసాగుతున్నాయి. భారీ హిట్టింగ్ తో బౌలర్లను బ్యాటర్లు దడిపిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ సీజన్ లో 300 పరుగులు బాదడం ఖాయంగా కనిపిస్తుంది. అభిమానులు కూడా ఈ సారి 300 పరుగులు వస్తాయని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ మాటలకూ బలాన్ని చేకూరుస్తూ సౌతాఫ్రికా మాజీ స్టార్ బౌలర్ డేల్ స్టెయిన్ 300 పరుగులు ఏ మ్యాచ్ ద్వారా వస్తాయో జోస్యం తెలిపాడు.

“చిన్న జోస్యాన్ని చెబుతున్నాను. ఏప్రిల్ 17 న ఐపీఎల్ లో మనం తొలిసారి 300 పరుగుల స్కోర్ ను చూస్తాము”. అని స్టెయిన్ తన ఎక్స్ లో రాసుకొచ్చాడు. ఐపీఎల్ షెడ్యూల్ ప్రకారం ఏప్రిల్ 17 న సన్ రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్ మధ్య మ్యాచ్ జరగనుంది. ముంబైలోని వాంఖడే స్టేడియం ఈ మ్యాచ్ కు ఆతిథ్యమిస్తుంది. ఇరు జట్లలో పవర్ ఫుల్ హిట్టర్లు ఉండడంతో స్టెయిన్ ఈ మ్యాచ్ లో 300 పరుగులు వస్తాయని అంచనా వేశాడు. హెడ్, అభిషేక్ శర్మ, క్లాసన్, ఇషాన్ కిషాన్, నితీష్ రెడ్డిలతో సన్ రైజర్స్ దుర్భేధ్యంగా ఉంది. మరోవైపు ముంబై జట్టులో రోహిత్ శర్మ, విల్ జాక్స్, సూర్య కుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య వంటి అంతర్జాతీయ స్టార్లు ఉన్నారు. ఆదివారం (మార్చి 23) సన్ రైజర్స్, రాజస్థాన్ రాయల్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ లో ఏకంగా 528 పరుగులు నమోదయ్యాయి. ఉప్పల్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్ లో బ్యాటర్ల ధాటికి బౌలర్లు కుదేలయ్యారు. మొదట బ్యాటింగ్ చేసిన సన్ రైజర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 286 పరుగులు చేసింది. ఆ తర్వాత ఛేజింగ్ లో రాజస్థాన్ రాయల్స్ 242 పరుగులు చేసింది. ఇప్పటివరకు ఐపీఎల్ లో అత్యధిక పరుగులు చేసిన రికార్డ్ సన్ రైజర్స్ పేరిట ఉంది. 2024 ఐపీఎల్ సీజన్ లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు పై సన్ రైజర్స్ 287 పరుగులు చేసింది.

# ‘అఖండ 2’ బడ్జెట్ హద్దులు దాటుతుందా...?

నందమూరి బాలకృష్ణ హీరోగా ప్రస్తుతం ఫుల్ జోష్ మీద ఉన్నారు. ఆయన అఖండ సినిమా మొదలుకుని వరుసగా వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్ సినిమాలతో హిట్‌ను సొంతం చేసుకున్నారు. కలెక్షన్స్ విషయం పక్కన పెడితే వరుసగా నాలుగు సినిమాలకు బాలకృష్ణ సక్సెస్ టాక్‌ను దక్కించుకున్నారు. ప్రస్తుతం ‘అఖండ 2’ సినిమాలో బాలయ్య నటిస్తున్న విషయం తెల్సిందే. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందుతున్న అఖండ 2 పై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇప్పటికే వీరిద్దరి కాంబోలో సింహా, లెజెండ్, అఖండ సినిమాలు వచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే.

ముఖ్యంగా అఖండ సినిమా పాన్ ఇండియా రేంజ్‌లో భారీ వసూళ్లను సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. అఖండ భారీ విజయాన్ని సొంతం చేసుకున్న నేపథ్యంలో అఖండ 2 సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. గత ఏడాది కాలంగా అఖండ 2 సినిమా గురించి నందమూరి అభిమానుల్లో చర్చ జరుగుతోంది. అదుగో ఇదుగో అంటూ అఖండ 2 గురించి పెద్ద ఎత్తున పుకార్లు షికార్లు చేశాయి. బోయపాటి శ్రీను షూటింగ్ ప్రారంభించినప్పటి నుంచి అంచనాలు పెంచే విధంగా ఏదో ఒక లీక్ ఇస్తూనే ఉన్నారు. సినిమా కోసం మహా కుంభమేళలో ప్రత్యేకంగా షూటింగ్ చేశారు. అంతే కాకుండా హిమాలయాల్లోనూ షూటింగ్ నిర్వహించడం ద్వారా అంచనాలు భారీగా పెంచారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా ప్రగ్యా జైస్వాల్ నటిస్తున్న విషయం తెల్సిందే. ఈ సినిమాను 14 రీల్స్ బ్యానర్‌లో రామ్ ఆచంట, గోపీ ఆచంటలు నిర్మిస్తున్నారు. మొదట ఈ సినిమాను రూ.150 కోట్ల బడ్జెట్‌తో నిర్మిస్తున్నారనే వార్తలు వచ్చాయి. అఖండ 2 సినిమాకి ఉన్న బజ్ నేపథ్యంలో ఎప్పటికప్పుడు సినిమా బడ్జెట్‌ను పెంచుతూ వచ్చారు. షూటింగ్ కార్యక్రమాలను ఎక్కడా రాజీ పడకుండా చేస్తున్న కారణంగా పూర్తి అయ్యేప్పటి వరకు రూ.175 కోట్ల నుంచి రూ.200 కోట్ల వరకు బడ్జెట్ పెరిగే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాల వారు మాట్లాడుకుంటున్నారు. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ సినిమాలో ఎస్ జే సూర్య, జగపతి బాబు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాలో కావ్య థాపర్ కీలక పాత్రలో కనిపించబోతుందనే వార్తలు వస్తున్నాయి. అఖండ 2 సినిమాను 2025 సెప్టెంబర్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నట్లు అధికారికంగా ప్రకటన వచ్చింది. అఖండ 2 తాండవం అంటూ ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమాలో తమిళ్ యంగ్ హీరో ఆది పినిశెట్టి నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా కోసం బోయపాటి రాజీ పడకుండా భారీ ఖర్చుతో అతి పెద్ద సెట్స్ నిర్మాణం చేస్తున్నారు. సెట్స్ నిర్మాణం కారణంగా బడ్జెట్ పరిధి భారీగా పెరిగి పోతున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. బాలకృష్ణ ప్రస్తుతం ఉన్న ఫామ్‌ను బట్టి చూస్తే అఖండ 2 కచ్చితంగా రూ.250 కోట్ల వసూళ్లు నమోదు చేసే అవకాశాలు ఉన్నాయి. కనుక రూ.200 కోట్ల బడ్జెట్ అనేది అఖండ 2 సినిమాకు భారం కాకపోవచ్చనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.



అందాల' రాశి' సౌందర్య లహరి





అద్భుత మైన లుక్స్

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com